నేడు వరంగల్‌కు ప్రధాని మోదీ రాక



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రధాని నరేంద్రమోదీ శనివారం వరంగల్‌పర్యటనకు రానున్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగం భారీ స్వాగత ఏర్పాట్లు చేసింది. ఇదిలా వుంటే ప్రతిపక్ష పార్టీల నేతలను శుక్రవారం పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం, పలువురు నేతలను హౌజ్ అరెస్ట్ చేయడం గమనార్హం. శనివారం ఉదయం 10 గంటలకు వరంగల్‌లోని మామునూరు ఏయిర్‌పోర్ట్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు ఆయన చేరుకుంటారు. భద్రకాళి దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రధాని హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రాంగణానికి చేరుకొని, రూ.6,109 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం సభనుద్దేశించి ప్రసంగించనున్నారు. ఇందుకు జిల్లా అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

శనివారం 8 జూలై 2023

భద్రకాళిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-మట్టెవాడ

చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని కేంద్రమంత్రి తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ ఈవో శేషు భారతి ఆలయ అర్చకుల బందం పునకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు ముందుగా వల్లభ గణపతిని దర్శించుకున్న ఆయన ప్రధాన ఆలయంలో కొలువై ఉన్న భద్రకాళి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ పురోహితులు వేద మంత్రోచ్చరణలతో ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రాలను బహుకరించారు అమ్మవారిని దర్శించిన వారిలో హనుమకొండ బిజెపి జిల్లా అధ్యక్షులు రావు పద్మ, మాజీ మంత్రి ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులుకాదు కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వండి

సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి డిమాండ్




నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

జూలై 8న హనుమకొండ జిల్లాలో ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా శుక్రవారం తెల్లవారుజాము నుండి పోలీసులు సీపీఎం పార్టీ నాయకులను కార్యకర్తలను, ఇతర పార్టీలకు చెందిన నాయకులను పోలీసులు ముందస్తుగా ఒకరోజు ముందే అరెస్టు చేయడం సరైందికాదని, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని, విభజన హామీలు అమలు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తెలుసుకోవాలన్నారు. వ్యాగన్ పరిశ్రమతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లావాసుల చిరకాలవాంఛ అయిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో కాజీపేట కోచ్‌ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని ఉన్న ఇప్పటికి తొమ్మిదేళ్ల గడిచినా విభజన హామీ చట్టాన్ని అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంటుఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వ్యాగన్ రిపేరు మరమతుల స్థాపన చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మోడీ రాక సందర్భంగా సీపీఎం పార్టీ నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వకపోయినా సిపిఎం నాయకులను కార్యకర్తలను ముందస్తు పేరుతో అక్రమ అరెస్టులు చేయడం అన్యాయమని ఈ దుశ్చర్యలను ప్రజలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని చక్రపాణి పిలుపునిచ్చారు.

ప్రధాని పర్యటనకు భారీ బందోబస్తు



3,500 మంది సిబ్బంది, ట్రాఫిక్ మళ్లింపు

వరంగల్ పోలీసు కమీషనర్ ఏవీ.రంగనాథ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ జిల్లాలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 3,500 మందితో భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. కేంద్ర బలగాలు, అదనపు బలగాలతో మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామన్నారు. డిఐజి, సిపి, ఎస్పీలు, అడిషనల్, డిసిపిలు, ఏసిపీలు, సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది బందోబస్తు విధు ల్లో వున్నారన్నారు. సెక్షన్ 30ప్రకారం ఎవరూ సమావేశాలు, సభలు పెట్టకూడదన్నారు.ఎక్కడై నాడ్రోన్లు వినియోగిస్తే చ ట్టప్రకారం చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

నేడు ట్రాఫిక్ మళ్లింపు

ఈనెల 8న వరంగల్‌కు ప్రధాని మోదీ రానున్న నేపథ్యంలో వరంగల్, హన్మకొండ నగరాల్లో పలు ప్రాంత్రాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు తెలిపారు. శనివారం ఉదయం 4 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో వుంటాయన్నారు. హుజురాబాద్ నుండి హైద్రాబాద్, ఖమ్మంకు వెళ్లే వాహనాలు చింతగట్టు ఓఆర్ఆర్ మీదుగా కరుణాపురం మీదుగా హైద్రాబాద్‌కు వెళ్లాలని కోరారు. ఖమ్మం వెళ్లేవారు కరుణాపురం, ఐనవోలు మీదుగా పున్నేలు నుండి ఖమ్మానికి వెళ్లాలన్నారు. పరకాల, ములుగు మార్గాల నుండి హైద్రాబాద్, ఖమ్మం, కరీంనగ్ ప్రాంతాలకు వెళ్లే వాహనాలు ఆరేపల్లి వద్ద ఓఆర్ఆర్ మీదుగా కరుణాపురంనుండి హైదా బాద్‌కు వెళ్లాలని, ఖమ్మంకు కరుణాపురం, పున్నేలు మీదుగా వెళ్లాలని కోరారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు లే కుండా చర్యలు తీసుకున్నామన్నారు.

ట్రాఫిక్‌ను మళ్లించ నున్నామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రజల కు ట్రాఫిక్ డైవర్షన్ వివరాలు వెల్లడించామన్నారు. ఈనెల 8న టౌన్ ప్లానింగ్ పరీక్షలు న్నాయని, పరీక్షలు రాసే అభ్యర్థులు ఏదైనా ఇబ్బంది వుంటే చెప్పాలని కోరారు. పరీక్ష రాసే అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు పంపించే ఏర్పాటు చేస్తామన్నారు. విలేకరుల సమావేశంలో సెంట్రల్ డిసిపి అబ్దుల్ బారీ, ఈస్ట్‌జోన్ డిసిపి పుల్లా కరుణాకర్, ట్రాఫిక్ ఏసిపి మధుసూదన్ పాల్గొన్నారు.

ప్రధాని సభను విజయవంతం చేయాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



నవతెలంగాణ-సుబేదారి


ప్రధాని సభను విజయవంతం చేద్దామని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం భారీ కాన్వాయ్‌తో హైదరాబాద్ నుంచి వరంగల్ చేరుకున్న ఆయన భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రధానిసభ జరిగే ఆర్ట్స్‌కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే రాగానే వరంగల్ ఎయిర్ పోర్ట్ కు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. బీజేపీపై చేస్తున్న విషప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని,కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూఒకటేనని గతంలో కలిసి పనిచేశాయన్నారు. ప్రధాని రైల్వేమ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్, జాతీయ రహదారుల నిర్మాణానికి ప్రధాని భూమి పూజ చేస్తారన్నారు. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు మోడీ ప్రభుత్వం కృషిచేస్తున్నదని తెలంగాణలో కేసీఆర్‌కుటుంబం ప్రజాధనాన్ని ఎలా దుర్వినియోగం చేస్తున్నారో చూస్తున్నామన్నారు. కల్వకుంట్ల కుటుంబాన్ని ఫామ్ హౌజ్‌కు పరిమితం చేయాలని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఈసారీ బీజేపీని ఆశీర్వదించాలని ప్రధాని మోడీ కోరనున్నారని అన్నారు. మంత్రులు, ముఖ్యమంత్రి సచివాలయంకు పోయే పరిపాలన కావాలని, బీఆర్ఎస్, బీజేపీ ఎప్పుడూ కలిసిన దాఖలాలు లేవన్నారు. ఇతర పార్టీలు చేసే విషప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు అని ఆయన అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ గతంలో అనేకసార్లు కలిశాయి. రాష్ట్రపతి ఎన్నిక సమయంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా కేసీఆర్ మాట్లాడిన విషయం గుర్తుంచుకోవాలి. అవి రెండు బొమ్మ బొరుసు పార్టీలు అని ఆయన అన్నారు.గతంలో 18 చోట్ల కాంగ్రెస్ గెలిస్తే 12 మంది బీరెస్ పార్టీలోకి జంప్ అయ్యారు అని ఆయన అన్నారు.

బీజేపీ మాత్రమే కుటుంబపాలనను అంతమొందించగలదని, బీజేపీ మాత్రమే న్యాయమైన పాలన చేయగలదని,గత 9 ఏండ్లుగా మోడీ ప్రభుత్వం నీతిమంతంగా పనిచేస్తున్నదని అని ఆయన అన్నారు. మంచి ప్రభుత్వం తెలంగాణకు అందిస్తాని,చాలా ఏండ్ల తర్వాత భారత ప్రధానిగా మోడీ వరంగల్‌కు వస్తున్నారన్నారు. వరంగల్ నుంచి హైదరాబాద్ వరకు సిమెంట్ రోడ్డు వేయించిన ఘనత ప్రధాని మోడీదని, వరంగల్‌జిల్లాకు టెక్స్‌టైల్ పార్క్ కేంద్రమే మంజూరు చేసిందని అని ఆయన అన్నారు.

వరంగల్ అభివృద్ధి విషయంలో మోడీ ప్రభుత్వం పూర్తి అంకితభావంతో పని చేస్తున్నదని, రైలు మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలో భవిష్యత్‌లో రైలుఇంజన్ సహా.. వ్యాగన్లు, కోచ్‌లు ఏమైనా తయారు చేసుకోవచ్చని అనుకున్నదానికంటే పెద్ద పరిశ్రమనే కాజీపేటకు వచ్చిందన్నారు.బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వరంగల్ ఎయిర్?పోర్టు అంశం మొదటిదని,కవిత అరెస్ట్ చూడాల్సిన పని బీజేపీది కాదని సీబీఐ పని అన్నారు. కుటుంబ వాటాలు, పెత్తనం లేని పరిపాలన తెలంగాణలో తీసుకువస్తాం అని ఆయన అన్నారు. ఓరుగల్లు జనాలు మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. స్మార్ట్ సిటీ, అమత్ వంటి స్కీమ్స్ ఇచ్చామని, పీఎం మిత్ర ద్వారా మెగా టెక్స్ టైల్ పార్క్ కు కేంద్రం నిధులు ఇచ్చాము. 550 కోట్లతో జాతీయ రహదారి అనుసంధానం చేసాము. మెగా టెక్స్ టైల్ పార్క్ రావడానికి రాష్ట్రం తరపున కృషి చేశాను అని ఆయన తెలిపారు.

పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-ఖానాపురం

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులు పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం ఖానాపురం, అశోక్‌నగర్‌లో జరిగే మన ఊరు మనబడి కార్యక్రమ పనులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన తరగతి గతులను, కిచెన్‌షెడ్‌ను, మూత్రశాలలను నిర్దేశించిన సమయంలోపూర్తిచేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పనులను చేపట్టకపోవడంపై ఆగ్రహంవ్యక్తం చేశారు. పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోని ఎంపీడీవో సుమనవాణి, ఎంపీఓ పసరగొండ రవి, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణిఉపేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు జనార్ధన్, సుప్రజ, సర్పంచులు శాఖమూరి చిరంజీవి హరిబాబు, గొర్రె కవిత రవి, రాకేష్, హెడ్ మాస్టర్ మంగ్య నాయక్ తదితర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రయోజనం కోసమే మోడీ పర్యటన

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎన్నికల్లో ప్రయోజనం కోసమే ప్రధాని నరేంద్రమోడీ హన్మ కొండ పర్యటన అని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దొగ్గెల తిరుపతి అన్నారు. ప్రధాని మోడీ పర్యటనను నిరసిస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హసన్‌పర్తి బస్టాండులోని అంబేద్కర్ విగ్రహం వద్ద మోడీ గోబ్యాక్ అంటూ కళ్ళకు నల్ల గుడ్డలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈసందర్భంగా తిరుపతి మాట్లాడుతూ విభజనహామీలో కాజీపేటలో కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తామని హామీఉన్నప్పటికీ దానిని అమలు చేయడం లేదన్నారు. 1982, 2009,2014లలో కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటుకోసం హామీలుఇస్తున్న కలగానే మిగిలి పోతుందని ఇప్పటికైనా కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తుంటే, పిఓహెచ్‌ను ప్రారంభోత్సవం చేసి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సరైందని ప్రశ్నించారు. దేశంలో కోచ్ ఫ్యాక్టరీల ఏర్పాటు లేదని బీజేపీ ప్రభుత్వం చెప్పానే, బీజేపీ ప్రయోజనాల కోసం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. బీజేపీయేతర రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తుందన్నారు. తెలంగాణరాష్ట్రంలో ఎన్నికల్లో బీజేపీ ప్రయోజనం పొందడం కోసమే ఆరాటపడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, యంగ్ ఉమెన్స్ జిల్లా కో కన్వీనర్ మౌనిక, కమిటీ సభ్యులు సుస్మిత, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మొలుగూరి అశోక్, రమేష్ , సురేష్, హరికష్ణ, శివ, రమణారెడ్డిలు పాల్గొన్నారు.

వెలివాడల జీవితాల చైతన్య దీవిటి ఎమ్మార్పీఎస్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ




నవతెలంగాణ-రాయపర్తి

వెలివాడల జీవితాల్లోని చైతన్యం దీవిటి..మాదిగ సోదరుల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపింది మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో జెండాఆవిష్కరించి కేక్‌కట్ చేసి తదుపరి మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి దళితుల హక్కుల, సాధికారత కోసం ఏర్పడిన సంఘం అని తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ లు కూడా బీసీ రిజర్వేషన్ ల తరహాలో ఎ,బి,సి,డిలుగా వర్గీకరించి సామాజిక, ఆర్థిక స్థితిగతులను అనుసరించి రిజర్వేషనులను కేటాయింపులు చేయాలన్నదే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్దేశం అని వివరించారు. ఎమ్మార్పీఎస్ సంఘం ఏర్పడి విస్తతం అయినప్పుడే మాదిగలకు సామాజిక గౌరవం తగ్గిందని వ్యాఖ్యానించారు.

ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడు మాదిగ సోదరుల రాజకీయ అభివద్ధి, సామాజిక సమానత్వం, హక్కుల సాధనకై కషి చేస్తుందన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను పండుగ వాతావరణంలో జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ కందికట్ల విజయ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామరపు శ్రీనివాస్ మాదిగ, మండల అధ్యక్షుడు వశపాక కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఐత రాజు మాదిగ, నాయకులు పెండ్లి వెంకన్న, కుమార్, స్వామి, నరేష్, వరుణ్, గుండె కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో ఐసీడీఎస్‌కు నిధులు పెంచాలి : సీఐటీయూ



నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

జూలై 10న ఆల్ ఇండియా డిమాండ్స్ డే ..10 కిలోమీటర్ల పాదయాత్ర

అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రాగుల రమేష్

నవతెలంగాణ-సుబేదారి

జూలై 10న ఆల్ ఇండియా డిమాండ్స్ డే 10 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించనున్నామని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి, జిల్లా అంగన్‌వాడీ యూనియన్ గౌరవాధ్యక్షులు రాగుల రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఐసిడిఎస్ డీ డబ్ల్యూ వో మధురిమకు జూలై 10న జరిగే డిమాండ్‌డేకు సంబంధించిన నోటీసును అందించారు. ఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అవుతుందని, ఈ కాలంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల్ని కేంద్ర ప్రభుత్వం ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదు పైగా ఐసిడిఎస్‌కు బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ అంగన్వాడి సెంటర్ల మూసివేతకు పథకం రూపొందిస్తుందని ఆయన అన్నారు.

ఐసిడిఎస్ కు ప్రమాదకరమైన 2020 నూతన జాతీయ విద్యావిధానం చట్టాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 45వ ఐఎల్‌సి సిఫారసులు అమలు చేయాలని, అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు, పెన్షన్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా మినీఅంగన్వాడీ టీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించాలని కోరారు. ఖాళీ పోస్టులను వెంటనే నింపాలని 2018 అక్టోబర్లో కేంద్రం పెంచిన వేతనం అంగన్వాడీ టీచర్లకు 1500 హెల్పర్లకు 750 మినీ వర్కర్స్‌కు 1250 రాష్ట్ర ప్రభుత్వం ఏరియర్స్ తో సహా చెల్లించాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు . సమస్యల సాధన కోసం జూలై 10వ తేదీన నల్ల చీరల యూనిఫామ్‌తో 10 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం ఉంటుందని దీనిని జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోఅంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు కే.జమున, కే. రమాదేవి, ఎన్.శోభారాణి, సమ్మక్క, పి.రమాదేవి, జి.శోభారాణి, రాజేశ్వరి, స్వరూపారాణిలు పాల్గొన్నారు.

పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి : ఆరూరి



నవతెలంగాణ-కాశిబుగ్గ

పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని వర్ధన్న పేట శాసనసభ్యుడు ఆరూరి రమేష్ అన్నారు. శుక్రవారం 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో టిఆర్ఎస్ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ అభివద్ధికి ఇప్పటికే రూ. ఐదు కోట్ల పైచిలుకు నిధులు వెచ్చించాలని మిగిలిన స్మశాన వాటిక అభివద్ధి, కమిటీ హాల్ నిర్మాణం, సీసీరోడ్లకు మరో రూ.1కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటినుండి ఎన్టీఆర్ నగర్ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపారని కొనియాడారు. అనంతరం ఎన్టీఆర్‌నగర్ ప్రజలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఇటీవల వివిధ కారణాలతో మరణించిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, ముడుసు నరసింహ, దుబ్బశ్రీనివాస్, గండ్రతి భాస్కర్, మాధవి, కొత్తపెల్లి యాదగిరి, పిట్ట నగేష్, కట్ల నాగరాజు, ఈర్ల రాజులు పాల్గొన్నారు.

అటవీ హక్కు పత్రాల భూములకు త్రీ ఫేస్ కరెంట్

ఎస్టీ ఎస్‌డీఎఫ్ నుంచి ప్రత్యేక నిధుల కేటాయింపు

ఎన్‌పీడీసీఎల్ సీఎండీకి సీఎం ఆదేశాలు జారీ : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

హక్కు పత్రాలు (ఆర్‌వోఎఫ్ఆర్) జారీ చేసిన భూములకు త్రీ ఫేస్ కరెంట్ సరఫరా చేయాలని సీఎం కేసీఆర్ ఎన్పీడీసీఎల్ సీఎండీని ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్ పోడు రైతుల సమస్యలను ప్రస్తావించగా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని అటవీ హక్కుపత్రాలు కలిగి ఉన్న 13,500 ఎకరాలకు నీటి సౌలభ్యం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సీఎం కేసీఆర్ త్రీఫేస్ కరెంట్ సదుపాయం కల్పించాలని అడిగిన వెంటనే స్పందించి ఎన్పీడీసీఎల్ సీఎండీని ఆదేశించారన్నారు. ఎస్టీ ఎస్ఎస్‌డీఎఫ్ నుంచి నిధులను కేటాయించారని చెప్పారు. 5850 మంది గిరిజన రైతులు ప్రత్యేక్షంగా లబ్ధి చేకూరనుందన్నారు. ఆర్‌వోఎఫ్ఆర్ పత్రాలు ఉన్న ప్రతి ఒక్కరికి త్రీఫేస్ కరెంట్ సరఫరా చేయడానికి త్వరలో సర్వే చేయనున్నారని తెలిపారు. త్రీఫేస్ కరెంట్ అందుబాట్లోకి రావడం శుభపరిణామన్నారు. ఈ అవకాశాన్ని పోడు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజా సంఘాల నాయకుల ముందస్తు అరెస్టు దారుణం : సీపీఎం







నవతెలంగాణ-మట్టెవాడ

భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా ప్రజా ఉద్యమ సంఘాల నాయకులను అరెస్టు చేయడం అత్యంత హేమన చర్య అని సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ హనుమకొండ జిల్లాలో పర్యటన సందర్భంగా ముందస్తు చర్యగా వివిధ ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి మడికొండ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. శుక్రవారం తెల్లవారుజామున సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఐద్వా జిల్లా కార్యదర్శి నల్లిగంటి రత్నమాల, కాంగ్రెస్ నాయకుడు కరాటే ప్రభాకర్, బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్‌లను వారి ఇంటివద్ద నిర్బంధించి బలవంతంగా జీపులో ఎక్కించి అక్రమంగా అరెస్టు చేసి తీసుకువెళ్లారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్యను మధ్యాహ్నం ఇంటి వద్దకు వెళ్లిన పోలీసులు బలవంతంగా మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కి తీసుకువెళ్లి నిర్బంధించారు.ఈ అక్రమ నిర్బంధాన్ని ఖండిస్తూ రంగయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశంలో వరంగల్‌జిల్లాలో ప్రధాని పర్యటిస్తున్న సందర్భంగా ప్రతిపక్షాల, ప్రజాసంఘాల నాయకులను అక్ర మంగా నిర్బంధించడం దేనికి సాకేతం అని, నియంత్రత్వ మతతత్వ పార్టీ అయి నా బిజెపి వ్యవహార తీరు ప్రజలకు తమ అరెస్టుల వల్ల తెలిసి వస్తుందని మండి పడ్డారు. ప్రజా ఉద్యమ నాయకులు అంటే మోడీకి పడదని అందుకే తమను నిర్బంధించి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వయసులో పెద్దవారమని చూ డకుండా నీళ్ల,ఆహారం లేకుండా ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమన్నారు.

ఐనవోలు : హనుమకొండ జిల్లాలో ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా శుక్రవారం తెల్లవారుజాము నుండి పోలీసులు సిపిఎం పార్టీ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేశారు. ముందస్తుగా ఒకరోజు ముందే అరెస్టు చేయడం కాదు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వండి విభజన అమలు చేయాలని సిపిఎం ఐనవోలు మండల కమిటీ డిమాండ్ చేస్తున్నట్లు పార్టీ కార్యదర్శి కాడబోయిన లింగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు స్ట్రోక్ వచ్చిన డాక్టర్ల అబ్జర్వేషన్‌లో ఉన్నప్పటికీ నన్ను ఉదయం7 గంటలకు అరెస్టు చేసి ఐనవోలు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడనుండి మధ్యాహ్నం మూడు గంటలకు సంగెం తరలించారు. ఉద్యమాలను ఆపలేరని తెలుసుకోవాలని అన్నారు. వ్యాగన్ పరిశ్రమతో పాటు ఈ జిల్లా వాసుల చిరకాల వాంఛ అయిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కుకర్మాగారం ఏర్పాటు చేయాలని ఉన్న తొమ్మిది సంవత్సరాలు గడిచిన చట్టాన్ని అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. రాబోయే అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వ్యాగన్ రిపేరు వాగన్‌మరమతుల స్థాపన చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మోడీరాక సందర్భంగా సిపిఎం పార్టీ నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వకపోయినా సిపిఎం పార్టీ నాయకులను కార్యకర్తలను ముందస్తు పేరుతో అక్రమ అరెస్టులు చేయడాన్ని ప్రజలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు ఈ దుశ్చర్యను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

కేంద్రం హామీలను ప్రశ్నిస్తే అరెస్టులా ?

నెక్కొండ : రాష్ట్ర విభజనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీని స్థాపించి యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి కల్పిస్తానని ఇచ్చిన హామీలన్నీ నీలమూటలు అయ్యాయని ఎఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ కందిక చెన్నకేశవులు అన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరంగల్ పర్యటనలో భాగంగా వామపక్ష భావజాలం కలిగిన వామపక్ష, మిత్రపక్ష నాయకులను ముందస్తు పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఒక వందే భారత్ రైలు కోసం దేశంలో 450 పైచిలుకు ప్యాసింజర్ రైళ్లను రద్దుచేసి సామాన్య ప్రజలకు అన్యాయం చేశారని. అంగుళాల ఆర్భాటాల కోసం తప్ప పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. దేశంలో యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు గాలికి వదిలేశారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ఈ దేశంలో కుల మతాల సిచ్చులతో ప్రజల మధ్య విభేదాలు సష్టించి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు గుంట నక్కల్లా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సమాజంలో ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చేందుకు తెలంగాణ తల్లి సోనియమ్మ తెలంగాణ ఇస్తే కనీసం విభజన హామీలను అమలు చేసేందుకు కేంద్ర ప్రభు త్వం సిద్ధంగా లేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీ దోస్తాన్ రాజకీయాలు ప్రజల గమనిస్తూనే ఉన్నారని త్వరలో ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పే కాలం ఆసన్నమైందని ఆయన అన్నారు. బిజెపి బిఆర్ఎస్ ఒకతాను గుడ్డలే అని కేంద్రంలో శాసిస్తే రాష్ట్రంలో అమలు చేస్తున్నారని ఆయన విమర్శించారు కందిక చెన్నకేశవులు బక్కి అశోక్ తొ పాటు బోడ శ్రీకాంత్ రాంపల్లి శ్రావణ్ కుమార్ ఉన్నారు.

ఎంపీపీపై అవిశ్వాసానికి ఆర్డీవోకు వినతిపత్రం



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ ఎంపీపీ బి.రాణిభాయ్‌పై శుక్రవారం 8 మంది ఎంపీటీసీలు అవిశ్వాసం పెట్టాలని భూపాలపల్లి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన వారిలో బొమ్మపూర్ ఎంపీటీసీ, మండల వైస్ ప్రెసిడెంట్ బంధం పుష్ప, మహదేవపూర్ ఎంపీటీసీ చల్లా రమణ, కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత, బెగులూరు ఎంపీటీసీ చల్ల పద్మ, అంబటిపల్లి ఎంపీటీసీ బీసుల జయశ్రీలు ఎంపీపీపై అవిశ్వాసంపెట్టాలని శుక్రవారం ఆర్డీవోకు వి నతిపత్రం అందజేశారు. నాలుగు సంవత్సరాలుగా ఎంపీపీగా కొనసాగుతున్న అధికార పార్టీ బీఆర్ఎస్‌కు చెందిన రాణిబాయ్ అధికార పార్టీ బీఆర్ఎస్‌కు చెందిన ఐదుగురు ఎంపీటీసీలు ఒక కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ ఎంపీపీపై అవిశ్వాసం పెట్టాలని ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. కాగా మరో ఇద్దరు కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు కూడా సంతకాలు చేసినట్లు సమాచారం.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండలంలోని నవాబ్‌పేట, సిఆర్ పల్లి గ్రామాలలో 4 గురు లబ్దిదారులకు (రూ.140,000) సీఎంఆర్ఎఫ్ చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాలతో జెడ్పీటీసీ గొర్రె సాగర్ శుక్రవారం అందచేశారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు అరపల్లి మల్లయ్య పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల కోఆర్డినేటర్ మదికొండ రవీందర్‌రావు, సర్పంచ్ కసిరెడ్డీ సాయిసుధ, రత్నాకర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సాదరాజు, సీనియర్ నాయకులు మట్టివాడ సుమలత, చెక్క రవి, మాజీ సర్పంచ్ కసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు వేముల శ్రీను, సురేష్, రైతు సమన్వయ జిల్లా డైరెక్టర్ పిట్ట సురేష్, మండల కార్యదర్శి గుండా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

ఎమ్మెల్యే దుదిళ్ల శ్రీధర్ బాబు



నవతెలంగాణ-కాటారం

కాటారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మి కుల నిరావధి కసమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ నిరవధిక సమ్మెకు మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీసహాయ కార్యదర్శి గా నియామించాలని, రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ సమ్మయ్య మాజీ జెడ్పిటిసి ఆంగోత్ సుగుణ, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ జాడి మహేశ్వరి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రమేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, సర్పంచ్‌లు జంగిలి నరేష్, కోడి రవి, రఘురాంనాయక్, అశోక్, చీమల వెంకటస్వామి, మొగిలి, మేడిపల్లి కిరణ్, మహేష్‌గౌడ్, గద్దల రమేష్ పాల్గొన్నారు.

సివిల్ ఎస్ఐ శిక్షణలో ప్రతిభ కనబరిచిన అశోక్



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన కొంక అశోక్ సివిల్ శిక్షణలో ప్రతిభ కనబరిచి తెలంగాణ పోలీస్ స్టేట్ అకాడమీ నిర్వహించిన ఆరు నెలల శిక్షణ కాలంలో ఆల్‌రౌండర్ ప్రతిభ కనబరిచి అదనపు డీజీపీ శౌండిల్య ఉన్నతాధికారుల నుండి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. మండలంలోని గుంటూరు పల్లి గ్రామానికి చెందిన కొంక అప్పారావు లీలావతి దంపతుల కుమారుడు కొంక అశోక్ చిన్నప్పుడు నుండి చదువుపై శ్రద్ధ కనబరిచి ప్రతిభతో ఆర్మీల చేరి ఉద్యోగం పూర్తి చేసుకుని పదవీ విరమణ పొందాడు. తర్వాత ఏపీపీఎస్సీ రిజర్వుడు ఎస్సైగా ఎంపికై శిక్షణ పొంది విధులు నిర్వహిస్తున్నాడు. ఈక్రమంలో రిజర్వుడు ఆర్ఎస్ఐ నుంచి సివిల్ ఎస్సైగా ఎంపికైనాడు.

15వ బ్యాచ్‌కు చెందిన అశోక్ హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీలో నిర్వ హించిన ఆరు నెలల శిక్షణ కాలంలో ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచి అదనపు డీజీపీ సందీప్ శాండిల్య, ఉన్నతాధికారుల నుంచి ప్రశంసా పత్రం, ట్రోఫీలను అందుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని తోటి మిత్రులు గుంటూరుపల్లి గ్రామసర్పంచ్ పువ్వాటి రాణి, వెంకటేశ్వర్లు గ్రామస్తులు అభినందించారు.

సీఎం కేసిఆర్ సహకారంతో అభివృద్ధి

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

సిఎం కేసిఆర్ సహకారంతో భూపాలపల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, వరంగల్ జెడ్పి చైర్మన్ గండ్ర జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని పర్లపల్లి గ్రామంలో రూ.22 లక్షలతో నిర్మించిన రైతు వేదిక భవనం, రూ.18 లక్షలతో జిల్లాలో మొదటి సారిగా నిర్మించిన జీవన జ్యోతి గ్రామైఖ్యసంఘం భవన ప్రారంభోత్సవం, రూ.10 లక్షలతో నిర్మించనున్న రెడ్డి కమ్యూటిహాల్‌కు భూమి పూజ చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ జోరుక ప్రేమలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో భూపాలపల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకుంటు వెళ్తున్నామని అందులో భాగంగా జిల్లాలో మహిళా సాధి కారత సాధించే దిశగా అడుగులు వేసి జిల్లాలో మొట్ట మొదటి సారిగా గ్రామ మహిళ సమైక్య భవనాన్ని ప్రారభించుకున్నామన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను సంఘటితం చేస్తూ రైతులు వ్యవసాయ అవసరాలు మాట్లాడుకునేందుకు రైతు వేధికలు ఏర్పాటు చేసుకున్నామని తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలను సమ దృష్టితో పరిపాలన సాగిస్తున్న క్రమంలో అన్ని కులాలకు కమ్యూనిటీ భవనాలు గ్రామ స్థాయిలో, మండల, జిల్లా స్థాయిలలో నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ మహిళల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, పేదింటి ఆడబిడ్డ పెళ్లి కోసం కల్యాణ లక్ష్మి తెచ్చారని దరఖాస్తు, దస్త్రం అవసరం లేకుండా ప్రతి పెళ్లికి లక్ష ఇస్తున్నారన్నారు. ఆరోగ్య లక్ష్మి ద్వారా పాలు, కోడిగుడ్లతో పౌష్టికాహారం ఇస్తున్నారని అమ్మ ఒడి వాహనం ద్వారా గర్భిణులు, బాలింతల కోసం ఉచిత వాహన సదుపాయాలు కల్పించి ప్రసవం తర్వాత కేసీఆర్ కిట్టు, ప్రసవానికి ముందు న్యూట్రిషన్ కిట్ అందజేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఎరువుల కరువు, రైతుల ఇక్కట్లు, టోకెన్లు, బస్తాల కోసం కుస్తీలు, లారీలపై దాడులు, విరిగిన లాఠీలు, దుకాణాల లూటీలు జరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడెక్కడా ఎరువుల కరువు లేదని రైతుల బారులు, బాధలు, బ్లాక్ మార్కెటింగ్, కొట్లాటలు, క్యూలైన్లు లేవన్నారు. గోడౌన్లలో గుట్టల కొద్దీ ఎరువులు సీజన్ కు ముందే సిద్ధంగా ఉంటున్నాయని తెలిపారు. గడిచిన 9 ఏండ్లలో పంటల సాగు విస్తీర్ణం పెరిగి ఎరువుల వినియోగం రెట్టి ంపైన ఎక్కడా కొరత లేదన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచన, ముందుచూపు ఉన్నందున ఎరువుల, విత్తనాల కరువును దూరం చేసిన ప్రణాళిక ఉందన్నారు. నాడు సమైక్య భవనం భూమిపూజ రోజు ఇచ్చిన హామీ ప్రకారం ప్రారంభోత్సవం రోజున 4 కుట్టు మిషన్లను వరంగల్ జెడ్పి చైర్మన్ అందించారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, జడ్పీటీసీ జోరుక సదయ్య, సొసైటీ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, వైస్ ఎంపీపీ రాజేశ్వర్ రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి, తహశీల్దార్ సమ్మయ్య, ఎంపిడిఓ కృష్ణవేణి, డి ఏ విజయభాస్కర్, ఏ ఓ సురేందర్ రెడ్డి, ఏపిఎం రవివర్మ, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు పంపిణీ చేస్తాం

జడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని
అటవీ హక్కు పత్రాలు పొందిన ప్రతిఒక్కరికి పోడు భూమి పట్టాలు ఇవ్వాలి: ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



నవతెలంగాణ-కాటారం

అర్హులైన లబ్ధిదారులందరికీ పోడు పట్టాలు పంపిణీ చేస్తామని భూపాలపల్లి జడ్పీచైర్మన్ జక్కు శ్రీహరి రాకేష్ అన్నారు. శుక్రవారం కాటారం మండలంలోని బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో గల ఎల్‌జి గార్డెన్‌లో ఐదు మండలాలలో పోడు వ్యవసాయం చేసుకుంటున్నా అర్హులైనలబ్ధిదారులకు పోడు పట్టాలు పంపిణీ జడ్పీ చైర్మన్ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషివల్లే నేడు పోడు రైతులకు అందుతున్నాయని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం రైతుల సంక్షే మం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 10 శాతం రిజర్వేషన్, 3146 తండాలను గ్రామపంచాయతీలు చేసిస్వపరిపాలన అవకాశమిచ్చి ఆత్మగౌరాన్ని పెంచారన్నారు. కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఆసరా పెన్షన్లు, దళిత బంధు, రైతుబంధు, రైతు బీమా పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయని పేర్కొ న్నారు.. ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న పుడు సోనియా గాంధీ గిరిజనులకు సంబంధించిన పోడు భూముల కొరకు ప్రత్యేక చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చి. ఈ ప్రాంత ప్రజలకి 6000 అటవీ హక్కు పత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. అటవీ హక్కు పత్రాలు పొందిన ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు ఇవ్వాలని కోరారు. పోడు భూముల కోసం 18000 వేల అప్లికేషన్స్ వస్తే 3000 మందికి అర్హులకు గుర్తించారని , పట్టాలు రానివారికి మళ్లీ సర్వే చేయించి హక్కుదారులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని కోరారు. అటవీ హక్కు పత్రాలు ఉన్నవారికి పోడు పట్టాలు ఇస్తే రైతుబంధు, రైతు బీమా సంక్షేమ పథ కాలు అందుతాయని తెలిపారు. అటవీ హక్కు పత్రాలు పొందిన వారికి పోడు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వానికి నివేదిక పంపాలని కలెక్టర్ కు సూచి ంచారు. 75 సంవత్సరలుగా భూమి సాగు చేసుకుంటున్నా ఇతర కులస్తులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. పోడు పట్టాలు అందుకున్న రైతులకు గిరి వికాసం పథకం ద్వారా గిరిజన రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వమే బోర్లు వేసి త్రీఫేస్ కరెంటు సరఫరా చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పోడు భూములు పట్టాలు గిరిజనులకు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ మరోవైపు ఫారెస్ట్ అధికారుల నుండి గిరిజనులకు అనేక ఇబ్బందులు కలిగించే కార్యక్రమాలు ఫారెస్ట్ అధికారులు చేపడుతున్నారని ఆరోపించారు. పోడు రైతులపై ఉన్న కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చల్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ పేదల కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్ ను ప్రజలందరూ ఆశీర్వదించి తెలంగాణ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తేవడం ప్రజల బాధ్యత అని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం బి ఆర్ ఎస్ అని స్పష్టం చేశారు. తెలంగాణలో విన్నూ తన పథకాలు అమలు చేస్తూ సీఎం కేసీఆర్ దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోడు పట్టాలు అం దుకున్న రైతులకు రైతు బీమా, రైతు బంధు పథకాలు అమలు అవు తాయని తెలి పారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్, మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఐటిడిఓ పిఓ అంకిత్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి, ఎంపీపీలు పం తకాని సమ్మయ్య, మలహర్ రావు, రాణి బాయి, కురుసం బుచ్చక్క, జడ్పిటిసిలు శారద, అరుణ, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్య పెన్షన్‌కై నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలు

మరణ ధ్రువీకరణ పత్రంపై విచారణ
పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఓ ప్రజాప్రతినిధి

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలానికి చెందిన ఓ ప్రజాప్రతినిధి మరణ ధ్రువీకరణ పత్రంపై పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసినట్లు వెలుగులోకి వచ్చింది. వివ రాల్లోకి వెళితే దామరకుంట పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి కాటారం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో వృద్ధాప్య పెన్షన్‌ను విడుదల చేసుకునేందుకు బ్యాంకులో అందజేశారు. 2020వ సంవత్సరంలో చనిపోయిన సదరు వ్యక్తి కుటుంబసభ్యులు మాన్యువల్ ద్వారా మరణ ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని బ్యాంకులో అందజేశారు. అయినప్పటికీ బ్యాంకుకు కుటుంబ సభ్యులు సెటిల్‌మెంట్‌కు రాకపోగా బ్యాంక్ అధికారులు ఆబ్యాంకు ఖాతాను క్లోజ్ చేయలేదు. బ్యాంక్ అధికారులు చనిపోయిన వ్యక్తి ఫైలు అటాచ్డ్ చేశారు. ఇటీవల మరణించిన మహిళ మరణ ధ్రువీకరణ పత్రం స్కాన్ చేసి నకిలీ ధ్రువీకరణ పత్రాలు తయారుచేసినట్లు తెలుస్తుంది. సదరు మృతి చెందిన వ్యక్తికి 2020 నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి వచ్చే నెల నెల వద్ధాప్య పెన్షన్ మృతి చెందిన వ్యక్తి ఖాతాలో జమ అవుతుంది. వృద్ధాప్య పింఛన్ కాజే సేందుకు మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులు ఓ ప్రజాప్రతినిధిని ఆశ్రయించగా ఇటీవల చనిపోయిన మహిళ మరణ ధ్రువీకరణ పత్రాన్ని పేర్లు మార్చి బ్యాంకులో సమర్పించినట్లు వినికిడి. మరణ ధ్రువీకరణపత్రంపై అనుమానం రావడంతో బ్యాంక్ అధికారులు జయశంకర్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

ఈవిషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ భవిష్‌మిశ్రా జిల్లా పంచాయతీ అధికారి ఆశలతకు విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీచేశారు. జిల్లా పంచాయతీ అధికారి విచారణ అధికారిగా మండల పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. దీనిపై మండల పంచాయతీ అధికారి ఉపేంద్రయ్యను వివరణ కోరగా దామరకుంట పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసిన విషయం మా దృష్టికి వచ్చిందని ఈ విషయంపై త్వరలో విచారణ చేపడుతామని తెలిపారు.

మావోయిస్టులకు సమాజంలో చోటు లేదు



నవతెలంగాణ-మహాముత్తారం

అందరూ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జీలపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని లింగాపూర్, పార్లపల్లిల్లో డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి, సీఐ పి.రంజిత్‌రావు, మహాముత్తారం ఎస్సై దాసరి సుధాకర్, పోలీసు బృందంతో కార్డెన్‌సెర్చ్ నిర్వహించి గ్రామంలో కొత్తవ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని, ఎవరైనా అనుమానితులు గ్రామంలో సంచరించినట్లయితే వివరాల తెలియజేయాలని డీఎస్పీ తెలిపారు. మావోయిస్టు సిద్ధాంతాలకు కాలం చెల్లిందని వాటికి ప్రస్తుత సమాజంలో చోటు లేదని తెలియజేయడం జరిగింది. అలాగే పిల్లలను పాఠశాలలకు పంపాలని, ప్రజలకు చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించి, వారిని ప్రయోజకులను చేయాలని, గ్రామస్తులు గుడుంబా, గుట్కా, సిగరెట్‌లకు దూరంగా ఉండాలన్నారు.

కుట్రపూరిత రాజకీయాలు మానుకోవాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డి
ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై అనర్హతపై స్టే కోసం వేసిన పిటిషన్‌ను గుజరాత్ హైకోర్ట్ కక్ష్యపూరితంగా వ్యవహరించి విచారణకు స్వీకరించకుండా తిరస్కరించడం ఖచ్చితంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కుట్రపూరిత, రాజకీయ కక్ష సాధింపు ధోరణి చర్యేనని నిరసిస్తూ భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవాన్ ఆధ్వర్యంలో శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అయి త ప్రకాశ్ రెడ్డి మాట్లడుతూ రాహుల్ గాంధీ భారతదేశాన్ని ఏకం చేయడానికి, అన్యాయానికి వ్యతిరేకంగా మాట్లాడటానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలను అడుకునేందుకు బీజేపీ తమ పార్టీ కార్యకర్తల ద్వారా ఫిర్యాదులు చేసి ఇబ్బందులకు గురిచేస్తోంది. అధికారాన్ని దుర్వినియోగం చేసి విద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తూ నేతలను రాజకీయంగా నాశనం చేయాలని పన్నాగం పన్నుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో పీసీసీ సభ్యుడు చల్లూరి మధు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీను, కౌన్సిలర్ దాట్ల శ్రీను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట రంజిత్, పట్టణ ఉపాధ్యక్షుడు పోనకంటి శ్రీనివాస్, గజవెల్లి అర్జున్, కాగితోజు రమణాచారి, ప్రధాన కార్యదర్శి కావేటి నరేష్, వెంకీయాదవ్, బౌతు రాజేష్, రజనీకాంత్‌గౌడ్, చుంచుల మహేష్, పవన్, బెంబడి సురేష్, నారాయణ, కృష్ణ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల పోలీస్ స్టేషన్‌లో నూతనంగా సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్సైగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జె.రమేష్‌ని చిట్యాల మం డల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి యజేశారు. వీరితో పాటు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాండ్రాల స్వామి మన్నెం శ్రీనివాసరావు, గుండా రవీందర్, పీఏసీఎస్ డైరెక్టర్ కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుట్టి ఉపేందర్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంథని ప్రాంత ప్రజలు సుభీక్షంగా ఉండాలి

బొడ్రాయి ప్రతిష్టా కార్యకమ్రంలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దిళ్ల



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని అన్నారం గ్రామంలో బొడ్రాయి, మహా లక్ష్మి, భూలక్ష్మిల విగ్రహప్రతిష్ట కార్యాక్రమానికి ఏఐ సీసీ సెక్రెటరీ, మాజీ మంత్రివర్యులు, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంత ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, ఆమహాతల్లి చల్లనిచూపు మా ప్రాంతప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేమునూరు రమాదేవి, చంద్ర శేఖర్, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య జడ్పీటీసీ గుడాల అరుణశ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మండల అధ్యక్షులు ఎండి.అక్బర్‌ఖాన్, కాం గ్రెస్ నాయకులు యూత్ నాయకులు, మైనార్టీ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పూజలు

మహదేవ్‌పూర్: మహాదేవపూర్ మం డలం అన్నారం గ్రామంలో గ్రామ స్థులంతా ఆరాధ్య దైవంగా కొలుచుకునే శ్రీభూలక్ష్మి-శ్రీలక్ష్మిసహిత భువనేశ్వరా (బొడ్రాయి) స్వామి ప్రతిష్ట కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవ కమిటీ సభ్యులకు విరా ళాలు అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, వార్డుసభ్యులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మృతుల కటుంబాలకు జెడ్పీటీసీ పరామర్శ



నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నవాబ్‌పేటకు చెందిన గోపగాని రాజయ్య, కొత్తపేటకు చెందిన పాక ఐలయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా జెడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డిలు శుక్రవారం వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరివెంట మండలపార్టీ అధ్యక్షుడు అరెపెల్లి మల్లయ్య, సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధా, రత్నాకర్‌రెడ్డి, రైతు సమన్వయ కోఆర్డినేటర్ మాడికొండ రవీం దర్‌రావు, జిల్లా డైరెక్టర్ పిట్ట సురేష్, గ్రామశాఖ అధ్యక్షులు సాదరాజు, నాయకులు దమరరాజు, గుండా రవీందర్, పర్లపెల్లి భద్రయ్య, కొక్కుల సారంగం, మట్టెవాడ సుమలత, చెక్క రవి బొమ్మ శంకర్ పాల్గొన్నారు.

క్వారీల్లో ఉపాధి కల్పించాలని ఇసుక తవ్వకాలు అడ్డగింత



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల మానేరు శివారులో నిర్వహిస్తున్న ఇసుక క్వారీల్లో గ్రామస్తులకు ఉపాధి కల్పించాలని శుక్రవారంఇసుక తవ్వకాలు, రవాణా అడ్డుకొని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్‌తోపాటు గ్రామ స్తులు మాట్లాడారు. తాడిచెర్ల మానేరు శివారులో నిర్వహిస్తున్న ఇసుక క్వారీల్లో నిరుపేద కూలీలకు, హమాలీ కార్మికులకు, రైతు కూలీలకు ఉపాధి కల్పించకుండా ప్రక్క జిల్లా పెద్దపల్లి, ముత్తారం మండలంలోని ఆడవిశ్రీరాంపూర్ గ్రామస్తులకు ఉపాధి కల్పించడం దుర్మార్గపు చర్య అన్నారు.

తాడిచెర్ల పరిధిలోని ప్రకృతి సంపదైన ఇసుకను తోడేస్తూ గుత్తే దారులు రూ.కోట్ల ప్రజాసొమ్మును దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డుఅదుపు లేకుండా ఇసుకను తోడేయ్యడంతో భవిష్యత్‌లో ప్రజలకు తాగు, సాగు నీటి ఇబ్బందులు తలెత్తే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు బండి స్వామి, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జీపీ ఉద్యోగ, కార్మిక సమ్మెకు మద్దతు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల కేంద్రంలోఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ ఉద్యోగ, కార్మిక మండల అధ్యక్షులు కేసర్‌సింగ్ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్మిక,ఉద్యోగ సమ్మెకు సీఐటీయూ రాష్ట్ర నాయకులు బంధు సాయిలు, కేవీపీఎస్ జిల్లా నాయకులు శ్రీధర్‌లు హాజరై కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె జరుగుతుందని ఈ సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం అనేక రకాల కుటిలమైన ప్రయత్నాలు చేస్తున్నదని,ఆ ప్రయత్నాలు మానుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిఐటియూ పక్షాన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిముడ రాజబాబు, గౌరవాధ్యక్షులు వంగల రాజమౌళితోపాటు సమ్మెకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఉద్యోగ, కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.

ఈ నెల 15లోపు పత్తి పంట సాగు చేయవచ్చు



నవతెలంగాణ-లింగాలఘనపురం

ఈ నెల 15లోపు పత్తి పంట వేసుకోవచ్చు. ఈ నెల ఆఖరు లోపు కంది పంట వేసుకోవచ్చు అని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని సిరిపురం, కళ్లెం గ్రామాలలోని పంటలను పరిశీలించారు. వర్షాభావ పరిస్థితుల వలన రైతులు ఏ పంటలను వేశారు. ఇంకా పంట వేయవలసి భూమి ఎంత ఉంది తెలుసుకున్నారు. ఈ నెల 15 లోపు పత్తి పంట వేసుకోవచ్చు. ఈ నెల ఆఖరులోపు కంది పంట వేసుకోవచ్చు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారితో పాటు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఏఈఓ వెన్నెల ఉన్నారు.

ఉక్కు పరిశ్రమ తక్షణమే ప్రారంభించాలి

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్



నవతెలంగాణ-నరసింహులపేట

తెలంగాణ విభజన చట్టంలో ప్రభుత్వం పొందుపరిచినటు వంటి బయ్యారం ఉక్కు పరిశ్రమ తక్షణమే ప్రారంభించాలని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి చట్టంలో పొందుపరిచిన అంశాన్ని గిరిజన యూనివర్సిటీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాజీపేటలో ఏర్పాటు చేయకుండా మోసం చేసినటువంటి నరేంద్ర మోడీ తెలంగాణ గడ్డమీద అడుగుపెట్టే నైతిక హక్కు లేదని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి మోడీ రేపు జరిగే అటువంటి కార్యక్రమంలో దీన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి చారితో పాటు తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికులకు వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

జీపీ కార్మికులకు వేతనాలు పెంచాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో రెండు రోజులనుండి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవ్సరాలు పూర్తియినప్పటికి పంచాయతీ సిబ్బంది సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించ డంతో కార్మికులలో తీవ్రమైన అసంతృప్తి ఉంది. ఈ కార్యక్రమంలో బోయిని సురేష్ కుమార్, తిప్పరపు యాకూబ్, దరిపెల్లి పండు, ఇట్టబోయిన మహేందర్, పాలమకుల యాదగిరి, బైరపక నర్సింహులు, తూడి యాదమ్మ, దాసరి అంజమ్మ పాల్గొన్నారు.


శ్రీకాంత్‌ని సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-నర్సింహులపేట

నిధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన మధు తండా ఉపాధ్యాయుడు శ్రీకాంత్‌ను విధుల నుండి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నర్సింహులపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నోడల్ ఆఫీసర్ శ్రీలత వినతిపత్రం అందజేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మధు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు శ్రీకాంత్ రోజు తాగి పాఠశాలకు వచ్చే వారు అని అన్నారు. కనీసం ఎంఈఓకు సమాచారం ఇవ్వకుండా తన ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారన్నారు.అలాగే స్కూల్‌కు వచ్చిన రోజు మద్యం సేవించి, దుర్భాషలాడుతూ అని అన్నారు.ఉపాధ్యాయుడు రోజు పాఠశాలకు వెళ్లకపోవడం వలన విద్యార్థులు ప్రవేట్ పాఠశాల వైపు చూస్తున్నారు అన్నారు. ఉపాధ్యాయ వృత్తికే మాయని మచ్చగా ఉన్న శ్రీకాంత్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని,లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నిఖిల్, కో-కన్వీనర్ యశ్వంత్, మండల నాయకులు మహేష్, ప్రవీణ్, వేణు, నాని తదితరులు పాల్గొన్నారు.

ఆకేరు వాగు బ్రిడ్జి నిర్మాణానికి 15 కోట్లు మంజూరు




నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని మన్నెగూడెం గ్రామంలో గల ఆకేరు వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం 15 కోట్లు మంజూరు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామస్తులందరూ ఉగ్గంపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను కలిసి బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసినందుకు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి పల్లె, తండాకు పక్క రోడ్లు నిర్మించడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బంటు ఉపేందర్, సర్పంచ్ వెంకటరమణ, సునీత రామకృష్ణ, బంటు వెంకన్న, ఉప్పలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మ కంటి ఎల్లయ్య, నాయకులు రాసమల్ల పెద్ద వెంకన్న, చంద్రయ్య, నాగ మల్లేష్, వీరన్న, కృష్ణ, అశోక్, సైదులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-చిన్నగూడూరు

వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల వైద్య అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రత లోపించడం వల్ల దోమలు, ఈగలు వ్యాప్తి చెందడం కారణంగా వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉందన్నారు.దీన్ని దృష్టిలోఉంచుకొని పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయకుమార్, ఎంపీడీవో శ్యాంసుందర్, వైద్యాధికారి కరుణాకర్, వైస్ ఎంపీపీ వీరయ్య, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

వరి నారుమడులను పరిశీలించిన ఏఈఓ రామకృష్ణ

నవతెలంగాణ-నర్సింహులపేట

మండలంలోని పడమటి గూడెం గ్రామంలోని వరి నారుమడులను పరిశీలించి యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. అని ఏఈఓ రామకృష్ణ అన్నారు. మండలంలోని పడమటి గూడెం గ్రామంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరి నారుమడి యాజమాన్యం ప్రస్తుతము నారుమడిలో ఒక ఎకరానికి సరిపడే నారుమడిలో ఒక కేజీ యూరియా ఒక కేజీ డిఏపి ఎరువులను కలిపి వేసుకోవాలి.వరి నారు ఎరుపుగా ఉన్నట్లయితే ఒక గ్రాము సాఫ్ అనే మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. రైతు సోదరులు తప్పకుండా 25నుంచి 30 రోజుల నారు మాత్రమే నాటు వేసుకోవాలి. లేటుగా వేసినట్లయితే కొనలు చూయించుకొని నాటుకున్నట్లయితే మంచిది. నాటు వేయడానికి వారం రోజుల ముందు ఒక ఎకరానికి సరిపడే నారుమడికి 800 గ్రాముల కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకోవాలి. ఆ గ్రామ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాతూరి పాపి రెడ్డి, అరుణ, వెంకటయ్యతో పాటు రైతులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎంపీడీవో హత్యలో పాల్గొన్న మరో నలుగురు అరెస్ట్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణను హత్య చేసిన ఘటనలో ఇప్పటికి పది మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించిన పోలీసులు అలాగే మండలంలోని సదాశివపేట గ్రామంలో గతంలో చోటు చేసుకున్న హత్యను సైతం సుఫారీ గ్యాంగ్‌తో చేయించినట్లు ప్రధాన నిందితుడు గిరబోయిన అంజయ్య ఒప్పుకోవడంతో రెండవసారి గురువారం రి పోస్ట్ మార్టం చేయగా తాజాగా శుక్రవారం పరారీలో ఉన్నటువంటి దండుగుల తిరుపతి, దండుగుల రాజు, అరెస్ట్ చేసి రిమాండుకు తరలిస్తున్నట్లు ఏసిపి కొత్త దేవేందర్ రెడ్డి తెలిపారని సిఐ నాగబాబు అన్నారు. అలాగే గత సంవత్సరం గిరబోయిన అంజయ్య బావమరిది భార్య అయిన సుభద్రను సుపారీ ఇచ్చి చంపించగా అట్టి కేసులోని ఇద్దరు నేరస్తులు ఇన బుసునూరి రాజేష్, పల్లపు నవీన్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

పంచాయతీ సిబ్బందికి మద్దతుగా తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-బచ్చన్నపేట

పంచాయతీ సిబ్బందికి తీన్మార్ మల్లన్న జిల్లా అధ్యక్షులు తుప్పతీ శ్రీనివాస్ మద్దతుగా ప్రకటించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతు తెలిపి ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏ ప్రభుత్వ ఉద్యగికీ లేనట్టు 51 జీవో ప్రకారం మల్టీ పర్పస్ విధానం ద్వారా అన్ని రకాల పనులు చేయాలని నిబంధనలు పెట్టడంతో దాని వల్ల చాలా మంది కార్మికులు కరెంట్ షాక్‌తో మరణించడం జరిగిందన్నారు. డ్రైవింగ్ రాక ట్రాక్టర్ బోల్తాపడి చాలా మంది చనిపోయారని. కుటుంబాల్లో చీకటి నిండిందని, కరోనా వైరస్ కాలంలో ప్రాణాలుకు తెగించి ముందుండి తగిన సేవలు అందించారన్నారు. కనీస వేతనం అమలు చేయకుండా కుటుంబం పోషణ భారంగా మారడంతో పాటు నిత్యావసర ధరలు కూడా పెరగడం వలన చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయని, మురికి కాలువలు శుభ్రం చేయడంతో ఆరోగ్య ప్రయోజనాలు (భీమా) లేకా చాలా మంది అనారోగ్యంతో హాస్పిటల్లో ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి పోయారని ఇప్పటికైనా వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం అమలు చేయాలనీ కోరారు.

రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

రెవెన్యూ సమస్యలను సాధ్యమైనంత వరకు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ లోకల్ బాడీస్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వ ఉత్తర్వులు 59, ధరణి తదితర అంశాలపై రెవిన్యూ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉన్నతాధికారులతో కలిసి రెవిన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్‌లతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిఓ 59 క్రింద ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లను నిర్మించుకొని నోటీసులను ఇచ్చినవారు చెల్లింపులు చేయని పక్షంలో కట్టడాలను సత్వరమే తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.లక్షలోపు చెల్లింపులు చేయని వారు10మంది ఉన్నారని వారికి నోటీసులు ఇస్తూ ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రోత్సహిస్తూ 6లక్షల రూపాయలు కట్టిస్తామన్నారు.10 లక్షలు పైగా చెల్లింపులు చేయవలసిన 103 స్థలాల క్రమబద్ధీకరణకు 1924 లక్షల రూపాయలు చెల్లింపుకు వెంటనే చర్యలు తీసుకుంటున్నామని, చెల్లింపు చేయని పక్షంలో సదరు ఇంటి నిర్మాణాలను తక్షణం తొలగిస్తామన్నారు. ఎక్కువగా మహబూబాబాద్ డివిజన్‌లో ఉన్నందున సంబంధిత రెవిన్యూ అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు.ధరణి సమస్యలను వెంటనే పరిష్కారించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం రెవిన్యూ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ అనుమతులు పొందని ఇండ్ల నిర్మాణాలపై దృష్టి పెట్టాలని, 10 లక్షలు పైగా చెల్లింపులు చేసే స్థలాలకు క్రమబద్దీకరణ చేసుకొని నిర్మాణాలను తక్షణం తొలగింపుపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవిన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ కొమరయ్య, మహబూబాబాద్ మరిపెడ తహసిల్దార్లు ఇమ్మానియేల్, రాంప్రసాద్, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి వెంకటరమణ రెవెన్యూ విభాగం సెక్షన్ అధికారి పున్నం చందర్, డిటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

కలెక్టరేట్ ధర్నాని జయప్రదం చేయండి



నవతెలంగాణ-మహబూబాబాద్

గీత కార్మికుల తమ న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని జులై 10 సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో పెద్ద ఎత్తున గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. అనంతరం వెంకన్న మాట్లాడుతూ గత అక్టోబర్ మాసంలో యాదగిరిగుట్ట పట్టణంలో జరిగిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను పురస్కరించుకొని జరిపిన గీత కార్మికుల భారీ బహిరంగ సభ ప్రభావంతో మునుగోడు ఉప ఎన్నికల సమయంలో గౌడ ఆత్మీయ సమ్మేళనం పెట్టి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రాష్ట్రంలోని కల్లు గీత కార్మికులకు,గౌడ సోదరులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు జరుగుతున్న ధర్నాలో భాగంగా జులై 10 సోమవారం రోజున మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. సభ్యత్వం ఉన్న ప్రతి గీత కార్మికునికి మోటార్ బైకులు, రాష్ట్ర టాడి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఉచితంగాసేఫ్టీ మోకులు అందించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి కుల వత్తిదారులకు ప్రభుత్వం ఇస్తామన్నా లక్ష రూపాయల ఆర్థిక సహాయం గౌడ కులస్తులకు, కల్లుగీత కార్మికులకు వర్తింపచేయాలని, గీత కార్మికులందరికీ సాధరణ మరణాలకు కూడా ఐదు లక్షల రూపాయలు వచ్చే విధంగా గీతన్న బీమా పథకం ఇవ్వాలని, వృత్తిలో ప్రమాదవశత్తూ చెట్టుపై నుండి క్రింద పడి మృతి చెందిన పర్మెంటుగా యాలైన కార్మికులకు ఇస్తున్న ఎక్స్‌గ్రేసియా 10 లక్షల రూపాయలకు పెంచాలని, మెడికల్ బోర్డు నిబంధనలు తొలగించాలని.సొసైటీలకు 5 ఎకరాల భూమి కేటాయించి, కల్లుకు మార్కెట్, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు ప్రభుత్వం 5 వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించాలని అన్నారు. 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలని, జులై 10న మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు వేలాది మంది గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మహబూబాబాద్ టౌన్ కార్యదర్శి కన్వీనర్ మండ విక్రమ్ గౌడ్, గుమ్ముడూరు సొసైటీ అధ్యక్షులు చీకటి రమేష్, బొమ్మరి బిక్షం, సుదగాని రవి, వడ్లకొండ బోస్, ఇరగని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నాయకుల అరెస్టు ప్రజాస్వామ్యం

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

కాజీపేటలో వ్యాగన్ మానుఫ్యాక్చరింగ్ యూనిట్ శంకుస్థాపనకు ప్రధాని నరేంద్రమోడీ వస్తున్న సందర్భంగా సిపిఎం, ఇతర ప్రతిపక్ష నేతల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విమర్శించారు. శుక్రవారం రోజున పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సమావేశం ముగించుకొని కార్యాలయం నుండి బయటికి వచ్చిన సందర్భంగా పోలీసులు పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డితో పాటు పార్టీ జిల్లా నాయకులను అరెస్టు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు సిపిఎం నాయకులకు తోపులాట జరిగింది. సిపిఎంతో పాటు జనగామ పట్టణంలోని కాంగ్రెస్, సిపిఐ,ఎంఆర్పిఎస్ తదితర ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూఅక్రమంగా అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య దేశంలో సరైనది కాదని తెలిపారు.జూలై 8న వరంగల్‌లో ప్రధాని మోడీ పర్యటన ఉంటే ఈ రోజు (శుక్రవారం) అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు. వరంగల్‌కు ప్రధాని వస్తే అక్కడి ప్రతిపక్ష నాయకులను అరెస్టులు చేయడం సమంజసం, కానీ జనగామలోని ప్రతిపక్ష నాయకుల ఇండ్లపై, పార్టీ కార్యాలయాలకు పోలీసులు వచ్చి అక్రమ అరెస్టులు చేయడం మంచి పద్ధతి కాదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక విధానాల తీరును తీవ్రంగా ఖండించారు. కాజీపేటలో వ్యాగన్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటును ఇప్పటికైనా ప్రారంభించడాన్ని స్వాగతిస్తున్నామని, కానీ ఈ ప్రాంతంలోని వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాలంటే.. కోచ్‌ఫ్యాక్టరీతోనే సాధ్యమవుతుందని కోచ్‌ఫ్యాక్టరీ సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.కేవలం ఈ ప్రాంత ప్రజలను ఓట్ల కోసం మభ్యపెట్టేందుకు, ఓట్లు కొల్లగొట్టేందుకు మాత్రమే ప్రధాని మోడీ వస్తున్నారని, నిజంగా ఆయనకు చిత్తశుద్ధి ఉంటే కాజీపేటలో కోచ్‌ఫ్యాక్టరీ ఎందుకు ఏర్పాటు చేస్తలేరని విమర్శించారు. రాష్ట్ర విభజన చట్టంలో పొందరుపర్చిన కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అంశాన్ని పక్కనబెట్టి కేవలం వ్యాగన్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ శంకుస్థాపనకు ప్రధాని మోడీ రావడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేసినట్టేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. బయ్యారంలో ఉక్కుకర్మాగారం, ములుగులో గిరిజన యూనివర్సిటీలను ఏర్పాటు చేయకుండా బీజేపీ మోసం చేసిందని, ఇప్పుడు ఏ మొఖం పెట్టుకుమని ప్రధాని మోడీ వరంగల్‌కు వస్తున్నారని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణకు అన్యాయం చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ అక్రమ అరెస్టుల సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమన్న, జిల్లాకమిటీ సభ్యులు బూడిద గోపి, వివిధ ప్రజా సంఘాల నాయకులు దూసరి నాగరాజు, కె. లింగం, ఎ. సురేష్, వేంకటేష్, సిఎచ్. ఉపేందర్, పద్మ, కల్యాణి, రజిత తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యాక్రమాల్లో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ కోరం




నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని పలు కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య పర్యటించి పలు కార్యాక్రమాల్లో పాల్గొన్నారు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం మండల గ్రామ పంచాయతీ, ఉద్యోగుల జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ మద్దతు తెలియజేసారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో విధులు నిర్వర్తించే పైస్థాయి అధికారి నుంచి, కింది స్థాయి సిబ్బంది వరకు నిత్యం పారిశుద్ధ పనుల్లో నిమగ్నమై గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపేందుకు దోహదపడుతున్న సిబ్బంది న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించేవరకు కాంగ్రెస్ పార్టీ తరుపున పూర్తిసహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మహబాద్‌లోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న మండల కేంద్రానికి చెందిన సమ్మెట రాంచంద్రయ్య గౌడ్ నం పరామర్శించి, ప్రమాద వివరాలు అడిగి తెలుసుకుని, పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన తగిర అమత రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్ర పటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాసమల్ల నాగేశ్వరరావు, నంధగిరి భద్రయ్య పెద్దినేని వెంకటేశ్వర్లు, పగడాల శ్రీనివాస్, పూసంరమేష్, పోతుగంటి సుమన్,రావూరి సతీష్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మంగీలాల్ డిమాండ్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

గ్రామాల్లో క్షేత్రస్థాయిలో వివిధ రకాల పనులు చేస్తూ గ్రామాభివృద్ధికి, గ్రామ నిర్వహణకు కృషి చేస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు జాటోత్ మంగీలాల్, ప్రధాన కార్యదర్శి గంధసిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కేసముద్రం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో గ్రామపంచాయతీ కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని, శ్రమదోపిడీకి గురవుతున్నారన్నారు. జీపీ కార్మికులకు రూ.26వేల కనీస వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీపీ సిబ్బంది నియామకాల్లో మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో నెంబర్ 51ని రద్దు చేయాలని కోరారు. జీవోనెంబర్ 60ని అమలు చేసి ఎస్టీవో ద్వారా జీతాలు చెల్లించాలని ప్రతీ నెల ఒకటో తారీఖున చెల్లించాలని కోరారు. అర్హులైన కారోబార్లను, బిల్ కలెక్టర్లను పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను జీపీ ఉద్యోగులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలకు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుణగంటి రాజన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముల్క మురళి, సిపిఎం నాయకుడు చాగంటి కిషన్, సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ లు సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు దైద తిరుపతి, మైదం పవన్, గుగులోత్ బోజ్యా, సుంచు శ్రవణ్, దుర్గం వెంకన్న, ఎండీ.యాకూబ్, వెంకన్న అందె లక్ష్మి, సుగుణ, రమేష్, మండలంలోని గ్రామ పంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.



ఆయిల్ ఫామ్ పరిశ్రమ ఏర్పాటుతో యువతకు ఉపాధి

ఆయిల్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆయిల్ ఫామ్ పంట సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందని ఆయిల్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈనెల 14న తొర్రూరు మండలం గోపాలగిరిలో ఆయిల్ ఫామ్ పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో శుక్రవారం గ్రామ శివారులో పరిశ్రమకు కేటాయించిన భూమిని ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఆయిల్ ఫెడ్ ఉన్నతాధికారులు పరిశీలించారు. పరిశ్రమ ఏర్పాటు చేయనున్న స్థలంలో నిర్వహించే సభపై ప్రజా ప్రతినిధులు, అధికారులకు రాష్ట్ర చైర్మన్ పలు సూచనలు చేశారు.అంతకుముందు హరిపిరాలలోని ఫామ్ ఆయిల్ నర్సరీని ఆయిల్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ పరిశీలించారు.స్థానిక ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, ఆయిల్ ఫెడ్ ఎండీ సురేందర్ రెడ్డి, జీఎం సుధాకర్ రెడ్డిలతో కలిసి రామకష్ణారెడ్డి మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు తొర్రూరు మండలంలోని గోపాలగిరిలో రూ.175 కోట్లు వెచ్చించి 45 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నామన్నారు. పరిశ్రమ ఏర్పాటు వల్ల 5 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందన్నారు. రూ.75 లక్షలతో ప్రహరీ నిర్మిస్తున్నామని తెలిపారు. 2025 నాటికి పరిశ్రమను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈనెల 14న మండలంలోని గోపాలగిరిలో నిర్వహించే ఆయిల్ ఫామ్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు.తొర్రూరులో ఆయిల్ ఫెడ్‌కు రాష్ట్ర ప్రభుత్వం 84 ఎకరాలు కేటాయించిందని గుర్తు చేశారు. సాంప్రదాయ పంటలైన వరి, పత్తిల స్థానంలో ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తే లాభాలు గడించవచ్చని తెలిపారు. ఈ పంట సాగు చేస్తేప్రభుత్వం ఎకరానికి రూ. 30 వేల సబ్సిడీ ఇవ్వడంతో పాటు బ్యాంకుల ద్వారా నాలుగేళ్లకు గాను రూ. 1.20 లక్షల రుణాల్ని కూడా రైతులకు ప్రభుత్వం ఇప్పించనున్నదన్నారు. ఈ రుణాలను నాలుగేళ్ల వరకు రైతులు చెల్లించకుండా ఉండేందుకు బ్యాంకుల ద్వారా మారటోరియం విధిస్తారని తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా రూ. 70వేల కోట్ల విలు వైన పామాయిల్‌ను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామన్నారు.ఆయిల్ ఫామ్ మొక్కల కొరకు ఎకరానికి రూ.11,600, అంతర పంటల కోసం సంవత్సరానికి రూ.4200 (4 సంవత్సరాల వరకు) రాయితీ అందించబడుతుందన్నారు. బిందు సేద్యానికి ఎకరానికి రూ. 20,317 వేలు రాయితీ కింద ప్రభుత్వం అందిస్తున్నారు. రైతులు ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆయిల్ ఫెడ్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, ఆర్‌బీ ఎస్ మండల కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి,ఆయిల్ ఫెడ్ అసిస్టెంట్ డైరెక్టర్ సోమేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ నాగేంద్రప్రసాద్, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, ఆయిల్ఫెడ్ జిల్లా ఇన్చార్జ్ సీహెచ్ రాములు, డివిజన్ ఉద్యాన శాఖ అధికారి రాకేష్, ఆయిల్ ఫామ్ నర్సరీ కాంట్రాక్టర్ రావుల నరసింహారెడ్డి,గోపాలగిరి సర్పంచ్ ధర్మారపు శ్రీనివాసరావు, స్థానికులు రాఘవరెడ్డి,ఎర్ర సంపత్, నలమాస ప్రమోద్, కొమురయ్య పాల్గొన్నారు.

గిరిజనులు, గిరిజనేతర పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి : గునిగంటి రాజన్న



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ ఆఫీసులో మారుతినేని పాపారావు అధ్యక్షతన జరిగిన సీపీఎం కేసముద్రం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గునిగంటి రాజన్న మాట్లాడుతూ పోడు భూమిని సాగు చేసుకుని జీవిస్తున్న గిరిజనులు, గిరిజనేతర నిరుపేదల అందరికీ పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా పోడు భూమిని సాగు చేసుకుని దానిపైనే జీవిస్తున్న గిరిజనేతర నిరుపేదలు ఎటువంటి హక్కు పత్రాలు లేక అనేక ఇబ్బందులకు గురి అవుతూ జీవిస్తున్న పరిస్థితి కడు దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి మాటల ప్రభుత్వంగా కాకుండా చేతల ప్రభుత్వంగా వ్యవహరించాలని అన్నారు. ఈనెల11న మంగళవారం కేసముద్రం మండల తహసిల్దార్ కార్యాలయం ముందర ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పట్టాలు రాని గిరిజనులు, గిరిజనేతర బీదలు పెద్ద ఎత్తున హాజరై ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మోడం వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్, కావటి నరసయ్య, గొడిశాల వెంకన్న, జల్లే జయరాజ్ సావిత్ర తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ లేని జీవితాన్ని ఊహించలేము



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి రావుల వరప్రసాద్ అన్నారు. మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో విద్యార్థులకు శుక్రవారం జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో "విద్యార్థులు-శాస్త్రీయ అవగాహన"లి అనే అంశంపై సెమినార్ మండల కమిటీ అధ్యక్షులు చిర్రా యాకాంతం గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన వరప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ మన దైనందిన జీవితంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు.రోజువారి జీవితంలో సైన్స్ ప్రాముఖ్యత, దాని ఉపయోగాలను విద్యార్థులలో వ్యాప్తి చేయడం కోసం జెవివి ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు తడకమల్ల బ్రహ్మం, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్, జిల్లా కోశాధికారి సాహితీ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బండారు నరేందర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు బొల్లోజు ఉషశ్రీ, చెరుకు హర్షిని, ఉల్లి వర్షిని, నాజియా, రాజబోయిన అక్షయలు సైన్స్ పై ప్రసంగించగా రాష్ట్ర కోశాధికారి రావుల వరప్రసాద్ విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు.

ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుదాం

ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ



నవతెలంగాణ-బచ్చన్నపేట

గత 29 ఏళ్లగా అనేక సామాజిక మానవతా ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందని ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ అన్నారు. శుక్రవారం ఎంఆర్‌పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో జరిగిన ఆవిర్భావం,మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకల్లో పైస రాజశేఖర్ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ జెండాను యంఆర్‌పిఎస్ మండల ఇంచార్జి అల్వాల్ అనిల్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సమావేశంలో పైస రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ సమాజంలో నెలకొని ఉన్న సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలను రూపుమాపి సాంఘిక సమానత్వం సాధించడమే ఎంఆర్‌పీఎస్ ఉద్యమ గమ్యమని, సమాజహితం కోసం పునరంకితం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ పాకాల కుమారస్వామి మాదిగ, నల్ల అంజయ్య మాదిగ, ఎంఎస్‌పి మండల కో ఇన్చార్జ్ అల్వాల రాజు, మాదిగ కర్రె శ్రీనివాస్ మాదిగ, విహెచ్‌పిఎస్ బాధ్యులు అల్వాల స్వామి మాదిగ, చిల్లాపురం శ్రీకాంత్ మాదిగ గంధ మల్ల మల్లేష్ మాదిగ అల్వాల ఇస్తారి,రాగిశెట్టి అబ్బాసాయిలు, అల్వాల అజయ్, బవాండ్లపల్లి తరుణ్, కర్రె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం



నవతెలంగాణ-బచ్చన్నపేట

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట రెడ్డి అన్నారు. శుక్రవారంం ఆయన మాట్లాడుతూ మోడీ పర్యటన నేపథ్యంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ నాయకులైన కాంగ్రెస్ కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగం బుచ్చిరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్‌లను ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని అటు కేంద్రంలో రాష్ట్రంలో పరిస్థితులను గమనిస్తూ ఉంటే పూర్తిగా ఇద్దరు కుమ్మక్కై లోపాయకారి ఒప్పందంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని అనగదొక్కే విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడానికి పూనుకున్నారన్నారు. ఇది పూర్తిగా అప్రజాస్వామికం 1200 వందల మంది తెలంగాణ గురించి ఆత్మ బలిదానం మర్చిపోయి మీకు మనసుఎలా ఒప్పింది కేసీఆర్,మోడీ ముందుగా తెలంగాణ వ్యతిరేకి ఆ తర్వాత తెలంగాణ ప్రజానీకానికి వ్యతిరేకి ఆయన మాట్లాడేది పచ్చి అబద్ధాలు ఆయనకు చిత్తశుద్ధి ఉంటే వరంగల్‌కి ఇస్తామన్న గిరిజన యూనివర్సిటీ, రైల్వే కోచ్ ఏమైంది, మామునూరు ఎయిర్ పోర్ట్ సంగతి ఏమైంది ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు.

రాహుల్ గాంధీపై కక్ష సాధింపు ధోరణి తగదు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్రప్రభుత్వం కక్ష సాధింపు ధోరణికి పాల్పడటం హేయమైన చర్య అని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఆ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న టిపిసిసి సభ్యులు గుగులోతు దస్రూనాయక్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంటు అభ్యర్థిత్వంపై అనర్హత వేటు కేసులో గుజరాత్ హైకోర్టు విచారణకు కూడా తీసుకోకపోవడం అన్నారు. భారత్ జోడో యాత్రతో యావత్ భారత దేశాన్ని ఏకం చేసే దిశలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని దేశప్రజలు కోరుకుంటున్న మాట వాస్తవమన్నారు.బిజెపి సారధ్యంలోని కేంద్రప్రభుత్వం అన్ని రంగాల్లో తిరోగమనం చెందడం దేశ ప్రజలు గమనిస్తున్నారని స్పష్టం చేశారు.స్వయంప్రతిపత్తి కలిగిన న్యాయవ్యవస్థను, గౌరవ కోర్టులను కూడా కేంద్రప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు చిరగాని సారయ్య, గోపాల వెంకట్ రెడ్డి, కీర్తి సురేందర్, కత్తెరశాల శ్రీను, ఎంపిటిసి బాలు నాయక్, బాధావత్ శంకర్, చిదురాల వసంతరావు, బానోత్ చిన్న వెంకన్న, చిట్ల సంపత్, రాంబాబు, తాజుద్దీన్, తరాల సుధాకర్,బోడ విక్కీ నాయక్, పోకల శ్రీను, అల్లం గణేష్, షేక్ ముజ్జు, రఫీ ఖాన్, బాధావత్ సుమన్, పొడేటి దినేష్, చిలుకూరి రాజు, కొండె సురేష్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



సికల్ సెల్ వ్యాధి ప్రాణాంతకం : వైద్యుడు నిఖిల్ కుమార్



నవతెలంగాణ-మంగపేట

సికిల్ సెల్ వ్యాధికి తొలి దశలోనే చికిత్స చేయకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదముందని బ్రహ్మణపల్లి వైద్యాధికారి కారం నిఖిల్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆసుపత్రి పరిధిలోని వాగొడ్డుగూడెం, కన్నాయిగూడెం గిరిజన మండల పరిషత్ పాఠశాలల్లో సికిల్ సెల్(కొడవలి కణం) వ్యాధి నిర్ధారణ కొరకు విద్యార్థుల నుండి రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు.ఎర్రరక్త కణాలలో జన్యు మార్పిడి వల్ల అవి కొడవలి ఆకారంలోకి మారి శక్తి కోల్పోయి బల హీనపడతాయన్నారు.దీంతో రక్తహీనత ఏర్పడి సికిల్ సెల్ (కొడవలికణం) వ్యాధి బారిన పడతారన్నారు. ఈ వ్యదిని తొలి దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే ప్రాణాపాయస్థితి నుండి కాపడవచ్చని నిఖిల్ కుమార్ తెలిపారు. ఫ్రైడే డ్రై డే నిర్వహించి ప్రజలకు వ్యక్తిగత శుభ్రత పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వర్షాకాలం సీజన్‌లో నీటి నిల్వలు ఉండకుండా దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్త పడలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా అధ్యక్ష పదవి ఉద్యమకారులకే ఇవ్వాలి

నవతెలంగాణ-తాడ్వాయి

బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కీర్తిశేషులు కుసుమ జగదీశ్ అకాల మరణంతో ఖాళీ అయిన జిల్లా అధ్యక్ష పదవిని, మళ్ళీ ఉద్యమకారులకే ఇవ్వాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ పత్తి గోపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ సారి ములుగు నియోజకవర్గంలో గులాబీ జండా ఎగరాలంటే నిరంతరం, ఎల్లప్పుడు ప్రజల్లో ఉండి, కష్టపడే తత్వం ఉండే నాయకునికి ఇవ్వాలన్నారు. ఇది ఉద్యమకారులకు అయితే సాధ్యమని అభివర్ణించారు. ఉద్యమకారులు తెలంగాణ రాక ముందు నుండి ప్రజల్లో ఉండి కొట్లాడారు కనుక ప్రజలలో ఉండే నాయకుడు ఉద్యమకారులు కాబట్టి జిల్లా అధ్యక్ష పదవిని కూడా ఈసారి ఉద్యమకారునికి ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈమధ్య పార్టీలో కొంత అసంతృప్తి, కార్యకర్తలలో అసహనం పెరిగిందని అందర్నీ కలుపుకుపోయే నాయకత్వం అవసరమని, కార్యకర్తలను అక్కున చేర్చుకొని వారిని ఎల్లవేళలా కాపాడుకునే పద్ధతిలో ఉండే నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలని అధిష్టానంను కోరారు.పార్టీకి, ప్రభుత్వానికి వారధిలా ప్రజల బాగోగులు పట్టించుకునే వారికే పదవి ఇస్తే పార్టీ అభివద్ధి పథంలో వెళ్తుందని తెలిపారు.

మండలం ఏర్పాటు ఘనత శివాజీ దే



నవతెలంగాణ-గోవిందరావుపేట

కీర్తిశేషులు వీరపనేని శివాజీ మూడవ వర్ధంతి గోవిందరావుపేట మండలం ఏర్పాటు ఘనత వీరపనేని శివాజీ దేనని జెడ్పిటిసి తుమ్మల హరిబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వీరపనేని శివాజీ మూడవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి తుమ్మల హరిబాబు హాజరై శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం హరిబాబు మాట్లాడుతూ నేడు గోవిందరావుపేట మండలంగా సగర్వంగా చెప్పుకుంటున్న మనం ఈ మండలం ఏర్పాటు శివాజీ కృషి వల్లే ఏర్పడిందని గర్వంగా చెప్పుకుంటున్నామని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు అత్యంత సన్నిహితుడు స్నేహితుడు వీరపనేని శివాజీ మండలానికి చేసిన సేవలు ఎనలేని వని కొనియాడారు. అప్పటి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుని ఒప్పించి గ్రామంలో 400 ఇళ్ళను కట్టించి ఇచ్చిన ఘనుడని అన్నారు. ప్రతి సంవత్సరం ఎంతోమంది పేద ప్రజలకు శీతాకాలంలో దుప్పట్లు కంబల్లు చెద్దర్లు బట్టలు శివాజీ స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు పంపిణీ చేసేవారని అన్నారు. అనంతరం అన్నదానం, ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు స్టాఫ్‌కి ప్రభుత్వ బాలికల వసతి గృహంలోని విద్యార్థినులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో,సూరపనేని నాగేశ్వర్ రావు, వీరపనేనీ పణి కుమార్, ప్రసాద్ రావు, పాలడుగు వెంకట కృష్ణ, తలశిల వెంకటేశ్వర్ రావు, ముప్వ రామారావు, గ్రామ పంచాయితీ సిబ్బంది, జోగా నాయక్, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ, ఆర్థిక సహాయం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పలువురు మృతుల కుటుంబాలను జెడ్పిటిసి తుమ్మల హరిబాబు శుక్రవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మండల కేంద్రానికి చెందిన కాగితాల సుదర్శన్ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం పసర గ్రామానికి చెందిన కందికట్ల వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా పరామర్శించి వారి కుటుంబానికి నాలుగు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమాలలో ఆయన వెంట కో అప్షన్ సభ్యులు బాబర్, నాయకులు బొల్లం శివ, తుమ్మల శివ, మునిగల వెంకన్న, కిర్తి రవి, జన్ను కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామఅధ్యక్షుడికి లక్ష రూపాయల ఎల్ఓసి



నవతెలంగాణ-గోవిందరావుపేట

నోట్ యాడ్ న్యూస్

అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ పార్టీ చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు నాం పూర్ణచందర్‌కు రాష్ట్ర ప్రభుత్వం నుండి లక్ష రూపాయల ఎల్ఓసి వై సతీష్ రెడ్డి అందించినట్లు తెలిపారు. శుక్రవారం పూర్ణచందర్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పూర్ణచందర్ కిడ్నీ సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.కిడ్నీ సర్జరీ చేయాలని డాక్టర్లు సూచించడంతో పూర్ణచందర్ సోదరుడు సతీష్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి ప్రభుత్వం ద్వారా లక్ష రూపాయల చెక్కును అందించినట్లు తెలిపారు. పూర్ణచందర్ ఆరోగ్యానికి ఎంత ఖర్చయినా తాను అండగా ఉంటానని ప్రభుత్వం తరపున సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని సతీష్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. పూర్ణచందర్ త్వరగా ఆరోగ్యం కోలుకొని పూర్వం మాదిరిగా పార్టీలో చురుకైన పాత్ర పోషించాలని ఆశిస్తున్నట్లు సతీష్ రెడ్డి అన్నారు. సతీష్ రెడ్డి స్పందించిన తీరు ప్రభుత్వం ద్వారా అందించిన సహాయం మరచిపోలేమని పూర్ణచంద్ర కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

హర్షం వ్యక్తం చేసిన ఆదివాసీ సంఘాలు

నవతెలంగాణ-ములుగు

నూతనంగా ఏర్పాటు చేసిన ములుగు జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేసిన సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని పెసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో అత్యధికంగా నివసిస్తున్న ఆదివాసీలకు వైద్య విద్య అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలిస్తే పిట్టల్లా మరణించే వారని, స్వరాష్ట్రం సాధించుకున్నాక మరణాల రేటు తగ్గిందన్నారు. మెడికల్ కళాశాల ప్రకటించడంతో ఆడివాసీలే కాకుండా దళితులు, బడుగు బలహీన వర్గాలు, ముస్లీమ్ మైనారిటీలు, పేద విద్యార్థులకు వైద్య, విద్య శులభం అయ్యే అవకాశం ఉందన్నారునేడు స్వరాష్ట్రంలో జిల్లా కొక మెడికల్ కళాశాలతో పాటు 100 పడకల దవాఖానను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఆదివాసీ సంఘాలు, ఆదివాసీ సర్పంచులు, సమ్మక్క-సారలమ్మ పూజారులు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జెడ్పీటీసీ పాయం రమణ మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆదివాసీల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ మేడారం జాతర పూజరుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ఆదివాసీ సర్పంచ్‌ల ఫోరం తాడ్వాయి మండల అధ్యక్షురాలు గడ్డం అరుణ, సర్పంచులు చిడం బాబురావు, పూజారి ఆదిలక్ష్మి, కుంజ గంగ, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పొడెం బాబు శోభన్ పాల్గొన్నారు.

బీఎస్పీ ములుగు జిల్లా ఇన్చార్జిగా పసులది ముఖేష్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలానికి చెందిన పసులది ముఖేష్‌ను బీఎస్పీ పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జిగా బి ఎస్పి అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖేష్ మాట్లాడుతూ చల్వాయి గ్రామం, గోవిందరావుపేట మండల వాస్తవ్యుడనైనా నేను బహుజన్ సమాజ్ పార్టీ మండల కన్వీనర్‌గా మొదలైన నా ప్రయాణం ములుగు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా, అసెంబ్లీ ఉపాధ్యక్షుడిగా, అసెంబ్లీ అధ్యక్షుడిగా, అసెంబ్లీ ఇన్చార్జిగా, అనేక స్థాయిలలో 'నా' ఆర్థిక, కుటుంబ,సమస్యలను సైతం ఓర్చుకుంటు, బహుజన సమాజ్ పార్టీ నిర్మాణానికి, అర్నిశలు కృషిచేసి పార్టీని బలోపేతం చేస్తూ, పార్టీని ముందుకు నడిపిన నాయకత్వాన్ని, పని విధానాన్ని గుర్తించిన, డాక్టర్ ప్రవీణ్ కుమార్, ములుగు జిల్లా ఇన్చార్జిగా నన్ను ఎంపిక చేసినందుకు ప్రవీణ్ కుమార్‌కి, నాకు అన్ని విధాలుగా సహకరించిన రాష్ట్ర నాయకులు బొట్ల కార్తిక్‌కి ములుగు జిల్లా, అసెంబ్లీ, నాయకులకు, కృతజ్ఞతలు, తెలిపారు. నాకు ఇచ్చిన ఈ బాధ్యతను (పదవిని) సక్రమంగా నిర్వహిస్తూ, బహుజన రాజ్య స్థాపన కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.

ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా ప్రభుత్వం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.కిరణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామంలో ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు గూగులోత్ రమేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలనీ ప్రైవేట్ విద్యా సంస్థలలో ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తూ విద్యార్థులకు చదువుని అమ్ముకుంటూ వారికి చదువుదూరం అయ్యేలా కార్పొరేట్ శక్తులు వ్యవహరిస్తున్నారన్నారు. విద్యార్థులు చదువుకోలేకపోతున్నారని ప్రవేట్ పాఠశాలలో, కళాశాలలో ఇష్టం వచ్చిన రీతిలో ఫీజుల దోపిడీ చేస్తున్నారని ట్యూషన్ ఫీజులు పేరిట వేలాదిరూపాయలు దండుకుంటున్నారని దీని నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులు అధిక ఫీజులు వసూలు చేస్తుంటే ప్రభుత్వ అధికార యంత్రాంగం పట్టించుకోకుండా కార్పొరేట్ వ్యక్తులకు కొమ్ము కాస్తూ ప్రభుత్వ విద్యను నీరుగారుస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొందని ఇకనైనా ప్రభుత్వాధికారులు స్పందించి ఫీజులు కోసం నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే జిల్లాలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టిఎల్ రవి, జిల్లా నాయకులు ముషారఫ్, సిదు, జీవన్, గణేష్, పానీ, రాకేష్ , పవన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

జీఓ 59 క్రింద లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయాలి - ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్

నవతెలంగాణ-ములుగు



భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, తహసిల్దార్‌లతో వీడియో సమావేశం నిర్వహించి జీఓ 58, 59, 76, 118 క్రింద భూ క్రమబద్ధీకరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్ పై సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ యస్.క్రిష్ణ ఆదిత్య ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ జీఓ 59 క్రింద గతంలో వచ్చిన దరఖాస్తులలో 10 లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన 1458 దరఖాస్తుదారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపు చేయని పక్షంలో భవన నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభించాలని ఆయన సూచించారు. జీఓ 59 క్రింద లక్ష లోపు చెల్లించాల్సిన 3689 దరఖాస్తుదారులకు సైతం నోటీసు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం చాలా తక్కువ ధరకు భూ క్రమబద్ధీకరణ చేస్తున్నప్పటికీ అలసత్వం వహించడం సరికాదని, లబ్ధిదారులు ముందుకు వచ్చి చెల్లింపులు ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. జీఓ 58 క్రింద గతంలో 20 వేల 668 మంది లబ్ధిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని, వాటిలో 561 పట్టాల పంపిణీ ఇంకా పెండింగ్ ఉందని దీనిని రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆయన సంబంధిత కలెక్టర్లకు సూచించారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫ్ తేదీని 2 జూన్ 2020కు పొడిగిస్తూ జీఓ 58, 59, 76 కింద ప్రభుత్వం మరో మారు దరఖాస్తులను స్వీకరించిందని, జీఓ 58 కింద 1,20,357 జీఓ 59 కింద 57,661, జీఓ 76 కింద 11, 810 దరఖాస్తులు వచ్చాయని, వీటిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెలరోజుల వ్యవధిలో క్షేత్రస్థాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. జీఓ 118 కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులు 15రోజుల్లో పూర్తి చేయాలన్నారు.ధరణి కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్‌లకు ఆయన సూచించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ధరణిలో కొత్తగా ఐదు మాడ్యూల్స్ అందుబాటులోకి తెచ్చామని, ధరణి సేవలను విస్తృతం చేయడంతో పాటు చిన్న చిన్న లోపాలను సవరించడం జరుగుతుందని తెలిపారు. ఆర్ఎస్ఆర్ వ్యురిఫికేషన్ కోసం ముందస్తుగా 5 ఎకరాల పై ఉన్న 12,546 కేసులను మండలాల వారిగా గుర్తించి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మిస్సింగ్ సర్వే నెంబర్లు, విస్తీర్ణ సవరణ దరఖాస్తులలో ఆర్ఎస్ఆర్ విస్తీర్ణం, ప్రస్తుతం ఉన్న సర్వే నెంబర్‌లు పరిశీలించి పరిష్కరించాలని ఆయన తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య భూ సంబంధిత అంశాల పై సంబంధిత అధికారులతో చర్చించారు.ధరణి పెండింగ్ దరఖాస్తులను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని, పెండింగ్ మ్యూటేషన్‌లు, నాలా కేసులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో కె. రమాదేవి, తహశీల్దార్ ఎం. సత్య నారాయణ స్వామి పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ పై వేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

అన్యాయాన్ని, అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా..? - రాహుల్ గాంధీ పై ఈరోజున వచ్చిన తీర్పు అప్రజాస్వామికం

కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల

నవతెలంగాణ-ములుగు



రాహుల్ గాంధీ పై వేసిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై ములుగు మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు పెట్టి, రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వడాన్ని నిరసనగా శుక్రవారం జాతీయ రహదారిపై ధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై అక్రమ తీర్పు ఇవ్వడం అప్రజాస్వామికం అని, కావాలనే బీజేపీ పార్టీ కక్ష్య సాధింపు చర్యలు చేస్తున్నాయని, వెంటనే రాహుల్ పై అక్రమ కేసులు ఎత్తివేయాలని అన్నారు. రాహుల్ గాంధీ పై కావాలని అక్రమ కేసులు బనాయించి, పార్లమెంట్ అనర్హత వేటు వేసి బీజేపీ పార్టీ కక్ష్య సాధింపు చర్యలు చేపడుతున్నారన్నారు. నేడు రాహుల్ గాంధీ పై వేసిన అక్రమ కేసులో రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వడం అప్రజాస్వామికమన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజల కష్ట, సుఖాలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ పునర్వైభవానికి అడుగులు వేస్తున్న రాహుల్‌ని చూసి బీజేపీ పార్టీ ఓర్వలేక కావాలని పరువునష్టం దావా కేసు వేయించి, పార్లమెంట్ అనర్హత వేటు వేయించడం రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు. అలాగే రాహుల్ అంబానీ, అదానిల అక్రమ ఆస్తుల గురించి పార్లమెంటులో ప్రశ్నించినందుకే కావాలని ప్రధాని మోడీ అనర్హత వేటు వేసి, రాహుల్ ఉంటున్న ఇంటిని కూడా ఖాళీ చేయించారన్నారు. నిజంగా బీజేపీ పార్టీకి చిత్తశుద్ధి కనుక ఉంటే రాహుల్ గాంధీ పై వేసిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని, అనర్హత వేటు రద్దు చేయాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల్ల భరత్ కుమార్, ఆకుతోట చంద్రమౌళి, గోవిందరావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి-అనిల్ యాదవ్, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షకీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగరాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఆలోత్ దేవ్ సింగ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శంకరయ్య, మైనారిటీ జిల్లా నాయకులు శర్ఫుద్దీన్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ జక్కుల రేవంత్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధికార ప్రతినిధి అంగోత్ వంశీకష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ బోయిని రాజు, మండల ఉపాధ్యక్షులు హర్షం రఘు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చక్రపు రాజు, సర్పంచ్ భద్రయ్య ఎస్.సి.సెల్ జిల్లా నాయకులు బొడ రఘు, నాయకులు వోరుగంటి కృష్ణ, సతీష్, అనిల్, రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి





నవతెలంగాణ-ములుగు

గ్రామ పంచాయితీ సిబ్బందికి వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పంచాయితీ సిబ్బంది రాష్ట్ర వ్యాప్త అఖిలపక్ష సమ్మెకు పిలుపునివ్వగా అట్టి సమ్మెకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్‌లు శుక్రవారం సంఘీభావం తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ పంచాయితీ కార్యదర్శులుగా ప్రకటించి శాశ్వత పరిష్కారం చూపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యోగ భీమా కల్పించాలని, ఉద్యోగంలో మరణించిన కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు.శ్రమకు గౌరవం లేని పని చేస్తున్న పారిశుధ్య కార్మిక సిబ్బందికి గౌరవ వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు.గ్రామ పంచాయితీ సిబ్బందికి తక్షణమే వారి డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.సమ్మెకు కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి ఆధ్వర్యంలో సంఘీభావం తెలుపడానికి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, ములుగు మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల్ల భరత్ కుమార్, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షకీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగరాజు, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు ఆలోత్ దేవ్ సింగ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శంకరయ్య, మైనారిటీ జిల్లా నాయకులు శర్ఫుద్దిన్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ జక్కుల రేవంత్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధికార ప్రతినిధి అంగోత్ వంశీకృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ బోయిని రాజు, మండల ఉపాధ్యక్షులు అర్షం రఘు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చక్రపు రాజు, సర్పంచ్ భద్రయ్య, ఎస్.సి.సెల్ జిల్లా నాయకులు బోడ రఘు, నాయకులు వోరుగంటి కృష్ణ, సతీష్, అనిల్, రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

మంగపేట : జీపీ కార్మికులు చేట్టిన సిబ్బంది ఉద్యోగు నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ శుక్రవారం మద్దతు తెలిపింది. పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సమ్మెలో కూర్చున్న కార్మికులకు తమ సంపూర్ణ మద్దతు తెలిపి వారితో కలిసి బైఠాయించి సంఘీభావం ప్రకటించారు.ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి అర్హులైన కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించి అర్హులైన సిబ్బందికి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు అనంతరం 17 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. మండల పార్టీ కార్యదర్శి ఎంపెల్లి సమ్మయ్య, మండల యూత్ అధ్యక్షుడు మురుకుంట్ల నరేందర్, పార్టీ నాయకులు ఎర్రంగాని సురేష్, మైప లాలయ్య, గ్రామపంచాయతీ ఉద్యోగులు చీకుర్తి కొంరెల్లి, బొడ ఆదినారాయణ, మద్దెల లక్ష్మయ్య, మహేష్, వెంకటేశ్వర్లు, రామదాసు, శ్రీను, రవిరాజు, మజీదాన్, నిఖిత తదితరులు పాల్గొన్నారు.

మోడీ రాకను ప్రజలు పూర్తిగా వ్యతిరేకించాలి

తుమ్మల వెంకటరెడ్డి సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర విభజన హామీలను అమలు చేయని ప్రధానమంత్రి మోడీ వరంగల్ రాకను ప్రజలు పూర్తిగా వ్యతిరేకించాలని సిపిఐ (ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పసర సిపిఐ (ఎం) పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ ఏర్పడి 8 సంవత్సరాలు పూర్తయిన రాష్ట్రంలో విభజన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయని ప్రధాని ఈనెల 8న వరంగల్‌కు వస్తున్నారని మోడీ రాకను వ్యతిరేకిస్తూ రాష్ట్రానికి రావలసిన ప్రధానమైన విభజన హామీలు ఒక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీకి 576 ఎకరాలు సేకరించి కేంద్ర ప్రభుత్వాన్ని పంపిస్తే కిషన్ రెడ్డి మాకు భూమి ఇవ్వలేదని పేర్కొనడం దుర్మార్గమని పేర్కొన్నారు. వెంటనే గిరిజన యూనివర్సిటీ పై మోడీ ప్రకటన చేయాలని అంతే కాకుండా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రకటన చేయాలని కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధాలు దెబ్బతింటున్నాయని రాష్ట్రాలపై గవర్నర్ల జోక్యం పెరిగిందని ఇది రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన పార్లమెంటరీ వ్యవస్థని అపహాస్యం చేయడమేనని పేర్కొన్నారు. మోడీ రాకను వ్యతిరేకిస్తూ విభజన మీద అమలు చేయాలని రేపు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొదిల్లా చిట్టిబాబు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్ ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిపిఎం పార్టీ నాయకులు అంబాల పోశాలు, క్యాతం సూర్యనారాయణ, సోమ మల్లారెడ్డి, బొచ్చు సంజీవ, గణేష్, రాజేశ్వరి, కవిత, రజిత, అశోక్ రాంబాబు, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



అవినీతికి పాల్పడిన శ్రీలతను సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ-నర్మెట్ట

అవినీతికి పాల్పడిన ఆదర్శ వివో సిఏ శ్రీలతను సస్పెండ్ చేయాలని మచ్చు పహాడ్ గ్రామ యువజన సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మచ్చు పహాడ్ గ్రామ సర్పంచ్ శివ రాజు, ఏపీఎం నాగేశ్వర్ రావుకు వినతి పత్రం అందజేశారు. యువజన సంఘం నాయకులూ మాట్లడుతూ గ్రామంలో మహిళా సంఘాల గ్రూపులో 6 లక్షల రూపాయలు, బ్యాంక్ మేనేజర్ కలసి అవినీతికి పాల్పడిన వరి పై చర్యలు తీసుకోవాలన్నారు. ఒక సంఘంలో బ్యాంక్ రుణాలు మంజూరు. అయిన డబ్బుల 50 వేల రూపాయలు పైగా ఆపుకొని సంఘాల సభ్యులు పంచుతుంది. నెలల వారిగా సంఘాల డబ్బుల రికవరీ చేసినా అమౌంట్ బ్యాంక్‌లో డిపాజిట్ చేయడం లేదు. సంఘాలు పొదుపు చేసినా అమౌంట్‌ను సంఘం సంఘం సభ్యులకు తెలువ కుండ బ్యాంక్ నుంచి తీసుకొని వాడుకుంటుందని ఆరోపిస్తున్నారు. వెంటనే ఉన్నత అధికారులు సిఏ శ్రీలత పై చర్యలు తీసుకోని చేసిన అవినీతి రికవరీ చేసి ఆమెను తొలగించి మహిళా సంఘాలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడల రమేష్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుండెటి చందర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అంబేద్కర్, యువజన సంఘం నాయకులూ గొల్లపల్లి రాజశేఖర్, గుండేటి రాజశేఖర్, నగపురి రాజు,వేల్పుల శ్రీకాంత్, లింగాల ప్రశాంత్, రాజ్ కుమార్, సతీష్, నగేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం నూతన ఎస్ఐగా ఉపేందర్



నవతెలంగాణ-బయ్యారం

మండల నూతన ఎస్ఐగా ఉపేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో ఎస్ఐల బదిలీలో భాగంగా గతంలో పని చేస్తున్న ఎస్ఐ రమాదేవి బదిలీ రీత్యా సీరోలు వెళ్లగా, గంగారం ఎస్ఐగా పని చేస్తున్న ఉపేందర్ బయ్యారం మండల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు.

తొర్రూరు ఎక్సైజ్ సీఐగా భాస్కరరావు



నవతెలంగాణ-తొర్రూరు

ఎక్సైజ్‌సీఐగా డి.భాస్కరరావు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కరీంనగర్ జిల్లా జగిత్యాల ఎస్సైగా పనిచేస్తున్న భాస్కరరావు ప్రమోషన్ పై సీఐగా తొర్రూరుకు వచ్చారు. అదిలాబాద్‌కు చెందిన తొర్రూరు ఇంచార్జ్ సిఐ అశోక్ నుండి భాస్కరరావు బాధ్యతలు తీసుకున్నారు.

మోడీ పర్యటనను వ్యతిరేకించండి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్



నవతెలంగాణ-ములుగు

కేంద్రంలో అధికారంలోకి రావడం కోసం ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక పూర్తిగా ప్రజావ్యతిరేక పరిపాలన చేస్తున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన ప్రజలంతా వ్యతిరేకించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ములుగు జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి రావడానికి బిజెపి పార్టీ ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చింది కానీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేయలేకపోయాడని అన్నారు. ప్రపంచ దేశాలలో దాచుకున్న నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి పేద వాడి అకౌంట్లో 10 లక్షలు జమ చేస్తానని ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర వస్తువుల ధరలను తగ్గిస్తానని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఏ ఒక్క వాగ్దానం అమలు చేయాలేదన్నారు. అదేవిధంగా వరంగల్ జిల్లాలో దక్షిణ మధ్య రైల్వే ప్రాంతానికి చెందిన కాజీపేట రైల్వే స్టేషన్‌లో రైల్వే కోచ్ వ్యాగన్ ఏర్పాటు చేస్తానని, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని, ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని, మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తామని, ఐఐటీలు ఏర్పాటు చేస్తామని, మైనింగ్ యూనివర్సిటీ ఎర్పాటు తదితర అనేక వాగ్దానాలు ఇచ్చిన మోడీ వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందాడని అన్నారు. అంతేకాకుండా పేద మధ్యతరగతి ప్రజలు వాడుతున్న పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలు నిరంతరం పెంచుతున్నారని అదేవిధంగా దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కారు చౌకగా కార్పొరేట్ పెట్టుబడిదారులకు అమ్మి వేస్తున్నాడన్నారు. ఈ విధంగా ప్రజావ్యతిరేక పరిపాలన చేస్తున్న మోడీ పర్యటనకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయాలన్నారు. తెలంగాణ విభజన చట్టంలోని హామీలను అమలు చెయ్యకుండా తెలంగాణలో వరంగల్‌లో పర్యటించే నైతిక హక్కు లేదన్నారు.రాజకీయంగా లబ్ధి పొందడం కోసం ప్రజల పై మోయలేని బారాలు మోపడం కోసం ఉన్న ఉద్యోగాలు ఊడకొట్టడం కోసం మళ్లీ ప్రజలకు కల్లబొల్లి వాగ్దానాలు చెప్పి మోసం చేయడం కోసం అధికారంలోకి రావడం కోసమే ఈ పర్యటన చేస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అన్ని నేరవేర్చాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆదోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గఫూర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కలువల రవీందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి, డివైఎఫ్ఐ నాయకులు సునీల్, అర్జున్, నరేష్, రామ్ తేజ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

10 నుంచి 15 వరకు గ్రంథాలయ వారోత్సవాలు

జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణినీ

నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల, టిఎస్ఎంఎస్, కేజీబీవీ, టిఎస్ఆర్ ఈఐఎస్, ఎయిడెడ్ యాజమాన్యాల పాఠశాలల్లో ఈనెల10 నుండి 15 వరకు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి జి పాణిని శుక్రవారం ఆదేశించారు.2023-24 విద్యా సంవత్సరానికి 196 పాఠశాలల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. 148 ప్రాథమిక పాఠశాలల్లో నేషనల్ బుక్ ట్రస్ట్, రూమ్ టు రీడ్ వారి సహకారంతో 253 పుస్తకాలను 33 ఉన్నత పాటశాలల్లో 120 పుస్తకాలను, 15 ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో 74 పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాల కాల నిర్ణయ పట్టికను ప్రతి రోజు ప్రతి తరగతికి ఒక గ్రంథాలయ పీరియడ్‌ను కేటాయించాలని, ప్రార్థన సమయంలో విధిగా పుస్తక పఠనం చేయించాలని చెప్పారు. నిర్దేశించిన విధంగా రోజు వారి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.రోజు వారి కార్యక్రమాలు ఈనెల 10న గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమము గ్రామంలోని ప్రజా ప్రతినిధుల చేత, అధికారుల చేత, విద్యావంతుల చేత, ముఖ్యమైన వ్యక్తుల చేత పుస్తక పఠనం చేయించాలనీ,ఈనెల 11న పుస్తకం యొక్క ప్రాధాన్యతను గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, 12న గ్రామంలోని వ్యక్తుల నుండి గ్రంథాలయ పుస్తకాలు, వార్తా, 13న పత్రికలూ, మ్యాగ్జిన్స్ వంటి వాటిని సేకరించాలనీ,14న సేకరించిన పుస్తకాల నుండి విద్యార్థుల చేత పఠన సామాగ్రిని తయారుచేయించాలన్నారు. ఈ నెల 15న ప్రతి పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తక పఠన పోటీలు ఉపన్యాస వ్యాసరచన పోటీలు నిర్వహించాలనీ ,పుస్తక ప్రదర్శన నిర్వహించాలన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ధృఢ సంకల్పంతో పోరాడుదాం : బుర్రి సతీష్ మాదిగ

నవతెలంగాణ-ములుగు


సమానత్వం, సమాజహితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యమని, గత 29 ఏళ్లుగా అనేక సామాజిక మానవతా ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఎంఎస్పి మండల ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఆవిర్భావం వేడుకలు, మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ, ఛత్తీస్‌గడ్ రాష్ట్ర ఇంచార్జి, ఎంఎస్పి పార్టీ జిల్లా ఇన్చార్జి దళితరత్న అవార్డు గ్రహీత ఇరుగు పైడి మాదిగ మాదిగలు పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాలకుల కుట్రలను చేదిస్తు, ఉద్యమ ద్రోహుల వెన్నుపోట్లను భరిస్తూ, స్వార్ధపరుల కల్పించే అడ్డంకులను ఎదుర్కొంటూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 29 ఏండ్లుగా సజీవంగా నిలబడిందంటే మంద కృష్ణ మాదిగ సమర్థవంతమైన నాయకత్వమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్పిఎస్ నాయకులు జిల్లా అధ్యక్షులు పుల్లూరు కరుణాకర్ మాదిగ, ములుగు జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి,పార్టీ జిల్లా సీనియర్ నేత గజ్జల ప్రసాద్ మాదిగ, జిల్లా కన్వీనర్ వాసంపల్లి చైతన్య మాదిగ, జిల్లా నాయకులు జన్ను రవి మాదిగ, పార్టీ మండల నాయకులు కనకం దాసు మాదిగ, జిల్లా నాయకులు పేరాల బలరాం మాదిగ, పార్టీ టౌన్ అధ్యక్షుడు మరాఠీ రవీందర్ మాదిగ, మండల నాయకులు కోతి కార్తీక్ మాదిగ,దూడపాక రాజు మాదిగ,జిల్లా నాయకులు కడారి సాంబయ్య మాదిగ, ఇనుగండుల మొగిలి మాదిగ, తోకల రాంబాబు మాదిగ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 29 ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. మంద కృష్ణ మాదిగ 59వ జన్మదిన కార్యక్రమం కూడ నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది.ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా నాయకులు సందేనా రవీందర్ మాదిగ, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గడ్డం సోమ రాజు అధ్యక్షత వహించగా, అంతగల్ల మధు మాదిగ, అంతగల్లఅనిల్ మాదిగ గుగ్గిళ్ల నరేష్ మాదిగ, చిటకోరు అనిల్ మాదిగ, కుంటి వెంకటయ్య,శాడ చెంద్రయ్య మాదిగ, శాడ భిక్షపతి మాదిగ, చెండేటి చెంద్రయ్య మాదిగ, శాడ భాను మాదిగ,వేముల పవన్ మాదిగ, గండి మహేందర్ మాదిగ, గడ్డం రమేష్ మాదిగ గట్టగల్ల భిక్షపతి మాదిగ, పాలమాకుల సోమయ్య మాదిగ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో



నవతెలంగాణ-జఫర్‌గడ్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి పెడరేషన్ ఎస్ఎఫ్ఐ శుక్రవారం మండల కేంద్రంలో రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు యాకన్న మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పాఠ పుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలని, విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని అన్ని ప్రభుత్వ బడులను మన ఊరు మనబడి పథకం కింద పాఠశాల అభివృద్ధి చేయాలని,పెరిగిన ధరలకు అనుకూలంగా మిస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, బాత్రూములు సమస్యలను పరిష్కరించాలని రాస్తారోకో చేయడం జరిగింది.ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తరుణ్ నాయక్ మండల కార్యదర్శి అర్జున్, అరుణ్, శేఖర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్‌లను అందించిన ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్

నవతెలంగాణ-ధర్మసాగర్

20 మంది విద్యార్థులకు బస్‌పాస్‌ల ఖర్చులను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్ అందజేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఆయన జన్మదిన సందర్భంగా అధ్యాపకులు విద్యార్థుల కేకును కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ గ్రామాల నుండి కళాశాలకు వచ్చే విద్యార్థిని విద్యార్థులకు 20 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రైల్వే జేఏసీ నాయకుల అరెస్టు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట నందు రైల్వే వ్యాగిన్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన, వరంగల్ జిల్లా పర్యటనకు నేడు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా శుక్రవారం కాజీపేట పోలీసులు తెలంగాణ రైల్వే జేఏసీ నాయకులను అరెస్ట్ చేసి మడికొండ నందు గల పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు తరలించారు. ఈ సందర్భంగా రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ పలు అభివద్ధి పనుల శంకుస్థాపన కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా గత 11 సంవత్సరాలుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వ్యాగన్ రిపేర్ వర్క్ షాప్, కాజీపేట డివిజన్ కోసం ఎన్నో పోరాటాలు చేసిన తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు మోడీ పర్యటనను వెతిరేకిస్తామన్న భావంతో కాజీపేట పోలీసుల నాయకులను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. అరెస్ట్ అయిన వారిలో చైర్మన్ కొండ్ర నర్సింగరావు, కో కన్వీనర్లు సంతోష్ కుమార్,అనుమాల శ్రీనివాస్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ డివిజన్ పోరాట సమితి నాయకులు కర్ర యాదవరెడ్డి లు ఉన్నారు.

సమాజ హితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యం

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్‌మాదిగ



నవతెలంగాణ-కాశిబుగ్గ

సమానత్వం సమాజహితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ గమ్యమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్‌మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ, మందకష్ణ మాదిగ వేడుకలను శుక్రవారం ఎంఎస్పి వరంగల్ తూర్పు కో-ఆర్డినేటర్ ఈర్ల కుమార్‌మాదిగ ఆధ్వర్యంలో 14,18వ డివిజన్ ల పరిధిలోని ఎన్టీఆర్ నగర్, ఎస్సార్ నగర్, క్రిస్టియన్ కాలనీ లలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నరేష్ ఎమ్మార్పీఎస్ జెండా జెండా ఆవిష్కరణతో పాటు మంద కృష్ణ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంతో పాటు అనేక సామాజిక మానవత ఉద్యమాలు చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌దే అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్‌జిల్లా కో-కన్వీనర్ జన్ను మధుకర్, ఎంఎస్పి వరంగల్ తూర్పు నేతలు గబ్బెట సుధాకర్, గన్నారపు మల్లన్న, కుమారస్వామి, గజ్జిరాజు, సందిల లాజర్, బైరిపాక డేవిడ్‌రాజ్,కర్ణాకర్,రవి,విజయ్,రాజు, క్రాంతి, అబిలాష్ పాల్గొన్నారు.

ఐనవోలు : గత 29 ఏళ్లుగా అనేక సామాజిక మానవతా ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్‌మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొండపర్తి గ్రామంలో ఎంఎస్పి సీనియర్ నాయకులు బొక్కల నారాయణ మాదిగ అధ్యక్షతన ఆవిర్భావం, మంద కృష్ణమాదిగ పుట్టిన రోజు వేడుకల్లో ముఖ్య అతిథిగా జన్ను దినేష్ మాదిగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండపర్తి సర్పంచ్ కట్కూరి రాజమణిబెన్సన్, ఎంఎస్‌పీ ఐనవోలు మండల ఇంచార్జి కట్కూరి ప్రవీణ్‌మాదిగ, కట్కూరి రమేష్‌మాదిగ, దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మదాసిబాబు, కాంగ్రెస్ యువనాయకులు మాదాసుసునీల్, ఆరూరి అశోక్, కట్కూరి అరుణ్, ఆశ వర్కర్లు కటుకూరి శామల, కట్కూరి కోమల, జీపీ సిబ్బంది అల్లందాసు, ప్రవీణ్, ఇల్లందల కోర్నెల్, అల్లందాసు రంజిత్ పాల్గొన్నారు.

నూతన భవనానికి భూమి పూజ

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అయోధ్యనగర్ గ్రామపంచాయతీకి నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణ పనులను శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఉపాధిహామీ పథకం ద్వారా రూ.20 లక్షలు మంజూరు కాగా నిర్మాణ పనులు చేపట్టినట్టు తెలిపారు. నిధుల మంజూరి కై కషిచేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, కుసా లింగమూర్తి, రవీంద్రరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ కోసం జిల్లా, రాష్ట్రస్థాయి ఐక్య సదస్సు పోస్టర్లు ఆవిష్కరణ



నవతెలంగాణ-ఐనవోలు

పాత పెన్షన్ పునరుద్ధరించుట కోసం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కార్మికుల సమాఖ్య, బ్యాంక్, రైల్వేస్, ఇన్సూరెన్స్, రక్షణరంగ ఉద్యోగ సంఘాలు, టీచర్స్ సంఘాల జాయింట్ ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 9న కాజీపేటలో, 23న హైదరాబాదులో జరిగే జిల్లా రాష్ట్రస్థాయి పోస్టర్లను ఐనవోలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక శ్రీహర్షుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ బాధ్యులు బీమల్ల సారయ్య, కట్ట మహేందర్ రెడ్డి, చుంచుకాల లింగారావు మాట్లాడుతూ ఈనెల 9న సాయంత్రం 5 గంటలకు జిల్లాస్థాయి ఐక్య సదస్సు రైల్వే కమ్యూనిటీహాల్, కాజీపేటలో, 23న రాష్ట్రస్థాయి ఐక్య సదస్సు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్‌లో ఉదయం 10 గంటలకు ఉంటుందని ఈ ఐక్య సదస్సులో ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించుటలో ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె



నవతెలంగాణ-నెక్కొండ

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ఆవరణలో గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ అధ్యక్షతన గ్రామ పంచాయితీ కార్మికులు నిరవధిక సమ్మె రెండవరోజుకు చేరుకుంది. ఈ నిరవధిక సమ్మెలో రైతు కార్మిక సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు ఈదునూరి వెంకన్న పాల్గొని మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులకోసం పోరాడుతుంటే మమ్మల్ని కాదని వేరేవాళ్లను తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శులకు అధికారులు ఆదేశాలు ఇవ్వడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఈదునూరి సాయిలు, ప్రధాన కార్యదర్శి చేలకలపల్లి వీరస్వామి, కారోబార్ గజ్జల శివరాజు, శ్రీనివాస్, భాష, గుగులోతు రవి, సతీష్, కష్ణ వెంకటేశ్వర్లు బర్ల రాజు, మాదారు రాకేష్ సంతోష్, రాజు, బీమా, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండల కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం రెండవ రోజు సమ్మెను కొనసాగించారు.గ్రామపంచాయతీ లో పని చేస్తున్న కార్మికులందరిని పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికులం దరికి కనీస వేతనం 19 వేల రూపాయలు చెల్లించాలని,మల్టిపర్పస్ విధానం రద్దుచేసి జీఓ 60 ప్రకారం స్వీపర్లకు15,600 రూపాయలు ఎలక్ట్రీషన్,పంపు ఆపరేటర్, డ్రైవర్స్,కారోబార్,బిల్ కలెక్టర్ లకు 19000 చెల్లించాలని కారోబార్, బిల్ కలెక్టర్ లను సహాయ పంచాయతీ కార్యదర్శిగా నియమించాలని,ప్రమాదంలో మరణించిన కార్మికులకు10లక్షల భీమా చెల్లించాలని వీరికి పిఎఫ్ ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు.తమ సమస్యలను ప్రభుత్వం గుర్తించి వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించని యెడల సమ్మెను నిరవధికంగా కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షులు పోశాల రమేష్, ప్రధాన కార్యదర్శి గుగులోతు సుమన్, వళ్లెం సుదర్శన్ రెడ్డి, జాటోతూ నరేందర్,బోనాల రాజు,బొమ్మెర రవి,గుగులోతు యాకుబ్,దామెర నరేందర్, రాజమౌళి,సమ్మారావు,మామిండ్ల రమేష్, అనిఫ్,అనిత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్ర హయాంలోనే అభివృద్ధి : ఎంపీపీ



నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి హయాంలోనే శాయంపేట మండలంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు జరిగాయని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని నరసింహుల పల్లె గ్రామంలో శుక్రవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని జోగంపల్లి గ్రామ శివారులోని మధ్య తరహా చలివాగు ప్రాజెక్టు సమగ్ర మరమ్మతులకు రూ. 10 కోట్ల 21 లక్షల నిధులు విడుదల చేయించినట్లు తెలిపారు. కొప్పుల గ్రామంలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి సిడిఎఫ్ నిధులు 14,85,000, వెటర్నటి సబ్ సెంటర్ నిర్మాణ పనులకు సిడిఎఫ్ నిధులు 3 లక్షలు, కొప్పుల సూర్యనాయక్ తండ గ్రామాల రెండు కోట్ల 62 లక్షల 50 వేల తో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు విడుదల చేయించినట్లు తెలిపారు. వసంతపూర్ గ్రామంలోని ఆయకట్టు రోడ్డు నిర్మాణ పనులకు సిడిఎఫ్ నిధులు 4,95,000, గట్లకానిపర్తి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణ పనులకు 20 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు.

ఈ నెల 9న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి పాల్గొని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు. అభివృద్ధి పనులతో పాటు రైతులకు వర్షాకాల పంటలకు సాగునీటి అందడానికి చలివాగు ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు నీటి విడుదల కార్యక్రమం, కొప్పుల జోగంపల్లి గ్రామాల మధ్య 7 కోట్లకు పైగా నిధులతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ ప్రారంభోత్సవం, కొప్పులలో 34 లక్షల90 వేల నిధులతో నూతన హంగులతో నిర్మించిన ఎస్సీకమ్యూనిటీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం బహిరంగ సభ ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, నాయకులు గుర్రం అశోక్, బత్తిని సత్యం, త్రిపురాల శ్రీనివాసరావు, నాగరాజు పాల్గొన్నారు.

వర్గీకరణ హామీని బీజేపీ ప్రభుత్వం నిలపెట్టుకోవాలి

ఎంఎస్పి జాతీయ నాయకులు మంద కుమార్‌మాదిగ

నవతెలంగాణ-హన్మకొండ

బీజేపీ ప్రభుత్వం వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం మరియు మంద కష్ణ మాదిగ జన్మ దిన వేడుకలు కష్ణ మాదిగ స్వగ్రామం న్యూ శాయంపేట జంక్షన్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంద కుమార్ మాదిగ హాజరై కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందాలనే డిమాండ్ మొదలైన ఎమ్మార్పీ ఎస్ కే వలం మాదిగల కోసమే కాకుండా సమాజంలో ఉన్న అన్ని కులాలకు అన్ని వర్గాలకు ఎన్నో ఫలాలు , పథకాలు పోరాటం ద్వారా సాధించిందని ఆయన తెలిపారు. బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాదిగలకు హామీ ఇచ్చి 9 యేళ్ల గడుస్తున్న వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాకుండ మాదిగలకు అన్యాయం చేస్తుందని అన్నారు. రేపు వరంగల్ జిల్లా పర్యటనకు వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వెంటనే వర్గీకరణపై సానుకూలమైన నిర్ణయాన్ని ప్రకటించాలని ఇప్పుడు జరుగబోయే వర్ష కాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీల వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో



ఎమ్మార్పీఎస్ 10 రాష్ట్రాల్లో బలంగా ఉందని అన్ని రాష్ట్రాలలో ఉన్న మాదిగలను మంద కష్ణ మాదిగ నాయకత్వంలో ఏకం చేసి బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో అధికారం లో నుండి దించుతమని హెచ్చరించారు. అనంతరం న్యూ శాయంపేటలోని హోప్ అనాథ బాలికల ఆశ్రమంలో మంద కృష్ణ మాదిగ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేల్పుల సూరన్న మున్నూరు కాపు, జన్నూ దినేష్ మాదిగ, ఏకు శంకర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి , మంద రాజు మాదగ,చేతల్ల శివ మాదిగ, సదిరం రాజు మాదిగ, గ్రామ అధ్యక్షులు , మంద వర్ధన్ మాదిగ ,రాజరాపు కిరణ్ మాదిగ, కార్యకర్తలు పాల్గొన్నారు .

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ 1వ, 66వ డివిజన్ పరిధిలోని బాదిత కుటుంబ సభ్యులను శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి బాక్సింగ్ కోచ్ జల్లి సాంబరాజు ఇటీవల అనారోగ్యంతో బాదపడుతూ శస్త్ర చికిత్స జరిగింది ఈ సందర్భంగా సాంబరాజ్ స్వగహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన జిర్ర చిన్న కొమురయ్య, జెల్లీ రమేష్, పాపిశెట్టి పుష్పవేణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి వెంట 66వ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, హసన్‌పర్తి పీఏసీఎస్ చైర్మెన్ బిల్ల ఉదయ్ రెడ్డి, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు వీసం సురేందర్‌రెడ్డి, చకిలం రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు పిట్టల కుమారస్వామి,దీకొండ బిక్షపతి, యూత్ అధ్యక్షులు వల్లలా శ్రీకాంత్, పీఏసీఎస్ డైరెక్టర్ వీసం కర్ణకార్‌రెడ్డి, రాజిరెడ్డి, బోడ యుగెందర్, ఇమ్మడి రాజేందర్, యూత్ నాయకులు కిరణ్ తదితరులున్నారు.

ఏవీవీ విద్యా సంస్థలో నోట్‌బుక్‌ల పంపిణీ



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

సర్వోదయ మిత్ర మండలి వారి సహకారంతో దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏవీవీ విద్యాసంస్థలో విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్ లు పంపిణి చేశారు. శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఫౌండేషన్ చైర్మన్ అభినవ్‌భాస్కర్ మాట్లాడుతూ తండ్రి ప్రణయ్‌భాస్కర్ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆయన చదివిన ఏవీవీ పాఠశాలకు పుస్తకాలు అందించామని ఫౌండేషన్ ఆధ్వర్యంలో వడ్డేపల్లి పాఠశాలను ఇప్పటికే అన్ని రంగాల్లో ముందుంచే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మిసురేందర్ మాట్లాడుతూ మా విజ్ఞప్తిని స్వీకరించి వారి తండ్రి చదివిన పాఠశాలకు పుస్తకాలు అందించడం అభినందనీయమని ఆమె అన్నారు. అనంతరం దాస్యం అభినవ్ భాస్కర్ స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి-సురేందర్‌లతో కలిసి విద్యార్థులకు 40 వేల విలువైన 750 నోట్ పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భుజేందర్‌రెడ్డి, కట్కూరి నాగరాజు గౌడ్, పొడిశెట్టి వాసు, ఫౌండేషన్ బాధ్యులు నక్క వివేక్, పిన్నింటి విజయ్ కుమార్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల అడ్డగింత...సైడ్ కాల్వల నిర్మాణానికి డిమాండ్



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులలో సైడ్ కాలువలు నిర్మాణం లేకుండా రోడ్డు పనులు ఎలా చేస్తారని, ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకే ఇండ్లలోకి, మంచినీటి సంపులోకి మురుగునీరు వస్తుందని గ్రామ మహిళలు ఆగ్రహిస్తూ శుక్రవారం రోడ్డు పనులను అడ్డుకున్నారు. రోడ్డు విస్తరణ లో ఇల్లుకోల్పోయిన 44మందికి ఇండ్లనిర్మాణానికి ప్రొసీడింగ్ కాపీలు అందజేయాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే శాయంపేట ఆత్మకూరు మండల కేంద్రాల మధ్య డబల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఆరేపల్లి నుండి ఆత్మకూరు వరకు రోడ్డు నిర్మాణం పూర్తయింది. శాయంపేటలో రోడ్డు విస్తరణ పనులలో ఇండ్లు కోల్పోతుండడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఇండ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. జడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారులతో మార్కింగ్‌చేయించారు. గ్రామస్తులే స్వచ్ఛందంగా ఇండ్లను కూలగొ ట్టుకోగా ఇటీవల రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు సైడ్ కాలువల నిర్మాణం లేకపోవడంతో వరద నీరు మంచినీటి సంపులలోకి చేరి కుళాయిల ద్వారా మురుగునీరు వస్తుందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయమై గ్రామ మహిళలు శుక్రవారం గ్రామపంచాయతీకి చేరుకొని సైడ్ కాల్వ నిర్మాణం చేపట్టాకే రోడ్డు పనులు చేపట్టాలని, ఇల్లు కోల్పోయిన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తూ ప్రొసిడింగ్ కాపీలు అందజేయాలని సర్పంచి రవి దృష్టికి తీసుకెళ్లారు. వర్షాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన సర్పంచ్ కందగట్ల రవి ఇదే విషయమై ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి దష్టికి పలుమార్లు తీసుకెళ్లానని తెలియజేశారు. సమస్యను గండ్ర దంపతుల దష్టికి తీసుకెళ్లి అతి త్వరలో సమస్య పరిష్కరించేలా కషి చేస్తానని మహిళలకు భరోసా ఇచ్చారు. అక్కడినుండి మహిళలు నేరుగా వెళ్లి రోడ్డు పనులు చేస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. తమ సమస్య పరిష్కారం అయ్యకే పనులు మొదలు పెట్టాలని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న సూపర్వైజర్ సంబంధిత కాంట్రాక్టర్‌కు సమాచారం చేరవేయడంతో పనులను నిలుపుదల చేయించారు.

ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ శాయంపేట గ్రామంలో రోడ్డు పనులు గత మూడేళ్ల నుండి నిలిచిపోయాయని, ఇండ్లు కూలగొట్టుకొని ఏడాది సమీ పిస్తుండగా, రాబోయే ఎన్నికలను దష్టిలో పెట్టుకొని నాయకులు పనులు మొదలుపెట్టారని, సైడ్ కాలువల నిర్మాణం లేకుండా రోడ్డు వేసిన ప్రయోజనం శూన్యమని తెలిపారు. మురికి నీళ్ల ఎలా వెళ్తాయని ప్రశ్నించారు. ఇటీవల కురిసిన తేలికపాటి వర్షాలకే నీటి సంపులలోకి మురుగునీరు చేరి కుళాయిల ద్వారా రంగు నీరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్, అధికారులు స్పందించి సైడ్ కాలువల నిర్మాణం చేపట్టాలని, ఇండ్లకు ప్రొసిడింగ్ కాపీలు అందజేయాలని మహిళలు డిమాండ్ చేశారు.

నాయకత్వ లక్షణాలు పెంచుకుని ఉన్నతస్థాయికి ఎదగాలి

నవతెలంగాణ-కాజీపేట

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సోమిడి అర్బన్ హెల్త్‌సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధులత అన్నారు శుక్రవారం కాజీపేటలోని సెయింట్ ఆన్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ జూలియా ఆధ్వర్యంలో ఇన్వెస్టిట్యూర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా మధులత హాజరై మాట్లాడుతూ విద్యార్థులుపాఠశాల నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చు కోవాలన్నారు. చదువనేది విద్యార్థులకు శక్తివంతమైన ఆయుధమని సెయింట్ ఆన్స్ స్కూల్ అత్యంత క్రమశిక్షణతో విద్యార్థులకు అత్యున్నతమైన విద్యను అందిస్తుందని,నేను కూడా పూర్వ విద్యార్థిని అన్నారు. విద్యార్థులను తల్లి దండ్రులు అన్ని రంగాలలో ప్రోత్సహించాలని, వారిలో దాగి ఉన్న ప్రతిభ గుర్తించే భాద్యత ఉపాధ్యాయులదన్నారు. అనంతరం డాక్టర్ మధులతను పాఠశాల యాజమాన్యం శాలువాతో సత్కరించి అభినందించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ,అధ్యాపక బృందం,తదితరులు పాల్గొన్నారు.



తూర్పు ఎమ్మెల్యేను కలిసిన ఏజీపీ ఆనంద్



నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ కు చెందిన అడ్వకేట్ జన్ను ఆనంద్‌కుమార్‌ను ఇటీవల నూతనంగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీ డర్ నియామకానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించినందుకు శుక్రవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, ఆయన పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఏజీపీ జన్ను ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఏజీపీ నియామకానికి తనకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే సహకారం ఎన్నడు మరవలేనిదని అన్నారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, 22వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ విజయ్ భాస్కర్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 22 డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కంచర్ల శివ, జన్ను ప్రమోద్, జన్ను ప్రకాశం, సింగారం సురేష్, సదానంద చారి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి కీర్తిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి గురువారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె వెంట మండల అధ్యక్షులు గడ్డం రమేష్, నాయకులు రాయరాకుల మొగిలి, చిట్టిరెడ్డి మల్లారెడ్డి, పున్నం సాంబయ్య పాల్గొన్నారు. అనంతరం మండలంలోని నరసింహుల పల్లె గ్రామానికి చెందిన పెంతేల శిరీష కష్టారెడ్డి దంపతులకు కూతురు అక్షయ శుభకార్యానికి కీర్తిరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

అక్రమ అరెస్టులు సరికాదు : జంగా

నవతెలంగాణ-కాజీపేట



నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని, తెలంగాణ విభజన చట్టంలో పొందుపరిచిన మూడు హామీలను వెంటనే నెరవేర్చి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరంగల్ జిల్లా పర్యటనకు రావాలని ఉమ్మడివరంగల్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. నేడు వరంగల్ జిల్లాలో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు దేశ ప్రధాని వస్తున్న సందర్భంగా మడికొండ పోలీసులు జంగా రాఘవరెడ్డిని శుక్రవారం హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ మోడీ రాక సందర్భంగా ప్రతిపక్షనేతల అక్రమఅరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని, తెలంగాణ ఆకాంక్ష 1200 మంది అమరుల త్యాగం మననిధులు మన నియమకాలతో సాధించుకోగా, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల భవిష్యత్తును దృష్ట్యా విభజన చట్టంలో కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ,ఉక్కు కర్మాగారం, గిరిజన యూనివర్సిటీలను కేటాయించగా, అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విభజన చట్టంలో పొందుపరిచిన మూడు హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారు, చిత్తశుద్ధితో తక్షణమే పనులను పూర్తయ్యే విధంగా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలన్నారు. కాజీపేటలో వ్యాగన్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటును స్వాగతిస్తున్నామని, వేలాది మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలంటే కోచ్‌ఫ్యాక్టరీతోనే సాధ్యమవుతుందని కోచ్‌ఫ్యాక్టరీ సాధించే వరకు తమ పోరాటం ఆగదన్నారు.

ప్రభుత్వ భూమిని గుర్తించడంలో జాప్యం ఎందుకు ?

నవతెలంగాణ-నెక్కొండ



మండలకేంద్రంలోని ప్రభుత్వ భూమిని గుర్తించడం లో రెవెన్యూ అధికారుల జాప్య మేమిటని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య అన్నారు. శుక్రవారం పేదలు వేసుకున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 436 లోని పేదలను సందర్శించి ఆయన మాట్లాడుతూ గత పది రోజులుగా పేదలు ప్రభుత్వ భూమిలో ఉంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రెవెన్యూపరంగా ఎలాంటి కదలిక లేకపోవడం విస్మయం కలిగిస్తుందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం కబ్జాదారుల వైపా ? పేదల వైపున ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసిన పేదలు తహశీల్దార్ కార్యాలయం ముందు పికెటింగ్ నిర్వహించి ఆందోళన చేపట్టడం జరిగింది అన్నారు. మండల కేంద్రంలో భూకబ్జాకోర్లు ఎక్కువగా ఉన్నారని ప్రభుత్వ భూములను ప్రభుత్వమే కాపాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి పలుసు ముత్తయ్య, కవిత, అరుణ, అనూష, రాధ, సంధ్య , వీరన్న, విజయ, ఎల్లమ్మ, పద్మ, కలెక్షన్ యాకయ్య, జాఫర్, రామచంద్ర, వెంకన్న రాములు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకై నిరంతర ఉద్యమం

నవతెలంగాణ-నర్సంపేట



ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎంఆర్‌పీఎస్ నిరంతర ఉద్యమం చేపడుతుందని ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మంద రాజుమాదిగ అన్నారు. ఎంఆర్‌పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని రాంనగర్ సెంటర్‌లో ఎంఆర్‌పీఎస్ జెండాఎగరవేశారు. ఎంఎస్‌పీ నియోజకవర్గ కోకన్వీనర్ తడుగుల విజయ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాజు మాట్లాడారు. భారత దేశ ఉద్యమాల చరిత్రలో సామాజిక ఉద్యమాలకు ఎంఆర్‌పీఎస్ పునాదులు వేసిందన్నారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మానవత్వపు ఉద్యమాలు చేపట్టి ఎన్నో పథకాలను, ఫలాలను అన్ని వర్గాల వారికి వర్తింపజేశాడని తెలిపారు. మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్‌లకు చట్ట బద్ధత కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం చివరి వరకు ఎంఆర్‌పీఎస్ తమ ఉద్యమపంథాను ఉధృతం చేయనుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జాతీయనాయకులు కల్లెపెల్లి ప్రణయదీప్, ఎంఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి బైరపోగుశివకుమార్, జిల్లాకన్వీనర్ కట్ల రాజశేఖర్, బోయిని నారాయణ జాంబావు, మునిగే యాకోబు, వేల్పుకొండ రాజు, మాదాసి బాబు, తడుగుల శేఖర్, హన్మకొండరాము, గుండేటి వీరేష్, సంకినేని కృష్ణ, మంద సుధాకర్, మాదాసి కృష్ణ, మాదాంగి బాబు, ఇమ్మడి లల్లీ, బాణాల శ్రీను, దామెర సుధాకర్, కత్తి నర్సయ్య, శ్రీనివాస చారి, ఉప్పలయ్య, సాంబయ్యలు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు యువకుల సన్మానం

నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రం సర్పంచ్ నానబోయిన రాజారం వారి తల్లిదండ్రులైన నానేబోయిన ఓదెలు- బుచ్చమ్మ గార్ల జ్ఞాపకార్థం గ్రామపంచాయతీకి సొంత ఖర్చులతో స్వర్గ రథం బహుకరించగా శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నల్లబెల్లికి చెందిన యువజన సంఘాలనాయకులు, యువకులు, జీపీ పాలక వర్గం సభ్యులు సర్పంచ్ రాజారామును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి లతనాగేశ్వరరావు, కో-ఆప్షన్ సభ్యురాలు నజీమా, పంచాయితీ కార్యదర్శి ధర్మేందర్, వార్డు సభ్యులు రాజన్న, మహేందర్, ప్రదీప్, ఇందిర, మౌనిక, వినోద, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి : ఎంపీపీ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కుట్టు శిక్షణతో మహిళలకు ఉపాధి దొరుకుతుందని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని నాంచారి మడూర్, గ్రామంలో మూడవ విడత కుట్టు మిషన్లను పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఐకేపీ,శ్రీనిధి సంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలను సద్వినియోగం చేసుకుని, ఆర్థిక స్వావలంబన సాధించాలని కోరారు. కుట్టు మిషన్ల శిక్షణ కోసం సెర్ప్ నుంచి రూ.10వేలు, స్త్రీ నిధి నుంచి రూ. 7వేలు చొప్పున ఒక్కొకరికపై రూ. 17 వేలను ఖర్చు చేస్తుందన్నారు. 5 కోట్ల ఖర్చుతో పాలకుర్తి నియోజకవర్గంలోని 3,000 మంది మహిళలకు రాష్ట్ర మంత్రి దయాకర్ రావు ఉచిత కుట్టు శిక్షణను అందిస్తున్నారని తెలిపారు. దీనిని మహిళా లోకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచులు గుంటుక యాదలక్ష్మి, పోసాని పుష్పలీల, జాటోతు శారదా, లకావత్తు శోభన య్యాకూబ్ నాయక్,సరస్వతి, సీసీలు ఉషారాణి పాల్గొన్నారు.

ఈనెల 10న గిరిజన గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్

నవతెలంగాణ-పాలకుర్తి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన గురుకులాల బాలికలు బాలుర కళాశాలలో ఉన్న ఇంటర్ మొదటి సంవత్సరం ఖాళీలను భర్తీ చేసేందుకు ఈనెల 10న గిరిజన గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖ వరంగల్ రీజియన్ ప్రాంతీయ సమన్వయ అధికారి డిఎస్ వెంకన్న తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ హనుమకొండ, పర్వతగిరి, నర్సంపేట, పాలకుర్తి మండలం గూడూరు బాలికల గురుకులాలతో పాటు యాకూబ్‌పుర, నర్సంపేట బాలుర గిరిజన గురుకులాల్లో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఖాళీల భర్తీ కోసం ఆసక్తి గల గిరిజన విద్యార్థిని, విద్యార్థుల నుండి స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేస్తున్నామని తెలిపారు. ఈనెల 10న యాకూబ్ పుర వరంగల్ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్‌కు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి టిసి, స్టడీ సర్టిఫికెట్లతో పాటు పదవ తరగతి మెమో, కులం ఆదాయం సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆయన సూచించారు. వివరాల కోసం 9849064454 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి : యూటీఎఫ్

నవతెలంగాణ-జనగామ



ప్రభుత్వ మండల, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్ల సమస్యలను పరిష్కరించి కనీస వేతనాలు అమలు చేస్తూ,సర్వీస్ క్రమబద్ధీకరణ చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావులు, ఆకుల శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాలలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరంను శుక్రవారం జనగామ అధ్యక్షులు అంజయ్య అధ్యక్షతన జరిగిన దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ దీక్షా శిబిరాన్ని బచ్చన్నపేట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కృష్ణమూర్తి,కనకయ్యతో పాటు లింగాలఘనపూర్ ప్రధాన కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు. స్వీపర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయోధ్య, జావేద్, రాములు, తదితర 40 మంది స్వీపర్లు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామాలను అన్ని రంగాలుగా అభివృద్ధి పరచడమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని నెల్లికుదురు జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని శ్రీరామగిరి గ్రామంలోని శ్రీరామగిరి గ్రామం నుండి ఆలేరుకు వెళ్లే డొంక రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు గ్రామ రైతులు కొన్ని సంవత్సరాలుగా ఆ డోనుకకు వెళ్లే రోడ్డు సరిగా లేక ఈ గ్రామ ప్రజలు అనేక ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నాము మాకు రోడ్డు మంజూరు చేసి పనులు ప్రారంభించాలి అని కోరిన వెంటనే గ్రామ ప్రజల కోరిక మేరకు జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి స్పం దించి జిల్లా పరిషత్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో ఈ గ్రామంలోని ఈ డోనుగను ఫార్మేషన్ రోడ్డుగా మారుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్, లక్ష్మీపురం సర్పంచ్ నారాయణరెడ్డి, వార్డు సభ్యుడు ఫోరండ్ల గణేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు డోనేకేన శ్రీనివాస్, బండారి శ్రీనివాస్ రెడ్డి, నల్లని ప్రవీణ్, కారుపోతుల సుమన్, మునిగంటి కుమార్, బొల్లు లింగమూర్తి, గ్రామ సీనియర్ నాయకులు ఆదూరి కళాధర్ రాజు, పోరండ్ల సోమయ్య, సామల నరస య్యా, నోముల రాజారాం, మడిపెద్ది బిక్షం, గొల్లపల్లి కుమార్ పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో సత్తాచాటిన వాణిశ్రీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

దేశవ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఐఐటీ సీటు సాధించిన చర్లపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు వాణిశ్రీ సత్తా చాటింది.జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌లో 4651 ర్యాంకు సాధించి మొదటినుండి చర్లపాలెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి 10 జిపిఎ సాధించింది. నెక్కొండలోని ఇంటర్మీడియట్ టిఎస్ఆర్‌జెసి ఎంపీసీలో 976 మార్కులు సాధించింది.అనంతరం ఐఐటి కోచింగ్ నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ కోచింగ్ సోషల్ వెల్ఫేర్ గురుకుల సొసైటీ నిర్వహించిన ఉచిత కోచింగ్‌కు ఎంపికై హైదరాబాదులోని గౌలు దొడ్డిలో సంవత్సరం కాలం పాటు ఐఐటి కోచింగ్ తీసుకొని ఐఐటి సీటుకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు వాణిశ్రీకి స్వీటు తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. తండ్రి ధర్మారపు నాగయ్య, తల్లి మహేశ్వరి వీరి యొక్క మొదటి కుమార్తె ఉస్మానియా మెడికల్ కళాశాలలో మెడిసిన్ చదువుతోంది. గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు ప్రజలు పలువురు అభినందించారు. వాణిశ్రీ ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని అన్నారు.

అమీర్ బాబా దర్గాను దర్శించుకున్న మురళీ నాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని హజ్రత్ అమీర్ బాబా దర్గాను దర్శించుకున్న నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని డాక్టర్ మురళి నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,యూత్ నియోజకవర్గ అధ్యక్షులు గంధసిరి శ్రవణ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రతినిధి ఎండీ.అయుబ్ ఖాన్,మండల నాయకులు మాసాడి శ్రీనివాస్, సంకేపల్లి శ్రీనివాస్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి,నాగిరెడ్డి, కాటం రామ్ రెడ్డి,గుండు గోపాల్, కీర్తి సురేందర్, కత్తెరసాల శ్రీను, చిట్ల సంపత్, కొంతం కోటేశ్వర్, కొమ్ము వెంకన్న, పాష, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 10 నుండి వంటలు చేయడం నిలిపివేస్తాం

కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా, కలెక్టర్, డిఇఓలకు వినతి

నవతెలంగాణ-ములుగు



వంట కార్మికులకు రావలసిన, పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు, వెంటనే విడుదల చేయకపోతే ఈనెల 10 నుండి పాఠశాలల్లో వంటలుచేయడం నిలిపివేస్తామని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్,(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్,(ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏఓ విజయ భాస్కర్, డీఈవోలకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జంపాల రవీందర్ మాట్లాడుతూ 9 నెలల నుండి కోడిగుడ్ల బిల్లులు వంట బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నవి అన్నారు. అలాగే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాల ఫలితంగా 2022 ఫిబ్రవరి 15న ముఖ్యమంత్రి వంట కార్మికులకు రూపాయలు మూడు వేలకు పెంచుతున్నట్లుగా అసెంబ్లీలో ప్రకటించడం జరిగింది. కానీ అది అమలు జరగనందున మళ్లీ అనేక పోరాటాలు నిర్వహించగా 2023 ఫిబ్రవరి 15 రోజున వేతనాలు పెంచుతున్నట్లు జీవో నెంబర్ 8 విడుదల చేయడం జరిగింది. కానీ నేటికీ అట్టి వేతనాలు అందలేదు అన్నారు. విద్యాశాఖ డైరెక్టర్‌కి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి, విద్యాశాఖ మంత్రికి, జిల్లా కలెక్టర్లు డీఈవోలలకు వినతి పత్రాలు అందించినప్పటికీ ఫలితం లేనందున తప్పనిసరి పరిస్థితుల్లో ఈరోజు ధర్నాలు నిర్వహించి పదవ తేదీ వరకు పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు, అందించని పక్షంలో 10వతేదీ నుండి వంటలు బందు చేసి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రామ, జిల్లా కార్యదర్శి గున్నాల రాజకుమారి, జిల్లా ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, జనగాం శోభ, ఉమా, ఫర్వీన, సామ సమ్మక్క, కొర్సం సమ్మక్క,పోధెం సమ్మక్క, సరోజన, భాగ్య, పద్మ, రమణ, స్వరూప,రాజక్క, కమలక్క, పోశమ్మ, ముత్యాల రాజు, శ్యాం సుందర్, గుంజె శ్రీనివాస్, శ్రీనివాస్,రాజక్క, లక్ష్మి, సుగుణ, కమల, దేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే లక్ష్య సాధన సాధ్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

విద్యతోనే లక్ష్య సాధన సాధ్యమని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని శివునిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పూర్వవిద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల పిఈసెట్, ఐఐటి జాతీయ, రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థులు పిఈసెట్-2023 రాష్ట్ర మొదటి ర్యాంకు గుర్రం దేవా, ఐఐటి-2022 లో జాతీయ స్థాయిలో 333 ర్యాంక్ సాధించిన మాలోతు సురేష్‌తోపాటు, తల్లిదండ్రులను శాలువాతో ఎమ్మెల్యే సన్మానించి, ప్రోత్సాహకం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ. ఖాజా, ఉపాధ్యక్షుడు యంజాల ప్రభాకర్, జొన్నల రాజేశ్వర్, ఎంపిటిసీ గుర్రం రాజు, తోట సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రధాని మోడీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, అరెస్టులు కాదు అభివృద్ధిని చేసి చూపాలని సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. వరంగల్ ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా శుక్రవారం సీపీఎం నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, 2014, 2019 ఎన్నికల ముందు విదేశాల నుండి నల్లధనం తెస్తానన్న మోడీ మాటలు ఏమయ్యాయని, వరంగల్‌లో జరిగే సభలో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి గద్దెనెక్కిన మతతత్వ బిజెపి ఇప్పటికైనా స్పష్టం చేయాలని అన్నారు. వ్యాగన్ పరిశ్రమ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయాలని, రాష్ట్ర విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రజలే మోడీకి గుణపాఠం చెబుతారని అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు కొడపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు మంద మహేందర్ ఉన్నారు.

జీపీ సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కారోబార్, పంపు ఆపరేటర్,స్వీపర్లు, ఎలక్ట్రీషన్, ట్రాక్టర్ డ్రైవర్ల సమస్యలను తక్షణమే ప్రభుత్వం గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కరోబార్ల సంఘం జిల్లా నాయకుడు దుబార్ల సాయిలు మండల అధ్యక్షుడు దర్శనం రాము పంపు ఆపరేటర్ల సంఘం నాయకుడు చాంద్ పాషా ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని పని విరామ సమయంలో గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ విధులు వేస్తున్న సిబ్బందికి 51వ జీవో నెంబర్ను తక్షణమే రద్దు పరచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారం స్పందించి సమస్యలను గుర్తించి మాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బండారి రాము ప్రధాన కార్యదర్శి యాకసైయలు రవి వెంకన్న క్రిష్ణ సిబ్బంది ఏర్పుల ధనమ్మ జెల్లా వెంకటమ్మ, అశోక్, రామ కోటి, రామగిరి ఉప్పలయ్య, రెడ్యా, వీరస్వామి, వివిధ గ్రామాల కారోబార్లు పంప్ ఆపరేటర్లు స్వీపర్లు ఎలక్ట్రీషన్ వర్కర్లు ట్రాక్టర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు బిజెపి మద్దతు

లింగాలఘనపురం : మండలంలో పారిశుద్ధ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్ల నెరవేర్చాలని సమ్మె చేస్తుండగా ఈ సమ్మెకు బిజెపి శుక్రవారం సంఘీభావం తెలిపారు. పారి శుద్ధ కార్మికుల డిమాండ్ల న్యాయమైనవని ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మాజీ మంత్రివర్యులు గుండె విజయ రామారావు కోరారు. ఈ సమ్మెకు సంఘీభావం తెలియజేసిన వారిలో నియోజకవర్గ కన్వీనర్ అంజిరెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ యుగంధర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, కో-కన్వీనర్ గురజాల వీరన్న పాల్గొన్నారు.

దేవరుప్పుల : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సిఐటియు మండల అధ్యక్షుడు బస్వ రామచంద్రు అధ్యక్షతన గ్రామ పంచాయితీ కార్మికులు నిరవధిక సమ్మె రెండవరోజుకు చేరుకుంది. ఈ నిరవధిక సమ్మెలో జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న పాల్గొని మాట్లాడుతూ కార్మికులు తమ హక్కులకోసం పోరాడుతుంటే మమ్మల్ని కాదని వేరేవాళ్లను తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శులకు అధికారులు ఆదేశాలు ఇవ్వడం సరికాదని, సమ్మెకు సిఐటియు, ఏఐటియుసి, టీజీకేటియు, ఐఎఫ్‌టీయు తదితర సంఘాలు మద్దతు పలుకుతున్నాయని, చేయాలని, సమస్యలు పరిష్కరించే వరకు ఈ నిరవధిక సమ్మె కొనసాగిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి సంగి కరుణాకర్, ఉపాధ్యక్షులు గొడిశాల సోమయ్య, కొంగరి సుధాకర్, దరావత్ రమేశ్, సహాయ కార్య దర్శులు కారుపోతుల శంకర్, గుగులోతు రమేశ్, భా శిపాక ఎల్లయ్య, భాశిపాక లక్ష్మి, కోశాధికారి ఎడవెల్లి వెంకట్ రెడ్డి,సహాయ కోశాధికారి గణగాని ఉప్పల య్య, శోషల్ మీడియా కో ఆర్డినేటర్ పైండ్ల వెంకటర మణ,కార్యవర్గ సభ్యులు ఉప్పుల ఐలయ్య, జోగు ఎల్ల య్య,జోగు కలమ్మ, బానోతు సైదులు, జాటోతు బుచ్చమ్మ తదితర గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

గార్ల : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని జేఏసీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అనుబంధం ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన దీక్ష రెండో రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు న్యూడెమోక్రసి, సిపిఐ పార్టీల మండల కార్యదర్శులు జి.సక్రు, జె.వెంకన్న, నాయకులు శ్రీను, లోకేష్‌లు సంఘిభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, భద్రు, రమేష్, కిషన్, కార్మికులు భావ్ సింగ్, శ్రీను ఉన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మందకృష్ణ మాదిగ 58 పుట్టినరోజు వేడుకలు, ఎమ్మార్పీఎస్ పార్టీ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలోని పసర ఎస్సీ కాలనీలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మడిపల్లి శ్యాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్ర సతీష్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు ములుగు జిల్లా సీనియర్ నేత తాడువాయి మండలం ఇన్చార్జి గజ్జల ప్రసాద్ మాదిగ మండలనాయకులు ఎంఎస్‌యాఫ్ ములుగు జిల్లా నాయకులు పేరాల బలరాం మాదిగ, ఎనగందుల మొగిలి మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు తోకల రాంబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తిక్క దుర్గారావు మాదిగ,పంగ శ్రీను మాదిగ, నీలాల మల్లేష్ మాదిగ, చుంచు యాకోబు మాదిగ, గడ్డం సారయ్య మాదిగ, భద్రయ్య మాదిగ, వెంకటేష్ మాదిగ, మునిగల సాంబయ్య మాదిగ, పసుల సాంబయ్య మాదిగ, అంబాల అనిల్ కొంగరి సది మాదిగ, ముంజల బిక్షపతి మాదిగ, కోతి సుధాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 28వ ఆవిర్భావ వేడుకను ఘనంగా నిర్వహించినట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుళ్ల వెంకన్న తెలిపారు. ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జిల్లా నాయకుడు బిరు యాకయ్యతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పూల వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బిర్రు యాకయ్య, దైద తిరుపత య్యా, మండల ఇంచార్జ్ పులి సోమన్న, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తీగల గుట్టయ్య, తుళ్ళ చిన్న వెంకన్న, ఎడ్ల మహేష్, తుళ్ల సతీష్, బొల్లంపల్లి వెంకటనారాయణ, బైడ్ల సంగ రాష్ట్ర నాయకుడు జీలకర్రయాలద్రి బుజ్జి పాల్గొన్నారు.

అధిక ధరలకు మిర్చి విత్తనాలు

చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలంలోని ఫర్టిలైజర్ షాపుల్లో మిర్చి విత్తనాలను షాపుల యజమాన్యం అధిక ధరలకు అమ్ముతూ లక్షల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం మిర్చికి అధిక ధర పలకడంతో ఈ సారి మిర్చి విత్తనాలకు డిమాండ్ పెరిగింది. దాంతో డీలర్లు ఫర్టిలైజర్ షాపుల యాజమాన్యాలతో రహస్యంగా మతనాలు జరుపుతూ రెండు నెలల క్రితం నుండి మిర్చి విత్తనాలను నిలువ చేసుకొని ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అమ్ముతూ రైతులను దోపిడీ చేస్తున్నారు. మండలంలో సుమారుగా చిన్నవి, పెద్దవి కలుపుకొని 20 షాపులకు పైగా కొనసాగుతున్నాయి. వీటిలో కొన్ని అనుమతి లేకుండా షాపులను కొనసాగిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులకు ఎలాంటి ఉలుకు పలుకు లేకుండా పోయింది. కాగా 100 గ్రాముల ఒరిజినల్ త్రీ ఫోర్ వన్ బిఎస్ఎఫ్ మిర్చి విత్తనాలు 6200 ఎంఆర్పి ధర ఉండగా షాప్ యాజమాన్యం ఈ విత్తనాలను బ్లాక్ చేసి రైతులను అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని 11 వేల రూపాయలకు పైగా అమ్ముతున్నట్లు రైతులు గగ్గోలు పెడుతున్నారు. అదేవిధంగా వ్రనాడ్, 541,641 విత్తనాల ఎంఆర్పి ధరలకు మించి మిర్చి విత్తనాలను షాపుల్లో అమ్మకాలు జరుపుతున్న వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. కాగా మిర్చి విత్తనాల డిమాండ్తో మరికొంతమంది డీలర్లు షాపు యాజమాన్యంతో కుమ్మక్కై నకిలీ విత్తనాలు కూడా షాపుల ద్వారా విక్రయిస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్న వ్యవసాయ శాఖఅధికారులు కనీసదాడులు నిర్వహించకపోవడం ఇంతవరకు సమంజసం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫర్టిలైజర్ షాపుల్లో ఎరువు బస్తాలు పురుగుమందులను 10 సంవత్సరాల అమ్మిన రాని లాభం కేవలం ఒక సంవత్సరంలో అమ్ముకున్న విత్తనాల ద్వారా యాజమాన్యం లాభం పొందుతున్నారు. అది కాకుండా రైతులకు పెట్టుబడి రూపంలో పురుగుమందులను ఇచ్చి పంట తర్వాత 10% వడ్డీతో వసూలు చేస్తూ కోట్ల రూపాయలను గడిస్తున్నారు. తీరా చూస్తే పంటలు చేతికచేసరికి కనీస పెట్టుబడి రాకపోగా, షాపులలో అప్పులు తీర్చలేక చాలామంది రైతులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం గానీ సంబంధిత శాఖ అధికారులు కానీ షాపులపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని రైతులు మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .

ఆరోపణలు అవాస్తవం : పాంనూర్ రైతులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పాత దారి తొలగించి సాగు చేసుకుంటూ, తిరిగి రైతులమంతా తమ స్వంత ఖర్చులతో కొనుగోలు చేసిన దారి కూడా తనదేనంటూ ఆరోపిస్తున్న కొత్తపల్లి గ్రామస్థులు పల్లెపాటి సోమిరెడ్డి మాటలు అవాస్తవమని పాంనూరు రైతులు కోతి రాములు, బిక్షపతి, గొడుగు సారయ్య, తాళ్ళపల్లి దేవయ్య, ఓర్సు రమేష్, పొన్న కుమార్, బీరయ్య, చేరాలు, ఎస్కే మదార్, పెంట్, సలీం, కమాల్, గోరీ, అన్వర్ అన్నారు. సర్వే నంబరు 178, 179లో దాదాపు 40యేండ్ల క్రితమే దారి ఉందన్నారు. సోమిరెడ్డి తాను కొన్న భూమి తక్కువ ఉందని, గతంలో దారి కలుకున్నారని పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు అయిందన్నారు. కాగా మరలా పొన్న కుమార్, బీరయ్య, చేరాలు వద్ద సుమారు 170మంది గ్రామస్థులంతా కలిసి ఆరు గుంటలు రూ. 80 వేలకు ఖరీదుతో కొన్నామని, మరలా ఆ భూమి తనదేనని హద్దు రాళ్లను వేయగా సీపీని కలిసినట్లు తెలిపారు. మ్యాప్ ద్వారా ఎవరికీ భూమి రావాలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి సరి చేయమని స్థానిక సీఐకి సూచించగా న్యాయం జరిగేలా చూశారన్నారు. ఇందులో రాజకీయ నాయకుల ప్రమేయం ఎవరిది లేదని, తమకు జీవనోపాధియగు నల్లబండ ప్రాంతం, పంట పొలాలకు వెళ్ళే దారిపై ఇలాంటి ఇబ్బందులు సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-పాలకుర్తి

మోడీ వరంగల్ పర్యటన సందర్భంగా పోలీసులు శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజలను మోసం చేసిన మోడీ గో బ్యాక్ నినాదంతో అడ్డుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అరెస్టు అయిన వారిలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదేపాక భాస్కర్ మాదిగ, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, మండల నాయకులు బైరు భార్గవ్, నియోజవర్గ యువజన నాయకులు కమ్మగాని మహేష్ గౌడ్, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమనేని శ్రీనివాసరావు, నియోజకవర్గ యువనా యకులు భూక్యా శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్ కుమార్ జాదవ్‌కు ఉద్యోగ సంఘాల ఘన సన్మానం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని ప్రభుత్వ సివిల్ హస్పటల్లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ చేస్తున్న వైద్య సేవలను గుర్తించి వైద్య రత్న అవార్డు ప్రదానం చేయడం అభినందనీయం ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులు బి.వీరు,యం.శివ, బి.భోజ్యా,జి.శ్రీనివాస్, యం.రామచంద్రులు అన్నారు.ఇటీవల వైద్య రత్న అవార్డు పొందిన ప్రభుత్వ వైద్య అధికారి రాజ్ కుమార్ జాదవ్‌ను ఉద్యోగ సంఘాల అధ్వర్యంలో శుక్రవారం శాలువాను కప్పి,పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి కందు నూరి శ్రీనివాస్,ప్రముఖులు శ్రీనివాస్, రాందాస్, సూర్య , చిన్న, రవి, దేవీ లాల్, రాజశేఖర్, గోపాకృష్ణమూర్తి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

ఇన్చార్జి కలెక్టర్ అభిలాష అభినవ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మనఊరు-మనబడి పాఠశాలల పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో మన ఊరు-మనబడి పాఠశాలల్లోని పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మనఊరు-మనబడి పాఠశాలలో మండలాల వారీగా చేపట్టిన రెండవ దశ పనులలో భాగంగా ఎలక్ట్రికల్, ఫ్లోరింగ్, స్లాబ్, కాంపౌండ్, మేజర్, మైనర్ సివిల్ పనులు,టాయిలెట్, డైనింగ్, పెయింటింగ్ పనులు ఎంతవరకు పూర్తయ్యాయని, పూర్తి కాని పనులకు గల కారణాలను అవి ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన పాఠశాలలు ఈ నెల చివరలో ఎన్ని అందుబాటులోకి వస్తాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు చేపట్టిన పాఠశాలల యొక్క పురోగతిని లిస్టును, పాఠాశాలల ఫోటోలతో నివేదికలు రేపు సాయంత్రంలోగా తెప్పించి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వచ్చేవారంలోగా పెయింటింగ్ పనులకు సిద్ధంగా పాఠశాలల నివేదికను ఇవ్వాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు.ఈ సమీక్షలో పంచాయతీ రాజ్ ఈఈ, ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్, డిఈఓ రామారావు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

న్యాయం కోసం పోడు రైతులు అందోళన

నవతెలంగాణ-గార్ల



తెలంగాణ ప్రభుత్వం అర్హులైన పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇస్తామని చెప్పిందని కానీ కొందరు బిఆర్ఎస్ నాయకులు, అధికారులు కుమ్మక్కై పట్టాల పంపిణీలో అవకతవకలకు పాల్పడ్డారని పోడు సాగుదారులు ఆరోపించారు. శేరిపురం పంచాయితీలో పోడు పట్టాల పంపిణీలో అర్హులైన వారికి కాకుండా అనర్హులకు బిఆర్ఎస్ నాయకులు ముడుపులు తీసుకుని పట్టాలు పంపిణీ చేశారని ఆరోపిస్తూ శుక్రవారం సాగుదారులు స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు సాగుదారులు మాట్లాడుతూ పోడు పట్టాలు ఇవ్వాలంటే 5-10 వేల రూపాయలు ఇవ్వాల్సిందే నని బిఆర్ ఎస్ నాయకులు చేతివాటం ప్రదర్శించి ముడుపులు సమర్పించు కున్న వారికి మాత్రమే పట్టాలు పంపిణీ చేశారని ఆరోపించారు.ఎన్నో ఏండ్లుగా పోడు సాగుచేసుకుంటున్న వారికి కాకుండా బిఆర్ఎస్ అనుచరులకు,డబ్బులు ఇచ్చిన వారితో పాటు 20,18 గుంటలు ఉన్న వారికి 4-5 ఎకరాల భూములకు పట్టాలు ఇచ్చారని ఆవేదన వెలిబుచ్చారు.కింది స్థాయి అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై పట్టాల పంపిణీలో అసలైన సాగుదారులకు హక్కు పట్టాలు ఇవ్వకుండా చేతివాటం చూపించారన్నారు. తక్షణమేపట్టాల పంపిణీలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేయాలని డిప్యూటీ తహశీల్దారు వీరన్నకు వినతిపత్రం అందించారు. ఈ అందోళనలో వార్డు సభ్యులు యం.బిచ్చు, శేరిపురం, దుబ్బతండ పోడు సాగుదారులు టి.రాజయ్య, వి.రాజరత్నం, నరసింహారావు, ఎర్రయ్య,చంద్రకళ, సునీత, వెంకటమ్మ, వీరమ్మ, జి.రాంబాయి, సిపిఎం,న్యూడెమోక్రసి,సిపిఐ పార్టీల మండల కార్యదర్శులు కందునూరి శ్రీనివాస్,జి.సక్రు,జె.వెంకన్న, లోకేష్‌లు మద్దతు తెలిపి అందోళనలో పాల్గొన్నారు.

జగదీష్ కుటుంబానికి ఆర్థిక సాయం పట్ల హర్షం

నవతెలంగాణ-ములుగు

దివంగత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఆర్థిక సాయం ప్రకటన పట్ల మల్లంపల్లి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నికాసైనా ఉజ్వల భవిష్యత్తున్న ఉద్యమకారులు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్, వేద సాయి చంద్ అకాల మరణం పొందిన సందర్భంగా వారి కుటుంబాలకు భారత రాష్ట్ర సమితి పార్టీ వెన్నుదన్నుగా నిలిచి వాళ్ళ కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటించినందుకు మల్లంపల్లి బిఆర్ఎస్ పార్టీ హర్షం వ్యక్తం చేశారు. కుసుమ జగదీష్ సంతాప సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, కుసుమ జగదీష్ పేరు మీద మల్లంపల్లి మండలం ఇస్తామని ప్రకటించారు. కేటీఆర్ మల్లంపల్లి మండలాన్ని ప్రకటించి వారి ఆశయాన్ని వారి ఆత్మ శాంతి చేకూర్చాలని కోరారు. అంతేకాకుండా కుసుమ జగదీష్ కుటుంబం రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కాబట్టి వారి కుటుంబానికి నామినేటెడ్ పోస్టు తప్పకుండా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బత్తుజుద్రోణాచారి, గ్రామ పార్టీ అధ్యక్షుడు సంతోష్, గొర్రె కుమారస్వామి, ఎండి చోటే మియా, మొర్రి రాజు, నల్లాల చంద్రమౌళి, శంకర్, కన్నయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రజలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-కొత్తగూడ

ఎల్లవేళలా ఏజెన్సీ ప్రజలకు అండగా ఉంటామని పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ అన్నారు. తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలూరి రాజు కుమారుడు జాశ్వంత్‌కు కంటి గాయం కాగా శుక్రవారం వివిధ కార్యక్రమాలలో భాగంగా మండలంలో పర్యటించిన కొమరం ప్రభాకర్ సాదిరెడ్డి పల్లి గ్రామానికి చేరుకొని జస్వంత్‌ను పరామర్శించి 2000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.

దళితులపై కులవివక్ష పాటించిన దుండగులను కఠినంగా శిక్షించాలి : కేవీపీఎస్ డిమాండ్

నవతెలంగాణ-నర్సింహులపేట

సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండల్ తిమ్మాపూర్ గ్రామంలో దళితులకు సెలూన్ షాపులో ఎస్సీలకు క్షవరం చెయ్యము చెట్టు క్రింద చేస్తామంటూ కులవివక్ష పాటించిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) నర్సింహులపేట మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కేవీపీఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు కురంది సురేష్ మందుల యాకుబ్ శుక్రవారం మండల కేంద్రంలోని జయపురం గ్రామంలో వారు మాట్లాడుతూ దళితుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమాన పరుస్తున్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మరి కొంతమంది పెద్దలు గత నెల 8వ తారీఖున దశాబ్ది దినోత్సవాల సందర్భంగా చెరువు పండుగ భోజనాలు ఏర్పాటు చేసినప్పుడు అన్ని కులాలు చెందిన వారికి సమానంగా భోజనం పెట్టాలి కాని దళితులు మీరు వడ్డీస్తారా అంటూ అవమానపరిచారు. ఈనెల 5వ తారీఖు సెలూన్ షాప్‌కి వెళ్తే ఎస్సీ మాదిగలకు క్షవరం చెయ్యము గ్రామానికి చెందిన కొంతమంది పెద్దలు మీకు గౌరవం ఇవ్వొద్దని చెప్పినారు. అందువల్ల మీకు బయట చెట్టు కింద క్షవరం చేస్తామంటూ వివక్ష పాటించారు. అవమానం భరించలేక చెందిన దళితులు స్థానిక తహశీల్దార్, ఎస్ఐలకు పిర్యాదు చేశారు. 24 గంటలైనా ఎలాంటి చర్య తీసుకోకపోవడంతో తహశీల్దార్ ఆఫీసు వద్ద దళితులు ధర్నా చేయడం నిర్వహించారు. ఈ వివక్షను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలన్నారు.

సీజనల్ వ్యాధులపై సమీక్ష

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలను సారంగా సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది, సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు అధికారులు శుక్రవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం అంతా బాగానే ఉన్నా సమావేశ మందిరంలో అధికారులు ఒకపక్క అవగాహన కల్పిస్తున్న హాజరైన ఇతరాతర అధికారులు సెల్ ఫోన్‌లతో ఎవరి బిజీలో వాళ్లు ఉన్నారు. కార్యాలయానికి వచ్చిన స్థానికులు చూసి ఇది ఏమీ అవగాహన సమావేశం అంటూ ముక్కున వేలేసుకున్నారు. అనంతరం ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి రావడంతో ఎక్కడ వాళ్ళు అక్కడ సెల్ ఫోన్ ఆఫ్ చేసి సమావేశంపై దృష్టి సారించారు.

బీజేపీ నాయకులకు పీసీసీ సభ్యుని సూటి ప్రశ్న

నవతెలంగాణ-కేసముద్రం

బీజేపీ నాయకులూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వరంగల్ సభను జయప్రదం చెయ్యాలని ప్రజలకు పిలుపు నిచ్చిన బీజేపీ నాయకులకు టి పీసీసీ సభ్యుడు గుగులోత్ దస్రు నాయక్ సూటిగా ప్రశ్నలు సంధించారు.ప్రధాని సభను విజయవంతం చెయ్యాలని మీరు మరి ఎన్నికల హామీలతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రధాని చేత చేపించవలసిందిగా బీజేపీ నాయకులకు ఉన్నది అని, బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారం వస్తే దరిద్రా రేఖ దిగువన వున్నా ప్రతి ఒక్కరికి వారి ఖాతాలలో 15 లక్షలు జమ చేస్తాం అని సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అని విభజన చట్టంలో తీర్మానించిన కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ గిరిజన యూనివర్సిటీ ఏమయిందో చెప్పాలని బీజేపీ రాకముందు 400 రూపాయలు వున్నా వంట గ్యాస్ ప్రస్తుతం ఎందుకు పెంచారో అడగాలన్నారు. తెలంగాణలో కెసిఆర్‌తో బీజేపీ ప్రభుత్వం లోపాయకారి ఒప్పందం పెట్టుకొని దేశం లో రాష్ట్రంలో నిరుద్యోగులకు మరియు ప్రజలకు అధిక ధరలకు కారణం కాలేదా అని సూటిగా ప్రశ్నించారు.

ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ

జవహర్ నవోదయ విద్యాలయాలయం వరంగల్ మామునూరు పాఠశాలలో ఆరవ తరగతిలో చదివేందుకు ప్రవేశ పరీక్ష దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బి. పూర్ణిమ ఒక పట్టణంలో తెలిపారు. భారత ప్రభుత్వం మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్నవి. అటువంటి జవహర్ నవోదయ విద్యాలయం వరంగల్ జిల్లాలో మమ్నూరు గ్రామంలోని విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశానికై ప్రకటన జారీ చేయడమైనది. ఇందుకుగాను ప్రస్తుతం ఐదవ తరగతిలో చదువుతున్న విద్యార్థులు, తేదీ 01.05.2012 నుండి 31.07.2014 వరకు, ఈ తేదీల మధ్యలో జన్మించిన వారు అర్హులు. బాలబాలికలందరూ ఈ ప్రవేశ పరీక్షకు అప్లయ్ చేసుకోవచ్చునని తెలిపారు. ఇందుకుగాను విద్యార్థిని/విద్యార్థుల తల్లిదండ్రులు నవోదయ ఆన్లైన్ అప్లికేషన్ను సంబంధిత స్కూల్ హెడ్మాస్టర్ చేత సర్టిఫై చేయించాలని తెలిపారు.

ఇవ్వడం మరిచిన ప్రభుత్వం : టీపీటీఎఫ్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వారీగా ఉద్యోగుల వేతనాలు అందిస్తుందని, ఈనెల ఏడవ తారీఖు వచ్చినా ఇంకా కొన్ని జిల్లాలకు వేతనాలు విడుదల చేయలేదన్నారు. జీతాలు ఇవ్వాలనే విషయం ప్రభుత్వం మర్చిపోయిందా అని ప్రశ్నించారు. బ్యాంక్, రుణాలు నెలవారీ వాయిదాలు గడువు తేదీలోగా చెల్లించకపోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయులు బ్యాంకులకు డిఫాల్టర్లుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వైఖరి సరైనది కాదని, సకాలంలో వేతనాలు అందించవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బలాష్టి రమేష్, సీనియర్ నాయకులు బి.అంజయ్య, మహబూబాబాద్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాచకొండ.ఉపేందర్, సజ్జనం విద్యాసాగర్, ఏ. గోవర్ధన్, బి.సర్దార్, ఎన్. సుధాకర్, ఎస్. శ్రీనివాస్, శ్రీనివాస్, సిహెచ్. శ్రీనివాస్, కోడెం. శ్రీనివాస్, అవునూరి రవి, డి.నరేష్, గోనె. కార్తిక్ పాల్గొన్నారు.

తునికాకు బోనస్ బకాయిలను చెల్లించాలి : రాజేష్

నవతెలంగాణ-గోవిందరావుపేట

వారంలోగా తెలిపాకు కూలీలకు చెల్లించాల్సిన బోనస్ బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొంది రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గొంది రాజేష్ హాజరై మాట్లాడారు. ములుగు జిల్లాలో తునికాకు సేకరణ దారులకు బోనస్ బకాయిలనును వారంలోగా పంపిణీ చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొంది రాజేష్ అన్నారు.2016 నుండి రావాల్సిన తునికాకు బోనస్ బకాయిలను 2023 ఫిబ్రవరి నెలాఖరులోగా చెల్లిస్తామని రాష్ట్ర ప్రధాన అటవీ అధికారి సీసీఎఫ్ హామీ ఇచ్చారని దానికి అనుగుణంగానే ముఖ్యమంత్రి 200 కోట్ల రూపాయలు విడుదల చేసారన్నారు. కానీ ములుగు జిల్లాలో ఇప్పటి వరకు తునికాకు సేకరణ దారుల అకౌంట్ లలో ఒక్క రూపాయి కూడా పడలేదని తెలిపారు. నిర్మల్, మంచిర్యాల, ఆదిలాబాద్, అసిఫాబాద్ జిల్లాలలో బోనస్ చెల్లింపులు జరుగగా ములుగు జిల్లాలో ఎందుకు ఆలస్యం అవుతుందని ఆయన ప్రశ్నించారు. కోట్ల రూపాయలు ఫారెస్ట్ అధికారుల వ్యక్తిగత అకౌంట్‌లలో ఉన్నా వాటిని లబ్ధిదారులకు అందేలా చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఈ వారం రోజుల్లో అందరి కాతాలలో బోనస్ డబ్బులు పడకుంటే తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఫారెస్ట్ కార్యాలయాలను ముట్టడించి ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం సభ్యులు ఓకే సారయ్య కొట్టం కృష్ణారావు,బండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ధోని జన్మదినం సందర్భంగా అన్నదానం

నవతెలంగాణ-ములుగు

భారత క్రికెటర్ మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని జన్మదిన సందర్భంగా జిల్లా కేంద్రంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై లక్ష్మారెడ్డి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెవైయం జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ మాట్లాడుతూ భారత క్రికెటర్ మాజీ కెప్టెన్సీ ఎంఎస్ ధోని జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపుగా 200 నుండి 300 మందికిపైగా పాల్గొన్నారు. అలాగే భారత క్రికెట్ మాజీ కెప్టెన్ గత నెల రోజుల క్రితం రెండు రైళ్లు ఒకదానికి ఒకటి ఢీ కొట్టి ప్రాణాలు కోల్పోయిన పేద ప్రజలందరికీ ధోని తరఫున 60 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. అన్నదాతలు అఖిల్, జక్కుల కుమార్ యాదవ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్, పవన్, రఘు, సిద్ధూ, బన్నీ, వంశీ, సచిన్, రాజేష్, సురేష్, నాగ సాయి, రంజిత్, ప్రవీణ్, శివ, కిరీట్, కిషోర్ తదితరులు 50 మంది పైగా యువ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

ఘనంగా మాదిగ దండోరా 29 వ అవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో శుక్రవారం సూరారం ప్రధాన కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చెన్నూరి మధుకర్ చేతులమీదుగా జెండా ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెస్ఎఫ్ మండల ఇంచార్జీ తూడిచెర్ల దుర్గయ్య మాదిగ హజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఏబిసిడి వర్గీకరణ సాధించి తీరుతామని జరగబోయే పార్లమెంటు సమావేశాలలో బిజెపి ప్రభుత్వం పెద్దలు నరేంద్ర మోడీ అమిషా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పార్లమెంటులో బిల్లు పెట్టే విధంగా చొరవ చూపాలని మాదిగలకు మాదిగ ఉప కులాలకు జరుగుతున్న అన్యా యాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని ఏబిసిడి వర్గీకరణ ద్వారానే మాదిగలకు మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సూరారం గ్రామ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడక ప్రతాప్ రెడ్డి మాజీ సర్పంచ్ కొయ్యల మల్లయ్య ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొయ్యల శ్రీనివాస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు తూడిచేర్ల విజయ్ వెంకటేష్ దేవేందర్ కనుకం రాజబాబు జిల్లేల రమేష్ యువకులు తదితరులు ఉన్నారు.

అమరుల ఆశయాల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధిస్తాం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అమరుల ఆశయాల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని ఎమ్మార్పీఎస్ టీఎస్ భూపాలపల్లి మండల అధ్యక్షుడు నెరుపటి అశోక్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ లో మాదిగ దండోరా 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య ఆధ్వర్యంలో మాదిగ దండోరా ఉద్యమంలో అసువులు బాసిన అమర వీరుల త్యాగాలను స్మరించుకుని వారి చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.. అనంతరం మండల అధ్యక్షులు నెరుపటి అశోక్ దండోరా జెండాని ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడెపాక సంజీవయ్య , రాష్ట్ర నాయకులు రేణుకుంట్ల కొమురయ్య ,జిల్లా వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్, జిల్లా అధికార ప్రతినిధి మేకల ఓంకార్ , భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ ,ఘనపూర్ మండల అధ్యక్షులు ఈర్ల చిన్నా , మండల ప్రధాన కార్యదర్శి పసుల కుమార్ , జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి శీలపాక నరేష్ , మండల నాయకులు వైకుంతం,, ఇందిరానగర్ మహిళ కమిటీ సహా 50మంది పాల్గొన్నారు.

మోడీ వరంగల్ సభ విజయవంతం చేయండి

నవతెలంగాణ-మహదేవపూర్

నేడు శనివారం రోజున వరంగల్ నగరంలోని హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరుగు బిజేపి విజయ సంకల్ప సభ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొం టున్నారని ఈ సభను విజయవంతం చేయాలనిబిజేపి జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటన కోరారు .వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి,ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పలుఅభివధి కార్యక్రమాలకు భూమి పూజ చేయనున్నారని అన్నారు.కాజీపేట లో రూ 386కోట్ల వ్యయంతో ఓవర్ వ్యాగన్ వర్క్, రూ 100కోట్లతో వ్యాగన్ తయారీ యూనిట్ కు శంకుస్థాపన చేయనున్నారని,ఈ పరిశ్రమల వల్ల దాదాపు పది వేల మందికి ఉపాధి అవకాశాలు సష్టించవచ్చని అన్నారు.దాదాపు 32 సంవత్సరాల తర్వాత ప్రధాన మంత్రి హెూదా లో నరేంద్ర మోడీ వరంగల్ నగరానికి రానున్నారని,జిల్లా బిజేపి పార్టీ శ్రేణులు,ప్రజలు హాజరై వరంగల్ సభ ను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

టీఎస్ యుఎస్ నాయకులు కామెర గట్టయ్య



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతల రాజు భవనంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ప్రైవేట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సింగరేణిలో కాంట్రాక్ట్ డ్రైవర్ గా పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్మికునికి సీఎం పీఎఫ్ కట్టాలని, పెన్షన్ రికవరీ చేయాలని, బోనస్ ఇవ్వాలని,కనీసం ఎనిమిది గంటలకు 25 వేల జీతం చెల్లించాలనే కండిషన్లకు ఒప్పుకున్న కాంట్రాక్టర్లు ముందుకు రావాలని, లేనిపక్షంలో ఊరుకోవాలి తప్ప కాంట్రాక్ట్ కార్మికులకు డ్రైవర్లకు సీఎం పీఎఫ్ ఇవ్వము రద్దు చేయండి అంటే చట్ట విరుద్ధం, మేనేజ్మెంట్ మీద కేస్ అవుతుందని హెచ్చరించారు. షరతులకు ఒప్పుకొని కాంట్రాక్టర్లు ముందుకు రాని పక్షంలో యాజమాన్యమే జీపులు, బొలేరోలు కొనుగోలు చేసి పర్మనెంట్ కార్మికులకు ఏ విధంగానైతే జీతం ఇస్తున్నారో, ప్రైవేట్ డ్రైవర్లకు కూడా అదేవిధంగా జీతాలు ఇవ్వాలి, అన్ని సౌక ర్యాలు కల్పించాలని సూచించారు. ఈసమావేశం లో నాయకులు దాసరి జనార్ధన్, నామల శ్రీనివాస్, కాసర్ల ప్రసాద్ రెడ్డి, శ్రీధర్,జయశంకర్, లింగయ్య, పులిపాక చంద్రశేఖర్, నరసయ్య, పాల్గొన్నారు.

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఇంటర్ అడ్వాన్స్ డు సప్లమెంటరీ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం 92 శాతం ద్వితీయ సంవత్సరం 90% ఉత్తీర్ణత ప్రభుత్వ జూనియర్ కళాశాల మహాదేవపూర్ ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో మా కళాశాల ప్రథమ సంవత్సరం టాపర్ హైమన్ బైపిసి విభాగంలో 425/440, మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. ఎంపీసీ లో సానియా 447/470, సిఈసీ లో రంగు వినయ్ కుమార్ 361/500, హెచ్ఈసిలో కీర్తి చైతన్య 375 /500 మార్కులు సాధించడం జరిగింది అదేవిధంగా అడ్వాన్స్ సప్లిమెంటరీ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 92 శాతం మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 90% ఉత్తీర్ణత సాధించి భూపాలపల్లి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవడం జరిగింది కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య విద్యార్థులను అభినందించడం జరిగింది ఈకార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాద్ సరిత సదాశివ్ రమేష్ సదానందం సమ్మయ్య సంధ్య శ్వేత రమ విద్యార్థులను అభినందించడం జరిగింది.

ఎడపల్లిలో డ్రైడే.. సీజనల్‌వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ప్రాథమిక కేంద్రం కాళేశ్వరం పరిధిలోని ఎడపల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి వివిధ అనారోగ్య సమస్య లకు మందులు పంపిణీచేయటం జరిగింది. అదేవిదంగా ఈ వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవలసిన విషయాలపై గ్రామప్రజలకు అవగాహనా కల్పిసూ డ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి చిన్నమల్లయ్య , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్‌యం హేమలత, వెంకటమ్మ, ఆశా వర్కర్స్ శైలజ, మల్లేశ్వరి, మాదవి అంగన్వాడీ వర్కర్స్ జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మూత్రపిండాల వ్యాధిగ్రస్తుడికి చేయూత

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని ఎడపల్లికి చెందిన కన్నూరి గట్టయ్య రెండు కిడ్నీలు చెడిపోవడంతో గత కొన్నేళ్లుగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. గురువారం డయాలసిస్ చేయించుకోవడానికి బ్లడ్ అవసరం కావడంతో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారిని ఆశ్రయించడంతో వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి కొంత ఆర్థికసాయం చేసి అలాగేవారి మిత్రుడు చేగుర్తి శ్రీనివాస్ హనుమకొండలోని బ్లడ్‌బ్యాంక్‌కు వెళ్లి బ్లడ్ ఇవ్వడం జరిగింది. ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబారతి, పోషణ చింతకింది రాజు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

గాజులగట్టు సర్పంచ్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని గాజుల గట్టు గ్రామపంచాయతీ సర్పంచ్ పడిగే వసంత , ఉప సర్పంచ్, లికట్ట వెంకన్న గౌడ్‌లను సస్పెన్షన్ ఎత్తివేస్తూ కలెక్టర్ శశాంక ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో గ్రామపంచాయతీలో జరిగిన పలు ఆరోపణల నేపథ్యంలో సస్పెన్షన్ చేశారు. ఆరు నెలలు పూర్తయినందున తిరిగి సర్పంచ్‌గా కొనసాగించుటకు గూడూరు మండల పరిషత్ కార్యాలయంలోఎంపీఓ చంద్ర మోహన్ సూపర్డెంట్ కరణ్‌సింగ్‌చేతులమీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పడే వసంత, ఉప సర్పంచ్ వెంకన్న కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో గూడూరు సర్పంచ్ నునావత్ రమేష్, ఎంపీ టీసీ కత్తి స్వామీలు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీపాల్ రెడ్డి లు పాల్గొ న్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని పలు గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది జేఏసీ ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు పలు డిమాండ్స్ తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ ధర్నా కు గూడూరు కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్, మాజీమండల అధ్యక్షులు, జిల్లా నాయకులు కత్తి స్వామి, రాష్ట్ర మైనార్టీ నాయకులు యాకుపాషా ,మండల ప్రధాన కార్యదర్శి శ్రీపాల్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి రసూల్ పాల్గొన్నారుగూడూర్ మండల పరిదిలోని గ్రామపంచాయతిల సిబ్బంది వారి డిమాండ్ కోరకు సమ్మె చేపట్టగా కాంగ్రేస్ పార్టి అద్వర్యంలో అక్కడికి వేళ్ళి వారికి సంఘీభావం తేలియచేస్తు వారికి కాంగ్రేస్ పార్టి అండగా ఉంటదని హామీనిచ్చారు.

జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి





నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడుతూ... గ్రామాలైన వార్డులైన కాలనీలైన బస్తీలైన ప్రజలు అనారోగ్యాలకు దూరంగా ఆరోగ్యాలకు దగ్గరగా ఉంటున్నారు అంటే గ్రామపంచాయతీ కార్మికులు చేసేటువంటి శుభ్రత కారణంగానే అన్నారు. అనారోగ్యాలకు మానవ ప్రాణాలకు హాని కలిగించే అటువంటి చెత్తను తీసుకెళ్లి దూరంగా వేస్తూ వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పనిచేస్తున్నటువంటి కార్మికులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి కార్మికులు సమ్మెకు దిగడానికి కారణం ప్రభుత్వాల నిర్లక్ష్య వ్యవహార శైలే అని అద్దం పట్టినట్టుగా కనబడుతున్నదన్నారు. రాష్ట్రంలో పాటించే క్లీన్ అండ్ గ్రీన్ తెలంగాణ స్వచ్ తెలంగాణ అయినా కేంద్రం చెప్పే స్వచ్ఛభారత అయిన గ్రామపంచాయతీ కార్మికులు చేస్తేనే అవుతుందన్నారు. పుట్టకూటి కోసం చేస్తున్నటువంటి ఉద్యోగానికి భద్రత లేకపోవడం వారికి అభద్రతా భావాన్ని కలుగజేస్తుందని వారి కోరినై గొంతమ్మ కోరికలు కాదని వారి న్యాయమైన డిమాండ్లు 51 జీవోను రద్దు చేయాలి 60వ జీవోను అమలు చేయాలని, ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఎవరైనా వయసు మళ్ళిన వాళ్ళు ఉంటే వారి స్థానంలో ఆ కుటుంబం నుంచి ఒకరికి అవకాశం కల్పించాలని, న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం దష్టి సారించి వాటి అమలుకు మార్గదర్శకాలను చేయాలని కార్మికుల పొట్ట నిప్పేతందుకు ప్రభుత్వాలు కషి చేయాలని ఆయన కోరారు.లేనిపక్షంలో విద్యార్థి యువజన ప్రజా బహుజన సంఘాలను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉదతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ చొప్పదండి స్వర్ణలత, కో కన్వీనర్ గడ్డం కవిత, జిల్లా కమిటీ సభ్యులు ప్రత్యూష, జ్ఞానేశ్వరి, జ్యోతి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి: గ్రామపంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్ లను వెంటనే నెరవేర్చాలని గ్రామ పంచాయతీ సిబ్బంది డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జిపి ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు భైరగోని కుమారస్వామి ఆధ్వర్యంలో జిపి ఉద్యోగులు చేపట్టిన రెండో నిరవధిక సమ్మెకు జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ ముల్లిబ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిపి ఉద్యోగుల అందరిని పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని పి ఆర్ సి లో నిర్ణయించిన 19 వేల వేతనం చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15600 పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్లు డ్రైవర్లు కారోబర్లు కు 19500 చెల్లించాలని జీవో నెంబర్ 51ని సవరించి మల్టిపుల్ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సిబ్బందికి ఏదైనా ప్రమాదం జరిగి మరణించిన కుటుంబానికి 10 లక్షల నష్ట పరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలని ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులు మంజూరు చేసి 8 గంటల పనివిధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈకార్యక్రమంలో జిపి కార్మికులు జగన్నాథం,రాజయ్య,రాయమల్లు,రమేష్, సత్యనారాయణ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు: తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేయాలని జిపి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 2వ రోజుకు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో బాంగంగా జయశంకర్ జిల్లా మలహర్ రావు మండల కేంద్రం లో కారోబార్ సిబ్బంది సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించిన తాడిచర్ల గ్రామ వార్డు మెంబర్ బండి స్వామి గారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర జేఏసీ కన్వినర్ సాదుల శ్రీకాంత్,మండల గౌరవ అధ్యక్షులు అజ్మాత్ అలీ, అధ్యక్షులు కనుకుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కారోబార్ లు కుమార్, బాపు, తిరుపతి, రవి, సిబ్బంది రాజయ్య మల్లయ్య, మొగిలి, లచ్చమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్‌లో...

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలోచేస్తున్న నిరవధిక సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని బియస్పి మంథని నియోజక వర్గ ఇన్చార్జి కందుగుల రాజన్న అన్నారు. గురువారం మహదేవ్ పూర్ మండలం కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెలోశుక్రవారం పాల్గొని మాట్లాడుతూ వేకువజామునే పార, పరక,చీపురు చేతబట్టి రోడ్లు ఊడ్చి,మురికి కాలువల్లో చెత్తాచెదారాన్ని నెత్తికెత్తుకునే పేదల కష్టాలు ముఖ్యమంత్రి కేసీఆర్ కు పట్టవన్నారు.పారిశుద్ధ్య కార్మికుల శ్రమకు తగ్గ ప్రతిఫలం అందించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ కేవలం ఫోటోల కోసమే పారిశుద్ధ్య కార్మికులలాగా చీపురు పట్టుకొని ఫోటోలకు పోజులిస్తున్నారు, కానీ కార్మికుల సమస్యలు తీర్చడంలేదని విమర్శించారు. కార్మికులకు ఈఎస్ఐ వైద్యం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. రెక్కడితే గాని డొక్కాడని పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలను పాలక ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సెక్రటేరియట్ కు రాకుండానే నెలకు 3,36,000 వేల రూపాయల జీతం తీసుకుంటున్నారన్న ఆయన పారిశుద్ధ్య కార్మికులకు మాత్రం జీతాలు సకాలంలో చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వారి ప్రధాన డిమాండ్లు అయినటువంటి కనీస వేతనం 25000 పెంచాలి.

ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి 10 లక్షల పరిహారం ప్రభుత్వం ఇవ్వాలి, జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి, ఆదివారాలు పండగలకు సెలవుదినాలు కేటాయించాలి. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు తెలంగాణలో బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదటి సంతకం గ్రామపంచాయతీ, పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గౌరవవేతనం అందిస్తామని అన్నారని పేర్కొన్నారు నిత్యం శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికుల కష్టాలు తీర్చే ఏకైక పార్టీ బీఎస్పీనేనన్నారు. వచ్చే ఎన్నికల్లో కార్మికుల ఓట్ల కోసం అనేక హామీలు గుప్పిస్తారని, వాటిని నమ్మి ఆధిపత్య పార్టీలకు ఓట్లు వేసి మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ ఎండీ అమీన్ .మహాదేవ్ పూర్ మండల అధ్యక్షుడు ఎండీ అహ్మద్ ఖాన్ , కాటారం మండల అధ్యక్షులు బొడ్డురాజాబాపు నాయకులు బిక్షపతి పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు





నవతెలంగాణ-కాటారం

కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో నరేంద్ర మోడీ దిష్ట బొమ్మను కాటారం కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొని మాట్లాడారు భారత్ జూడయాత్రతో వస్తున్న ప్రజా ఆదరణ చూడలేక పాత కేసులు సాగుకు చూపి వారి లోకసభ సభ్యత్వాన్ని రద్దుచేసి గుజరాత్ హైకోర్టులో అప్పిలుకు అవకాశం ఇచ్చి నేడో తిరస్కరణ గురి చేయడం ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛను హరించడమే నాని అన్నారు. ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు మోడీ ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కోర్టులకు పూర్తిగా స్వేచ్ఛ ఇచ్చారని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు రాబోయే రోజుల్లో తిరస్కరిస్తారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం సిబిఐ, ఈడి, ఐటి ఉపయోగించుకొని ప్రతి పక్ష నాయకులపై భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, టిపిసిసి మహిళా కార్యదర్శి మాజీ జెడ్పిటిసి ఆంగోత్ సుగుణ, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, జడ్పిటిసి లింగమల్ల శారద, గూడాల అరుణ, సర్పంచులు జంగిలి నరేష్, కోడి రవికుమార్, రఘురాం నాయక్, ఎంపీటీసీ రూప ఓం సింగ్, చీమల రాజు, మేడిపల్లి కిరణ్, కొట్టే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గణపురంలో...

రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని గణపురం మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ప్రధాని మోడీ దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. రాహుల్ గాంధీ కేరళ ఎన్నికల సందర్భంగా మాట్లాడిన చిన్న విషయాన్ని తీసుకుని వారిపైప్రధాన మంత్రి పరువునష్టం కేసు ను అక్రమంగా పెట్టి పార్లమెంటు సభ్యత్వాన్ని అక్రమంగా రద్దు చేపించడం సరికాదన్నారు కోర్టులో వారిని అరెస్ట్ చేయమని న్యాయవ్యవస్థను కోరడం సరికాదన్నారు. అదేవిధంగా కక్ష సాధింపు చర్యలో భాగంగా రాహుల్ గాంధీని అక్రమ కేసులతో ఇబ్బందులకు గురి చేస్తే ధర్నాలతో రాస్తారోకోలతో నిరసన వ్యక్తం చేస్తామని అవసరమైతే పార్లమెంట్ భవనాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్. వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువనసుందర్. గ్రామ శాఖ అధ్యక్షులు ఓరంగంటి కష్ణ , మండల నాయకులు బుద్ధారం గ్రామ సర్పంచ్ గండ్ర ఆగం రావు, గాంధీనగర్ సర్పంచ్ మాదం మమతా సుధాకర్ లక్ష్మారెడ్డి పల్లి సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి,బీసీ సెల్ మండల అధ్యక్షులు మేడిపల్లి రాజు గౌడ్ పోతరాజు సురేష్, తోట కుమారు, దూడపాక దుర్గయ్య, మామిళ్ళ మల్లికార్జున్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ జోడు ప్రదీప్,అప్పాల శ్రీనివాస్, నేరెళ్ల రాజు, పెండ్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో...

దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ నేతత్వంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పెరుగుతున్న నేపథ్యంలో రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలుసుకొని నరేంద్ర మోడీ నిరంకుశ దిగజారుడు రాజకీయాలతో రాహుల్ గాంధీ ని ఏ విధంగానైనా ప్రధాని కావద్దని దురుద్దేశంతో కోర్టులో కేసు వేయించి అధికార బలంతో న్యాయ వ్యవస్థని తన గుప్పిట్లోకి తీసుకొని రాహుల్ గాంధీ ఎంపీ స్థానం పై అనర్హత వేటు వేయించి సస్పెండ్ చేయించారని సంబంధం లేని కేసులు బనాయించి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు రానున్న రోజులు బిజెపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయ కులు సిఆర్ పల్లి సర్పంచ్ ముకిరాల మధు వంశీ , మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య , దొడ్డి కిష్టయ్య , చిలుకల రాయకొమురు , బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మహాముత్తారంలో...

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అనర్హత పై స్టే కోసం వేసిన పిటిషన్ ను గుజరాత్ హై కోర్ట్ విచారణకు స్వీకరించకుండా తిరస్కరించింది.ఈ నేపథ్యంలో. పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు. ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో.. యామాన్ పల్లి ప్రధాన కూడలిలో కేంద్ర ప్రభుత్వ వ్యాఖరి ని నిరసిస్తూ. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ని నిరసిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ జయశంకర్ జిల్లా లింగమల్ల శారద దుర్గయ్య పిఏసిఎస్ మాజీ చైర్మన్ ము క్కెర రాజమల్లు గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ వంశిరాజ్,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పక్కల రాజబాబు, రంగు రవీందర్ గౌడ్, %దీజ% సెల్ మండల ఉపాధ్యక్షుడు కొండ గొర్ల అశోక్, మేకల మల్లయ్య, మహాముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు లింగమల్ల రాజయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ కార్యకర్త కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ మరియు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు పురస్కరించుకొని శుక్దంరవారం దండోరా జెండా ఆవిష్కరించడం జరిగింది ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి మూడు దశాబ్దాలు కాలం నుండి సుదీర్ఘంగా ప్రపంచంలో ఇలాంటి ఉద్యమం మరెక్కడ లేదని మాదిగ జాతి కోసం పుట్టిన ఉద్యమం నేడు మహాజన సమాజం కోసం పోరాటం చేస్తూ ఈ దేశంలో ఎక్కడ లేని విధంగా గుండె జబ్బు ఉద్యమం ద్వారా ఆరోగ్యశ్రీ అనే పథకం ప్రారంభమైంది అదే క్రమంలో వికలాంగులు వద్దులు వితంతువులు అను వీరిని కన్నవారే పట్టించుకోకపోతే దండోరా ఉద్యమం వీరికి అండ దండ ఉండి సుమారు 8 సంవత్సరాలు వీరి కోసం పోరాటం చేస్తే ప్రభుత్వాలు కదిలి వికలాంగులకు 4016 వితంతువులకు వద్దులకు 2016 పింఛన్ రావడం అది ఎమ్మార్పీఎస్ ఉద్యమం ధారనే సాధించుకున్నామని ఇలాంటి పోరాటాల ద్వారా సమాజానికి మేలు జరిగిందని ఆ పోరాట స్ఫూర్తి ప్రదాత మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ పోరాటమే ప్రపంచానికి ఒక ఆదర్శమని ఇలాంటి ఉద్యమం మారెక్కడ లేదని . ఎమ్ అర్ పి యస్ అంతిమ లక్ష్యం యస్ సి ల వర్గీకరణ ధ్యేయమని . బెల్లంపల్లి సురేష్ పేర్కొన్నారు అదే క్రమంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది ఉద్యమానికి సహకరించిన వివిధ పార్టీల నాయకులను సన్మానించడం జరిగింది. మంద కృష్ణమాదిగ జన్మదినం సంధ్బంగా కేక్ కట్ చేసి నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీపతి బాపు,ఎం పి పి రాణీబాయ్ జెడ్పీటీసీ గుడాల అరుణ,సింగిల్ విండో ఛైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ పెండ్యాల మమత, ఎం పి టి సి ఆకుతోట సుధాకర్,బి ఆర్ యస్ నాయకులు ఆన్కారి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోట రాజ బాపు బిజేపి పార్టీ మండల అధ్యక్షుడు సిరిపురం, శ్రీమాన్ నారాయణ, ఎం అర్‌పిఎస్ నల్లబూగ దర్మయ్య, లింగాల రామయ్య, లింగాల సమ్మయ్య, మంథని రవితేజ. అయిల్ల సమ్మయ్య, మోతే సాంబయ్య, టౌన్ అధ్యక్షులు చింతకుంట్ల కుమార్ యువ సేన నాయకులు కొలుగురి శ్రీకాంత్, కోలుగురి సుమన్ లింగాల ప్రభుకుమర్, చింతకుంట్ల రాము, నల్లబూగ బిక్షపతి, తుడుందెబ్బ మండక నాయకులు కల్నేని రాములు, నాయకులు పాల్గన్నారు.

జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-గణపురం

గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా జేఏసీ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీధర్ సిఐటియు జిల్లా కార్యదర్శి చెన్నూరు రమేష్ ఏఐటియుసి నాయకులు కుడుదుల వెంకటేష్ డిమాండ్ చేశారు శుక్రవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగులు చేసిన సమ్మె రెండవ రోజుకు చేరుకుంది ఈసందర్భంగా వారికి సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ సాధుల శ్రీకాంత్ మరియు మండల గౌరవ అధ్యక్షులు కర్క రాజమౌలి మండల అధ్యక్షులు చెప్పాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, కారోబార్లు శివుడు రంజిత్ మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, పొన్నం రఘు, సిబ్బంది జెన్నె రాధా, అమత, సమ్మయ్య లక్ష్మి, సంధ్య, సమ్మక్క, రాణి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మృతురాలికి నివాళి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ వాస్తవ్యులు సలాంసాబ్ కుమార్తె నాజ్మీన్ నిన్న రాత్రి అనారోగ్యంతో మరణించగా శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఎసీఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డివారి నివాసానికి వెళ్లి, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆస్థి కోసం అన్నను చంపిన తమ్ముడు

నవతెలంగాణ-వాజేడు

ఆస్తుల కోసం మానవ సంబంధాలను మంటకలుపుతూ, మానవత్వం లేకుండా క్రూరంగా ప్రవర్తిస్తూ దారుణాలకు పాల్పడుతున్నారు. ఆస్థి (భూమి) తగాదాలో తోడబుట్టిన అన్నను ఎలాగైనా అంతం చేస్తేనే పూర్తిగా ఆస్తి సొంతం అవుతుందని దుర్బుద్ధితో పథకం ప్రకారం అదును చూసి కిరాతకంగా కత్తితో అన్నను పొడిచి దారుణమైన హత్య కు పాల్పడ్డాడు తమ్ముడు. వాజేడు మండలం ఇప్పగూడెం గ్రామంలో ఈదారుణమైన ఘటన చోటుచేసుకుంది. వాజేడు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. వాజేడు మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన మృతుడు మోడెం చంటి వివాహం అనంతరం గత ఎనిమిది సంవత్సరాల నుండి ఛతిష్‌ఘడ్ రాష్ట్రం బీజపూర్ జిల్లా మురుదొండ గ్రామంలో అత్తగారింట్లో వుంటున్నాడు. మద్యానికి బానిసై మృతుడు వాజేడు మండలం ఇప్పగూడెం లోని తల్లిదండ్రులు వద్దకు వచ్చి వారసత్వం గా తనకు వచ్చే ఎకరం భూమి విషయం లో మొత్తం భూమి తనకే కావాలంటూ గొడవ చేసేవాడు. భూమి విషయంలో అన్న చేసే ఆకృత్యలకు తట్టుకోలేక తమ్ముడు మోడెం శివాజి ఎప్పటికైనా తన అన్న చంటి నుండి తనకు. తల్లిదండ్రులకు ప్రమాదం ఉందని భావించి, అన్నను చంపడం ద్వారా భూమి మొత్తం తనకు దక్కుతుందని, తన నుండి ప్రమాదం పొంచిఉందని పథకం వేసి అదును కోసం ఎదురు చూడగా, గురువారం రాత్రి మద్యం మత్తులో గొడవకు వచ్చిన అన్న మోడెం చంటిని, తమ్ముడు మోడెం శివాజీ పథకం ప్రకారం పదునైన కత్తితో విచక్షణ రహితంగా పొడవగా రక్తపు మడుగులో కోట్టుమిట్టడుతూ మృతి చెందగా, విషయం తెలుసుకున్న మృతుడి భార్య చత్తిస్ఘడ్ నుండి వచ్చి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాజేడు ఎస్సై అశోక్ తెలిపారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు

నవతెలంగాణ-పెద్దవంగర

చదువుతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని యూత్ ఫర్ సేవా సమితి వరంగల్ గౌరవ సలహాదారు బండారి రమేష్, కార్యనిర్వాహక సభ్యులు మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన నిరుపేద, తల్లిదండ్రులు లేని విద్యార్థులకు రూ. 35 వేలు విలువచేసే పాఠ్య సామాగ్రిని అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు ఆగ్రోజు విజయకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు తమకు తోచిన స్థాయిలో పేదలకు సాయం అందించాలని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు యూత్ ఫర్ సేవాసమితి ప్రతినిధులను, ఉపాధ్యాయుడు రాజలింగం ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదయ్య, వెంకన్న, యాకయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేయాలి



నవతెలంగాణ-పర్వతగిరి

ఎస్సీవర్గీకరణ కోసం కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ మండల నా యకులు బొమ్మెర రాజు, తాళ్ళ రమేష్,జీడి గట్టయ్య,జీడి ప్రసాద్ లు అ న్నారు. మండలంలోని చింత నెక్కొండలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ 29 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంటు లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించి ఆమోదం పొందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గటిక సుష్మా మహేష్,ఎంపిటిసి ముద్రబోయిన సుభాషిణి వాసు,దబ్బెట నాగరాజు తాళ్ల యాకన్న, దబ్బెట వెంకటయ్య, జీడి భాస్కర్, వీరయ్య, నరసింహులు, తాళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే జేఏసీ నాయకుల అరెస్టు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట నందు రైల్వే వ్యాగిన్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన, వరంగల్ జిల్లా పర్యటనకు నేడు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా శుక్రవారం కాజీపేట పోలీసులు తెలంగాణ రైల్వే జేఏసీ నాయకులను అరెస్ట్ చేసి మడికొండ నందు గల పోలీస్ ట్రెనింగ్ సెంటర్ నందు తరలించారు. ఈ సందర్భంగా రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ పలు అభివద్ధి పనుల శంకుస్థాపన కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా గత 11 సంవత్సరాలుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వ్యాగన్ రిపేర్ వర్క్ షాప్, కాజీపేట డివిజన్ కోసం ఎన్నో పోరాటాలు చేసిన తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు మోడీ పర్యటనను వెతిరేకిస్తామన్న భావంతో కాజీపేట పోలీసుల నాయకులను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. అరెస్ట్ అయిన వారిలో చైర్మన్ కొండ్ర నర్సింగరావు, కో కన్వీనర్లు సంతోష్ కుమార్,అనుమాల శ్రీనివాస్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ డివిజన్ పోరాట సమితి నాయకులు కర్ర యాదవరెడ్డి లు ఉన్నారు.

విజయ సంకల్ప సభను జయప్రదం చేయండి

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్

నవతెలంగాణ-పర్వతగిరి

హనుమకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆవరణ లో నేడు జరుగనున్న బిజెపి ప్రభుత్వ విజయసంకల్ప సభకు ప్రధాని మోది రానున్న సందర్భంగా ఉమ్మడి జిల్లా బిజెపి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఆయనతో పాటు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బత్తిని దేవేందర్ నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల హౌస్ అరెస్ట్

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరంగల్ పర్యటన సందర్భంగా శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర మాట్లాడుతూ అరెస్టలతో ఆందోళన లు ఆపలేరు.ప్రజా వ్యతిరేఖ విధానాలను అనుసరించడం ద్వారా అన్నివర్గాల ప్రజలు ప్రభుత్వాల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనకు చరమగీతం పాడేందుకు రోజులు దగ్గర పడ్డాయి అని అన్నారు. అరెస్ట్ ఐన వారిలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్దన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము రమేష్ లను ముందస్తు హౌస్ అరెస్ట్ చేసి పర్వతగిరి పిఎస్ కు తరలించారు.

విశ్వనాథ్‌కు పద్మ శుభాకాంక్షలు



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్రానికి నూతనంగా ఎన్నికైన ఏఐసిసి సెక్రెటరీ విశ్వనాథ్ శుక్రవారం వర్దన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తౌర్రి పద్మ హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లోమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వర్దన్నపేటలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని, పార్టీ పటిష్టతకు తమ వంతుగా కృషి చేస్తున్నానని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం లో అధికారం లోకి రావడం ఖాయమని పద్మ వివరించారు.

పింగళి కళాశాల పూర్వ విద్యార్థిని రూ.1 లక్ష విరాళం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వడ్డేపల్లిలో ఉన్న పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల అల్యూమిని ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విజయలక్ష్మిని ఘనంగా సన్మానించారు. అమెరికాలో ఉంటున్న పింగిలి కళాశాల పూర్వ విద్యార్థిని విజయలక్ష్మి కళాశాలను శుక్రవారం సందర్శించి ఉద్యోగ నైపుణ్యాల శిక్షణ కేంద్రానికి రూ.1 లక్ష విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక మహిళ చదువు కుటుంబానికి వెలుగు అని, మహిళలు ఎప్పుడు విజ్ఞానపరంగా, కార్రీకపరంగా ఉన్నతులుగా ఉండాలని, దానికై ఎల్లవేళలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ మహిళా విద్య ఆవశ్యకతను తెలుపుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత, తాము చదువుకున్న సంస్థలకు సహాయ సహకారాలను అందించాలన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని విజయలక్ష్మిని, సుందర్ రాజ్‌యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య బి.చంద్రమౌళి, ఎస్.రామచంద్ర యాదవ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సుహాసిని, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రామకష్ణారెడ్డి, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ డి.పార్వతి, పూర్వ విద్యార్థి సంఘ సభ్యులు డాక్టర్ జి.రేణుక, డాక్టర్ సబిహా ఫాతిమా, ఎస్.కవిత, రాజశ్రీ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణచట్టబద్ధత ఎప్పుడో చెప్పండి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత ఎప్పుడు చేస్తారో చెప్పండి అని ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కష్ణ మాదిగ ప్రశ్నించారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని వరంగల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగ మాట్లాడారు. మొట్టమొదటిగా ప్రధానమంత్రి హోదా ఓరుగల్లు కు వస్తున్న సందర్భంగా ప్రధాని మోదీ చారిత్రాత్మక చరిత్ర కల వరంగల్ కి రావడాన్ని మేము స్వాగతిస్తున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లాకు మొదటిసారి వస్తున్నాడు ,రామప్పకి గుర్తింపు తీసుకురావడంలో కిషన్ రెడ్డి పాత్ర గొప్పది వరంగల్ కి ఎన్నో పెండింగ్ సమస్యలు. ఎయిర్ పోర్ట్ అంశంతో పాటు చాలా సమస్యలు వున్నాయి..మోడీ ఉపన్యాసంలో వరంగల్‌కి కేటాయింపులు ఇవ్వాల్సిందిగా వరంగల్ పౌరుడిగా కోరుకుంటున్నామన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ 29 సంవత్సరాల నుండి పోరాటం చేస్తుంది. ఎస్సీ వర్గీకరణ అంశం కేంద్రం దష్టిలో వున్నది. వరంగల్ పౌరుడిగా...వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు చట్టబద్దత కల్పించాలని మోడీకి విజ్ఞప్తి చేస్తున్నాను ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కూడా.. %బాజ% వర్గీకరణ అంశాన్ని బలపర్చాయని గుర్తు చేశారు ఎల్‌కే.అద్వానీ, మన్మోహన్సింగ్, సుష్మాస్వరాజ్, రాజనాథ్ సింగ్,యోగి ఆదిత్య నాథ్,వెంకయ్య నాయుడు కూడ ఏస్ సి వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని అన్నారు.అమిత్ షా కర్ణాటక ఎన్నికల సందర్భంగా ఎస్సీ వర్గీకరణ చేయాలని అన్నారని వర్గీకరణ అంశం పై మోడీ ..నేనే ప్రధాని అభ్యర్థి అని తిరుగుతున్న సందర్భంగా 2013 ఆగస్ట్ 11 న హైదరాబాద్ నందు మాతో 20 నిమిషాలు మాట్లాడి ఖచ్చితంగా ఎస్సీ వర్గీకరణ చేస్తానని మకు హామీ ఇచ్చి 10 సంవత్సరాలు అయ్యిందని తెలిపారు. 2016 నవంబర్ 28 న లక్షలాది మందితో మేము బహిరంగ సభ నిర్వహిస్తున్న సందర్భంగా వెంకయ్య నాయుడు వర్గీకరణ ఆవశ్యకత ఉన్నది అని..నేను మాట్లాడుతాను అని మాకు హామీ ఇచ్చారని స్పష్టం చేశారు.

ఒక ప్రధానిగా మీరు ఇచ్చిన హామీనిమీరుపట్టించుకోకపోతే..సామాన్యులు మీ మాటను ఎలా విశ్వసిస్తారు అంత్యోదయ పండిట్ దీన్ దయాల్ స్ఫూర్తితో మీ పార్టీ దేశంలో ఇంత గొప్పగా ఎదిగింది. కిషన్ రెడ్డి కి మా విజ్ఞప్తి. మా సమస్య గురించి మీకు తెలుసు..మూడవసారి మీరు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అయ్యారు ఎస్సీ వర్గీకరణను పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలితెలంగాణాలో జరిగే ఎన్నికల ముందే వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే మీకు అనుకూలంగా ఉంటాము బిల్లు ప్రవేశకపెట్టకపోతే రాజకీయంగా మాకు అనుకూలమైన నిర్ణయము మేము తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ ప్రధాని మోడీ, వెంకయ్యనాయుడుతో ఉన్న ఫోటోలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్, గోవిందు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెస్పీ నాయకులు మంద కుమార్ మాదిగ, వేల్పుల సూరన్న మాదిగ, గొర్రె బిక్షపతి, మంద రాజు మాదిగ, ఈర్ల కుమార్ మాదిగ, బీర్ మహేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పురోగతిలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి

సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-సంగెం

గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధికారులను,ప్రజాప్రతినిధులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాలలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులు,సమస్యలపై వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో గ్రామాల వారిగా సమీక్షించారు. వ్యవసాయ శాఖ వానాకాలం 2023 లో వరి 150, పత్తి 14900,మొక్కజొన్న 1075,కంది 65,పసుపు 275 ఎకరాల్లో సాగులో ఉందని అన్నారు.అలాగే రైతుబంధు పథకం 14907 మంది రైతులకు గాను రూ.13కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో డబ్బులు ప్రభుత్వం జమచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలో వివిధ కారణాలతో మతిచెందిన రైతు కుటుంబాలకు రైతుభీమా నామినీలకు రూ10కోట్ల 20లక్షలు అందజేయడం జరిగిందన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెక్కులు త్వరలోనే అందజేస్తామని తెలిపారు.రైతులకు అండగా సిఎం కేసీఆర్ ఉన్నారని వారి అభివద్ధికి ప్రభుత్వం ఎంతో కషిచేస్తున్నదని అన్నారు.రైతులకు కావాల్సిన ఎరువులు,పురుగుల మందుల నివేదిక సిద్ధం చేసి స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.రైతు పండించిన పంట ఏనాడు ఏ ప్రభుత్వం కొనుగోలు చేయలేదని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు ధాన్యం అమ్మకాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవద్దని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర పెట్టి ధాన్యం కొనుగోలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దని అన్నారు. ఒక్క సంగెం మండలంలోనె యాసంగి వరి ధాన్యం 7682 క్వింటాళ్ల ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగింది.భూమి కలిగిన ప్రతి రైతు రైతు బీమా ఆన్లైన్ చేసుకోవాలని రైతులను కోరారు.

గత ప్రభుత్వాల హయాంలో కరెంటు ఉంటే ఒక వార్త కానీ తెలంగాణ ప్రభుత్వం హయాంలో కరెంటు పోతే ఒక వార్త విద్యుత్ రంగంలో అనతి కాలంలోనే ఎంతో పురోగతి సాధించిన ఘనత మన ప్రభుత్వానిది.ఆ ఘనత సిఎం కెసిఆర్ కి దక్కుతుందన్నారు.నేడు గ్రామాలలో,పట్టణాలలో,వ్యాపార,వ్యవసాయ రంగాల్లో 24 గంటల విద్యుత్ సరఫరా వెనక సిఎం కేసీఆర్ గారి కషి ఎంతో ఉంది.రైతుల భావుల కాడ మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుంటే రైతులకు 24గంటల ఉచిత కరెంట్ అందిస్తున్న ఘనత మన సిఎం గారిదన్నారు.గ్రామాలలో అధికారులు సందర్శించి గ్రామాలలో ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కషి చేయాలన్నారు.అలాగే గవిచేర్ల గ్రామంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసుకోబోతున్నట్లు తెలిపారు. పురోగతిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పల్లె దవాఖనలు) నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు.వర్షాకాలంలో ప్రబలిల్లే వ్యాధులపై గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

పల్లారుగూడలో నూతన పీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రతిపాదనలు, ఖాళీగా ఉన్న ఎఎన్ఎం,ఆశాల గ్రామాల వివరాలు అందచేయాలని ఆదేశించారు. మనఊరు - మనబడిలో 17 పాఠశాలను ఎంపిక చేసుకోవడం జరిగిందని తెలిపారు.16 పాఠశాలల పనులు పురోగతి ఉన్నాయని త్వరలోనే ప్రారంభం చేసుకుంటామని తెలిపారు. ఇంకా ప్రారంభం చేయని పాఠశాల పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు.మండలంలోని అన్ని పాఠశాలలలో విద్యార్థులకు యూనిఫారంలు, పుస్తకాలు పంపిణీ చేసుకున్నామని తెలిపారు. మండలంలో పురోగతిలో ఉన్న గ్రామపంచాయతీ భవనాలు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.ఇంకా నిర్మాణ పనులు ప్రారంభించని గ్రామాల్లో వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు.అలాగే మండలంలో 7 మహిళ భవనాలు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసుకున్నామని,మహిళ భవనాలు నిర్మాణ పనులు ప్రారంభం చేయాలన్నారు.

ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని చెరువులు తిరిగి తూములు, షట్టర్లు, మత్తడిలను పరిశీలించాలని ఆదేశించారు.ఏమైనా చెరువుల మరమ్మత్తులు ఉంటే వెంటనే చేపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి,జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు నరహరి, వైస్ ఎంపీపీ బుక్కమల్లయ్య,జిల్లా సర్పంచుల ఫోరంఅధ్యక్షుడు పూలుగు సాగర్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు, సర్పంచులు గన్ను శారద సంపత్, రజిని రాము, కోడూరి రజిత రమేష్, ఏకాంబరం వెంకటేశ్వర్లు, యిజ్జగిరి స్వప్నఅశోక్, సట్ల రాజు, పోతుల ప్రభాకర్, ఎంపీటీసీలు కట్ల సుమలత, కొనుకటి రాణిమొగిలి,వీరమ్మ, ఇంచార్జి తహసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, ఎంపీఓ కొమురయ్య, ఏ ఈ రమేష్, వెటర్నరీ డాక్టర్ వల్లే రాజు, వైద్యాధికారి అశోక్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలపై ప్రధాని మోడీకి ప్రేమ లేదు

ప్రధాని మోడీ పర్యటనపై కూనంనేని సాంబశివరావు ఫైర్

మోడీ రాకపై హనుమకొండలో సీపీఐ భారీ నిరసన ప్రదర్శన, ధర్నా

కూనంనేని, తక్కళ్లపల్లి సహా సీపీఐ నాయకుల అరెస్ట్



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్ర విభజనహామీలు అమలు చేయని ప్రధాని నరేంద్ర మోడీకి తెలంగాణలో అడుగు పెట్టే అర్హత లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వరంగల్ లో ఈ నెల 8న ప్రధాని నరేంద్రమోడీ పర్యటన నేపథ్యంలో మోడీ పర్యటనను నిరసిస్తూ సిపిఐ హనుమకొండ, వరంగల్ జిల్లా సమితిల ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ కార్యాలయం నుండి ఏకశిలా పార్కు వరకు ప్రదర్శన నిర్వహించిన అనంతరం ఏకశిలా పార్కు ఎదుట వందలాది మంది సిపిఐ కార్యకర్తలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ విభజన చట్టంలో పేర్కొన్న హామీలు అమలు చేయకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయంతో పాటు రాష్ట్రంలోని కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని అన్నారు.

నేడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికే కాజీపేటలో ఉన్న పీరియాడికల్ వ్యాగన్ ఓవర్ హాలింగ్ వర్క్ షాప్ స్థానంలో వ్యాగన్ రిపేర్ సెంటర్ అని, తాజాగా వ్యాగన్ మ్యానిఫాక్చరింగ్ యూనిట్ అని చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహరాష్ట్ర లాతూర్ లో, గుజరాత్ లో కోచ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేశారని, విభజన చట్టంలో పేర్కొన్న కోచ్ ఫ్యాక్టరీని కాజీపేటలో ఎందుకు నెలకొల్పలేదని ప్రశ్నించారు.కోచ్ ఫ్యాక్టరీని మరుగున పరిచేందుకే కేవలం 521 కోట్లతో పీరియాడికల్ ఓవర్ హాలింగ్ (పిఓహెచ్)ను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివద్ధిపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని, కేవలం ఎన్నికల లబ్ధి కోసమే కాజీపేటలో వ్యాగన్ యూనిట్ పేరుతో మభ్యపెడుతున్నారని విమర్శించారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ వస్తే ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేవని, గిరిజన యూనివర్సిటీ ద్వారా గిరిజన విద్యార్థులకు మేలు జరిగేదని అన్నారు. వరంగల్ లోని మామునూర్ ఏయిర్ పోర్టును అభివద్ధి పరచలేదని, గడిచిన తొమ్మిదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమనూ వరంగల్ లో ఏర్పాటు చేయలేదని అన్నారు. విభజన హామీలపై తాము ఇప్పటికే ప్రజాపోరుయాత్ర నిర్వహించామని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కూడా రోడ్డెక్కాలని, అన్ని పార్టీలు కలిసి కేంద్రాన్ని నిలదీయాలని అన్నారు. తమకు రాజకీయ దురుద్దేశం లేదని, ప్రజల కోసమే ఉద్యమిస్తున్నామని, రాజ్యాంగ పద్ధతులలో శాంతియుత నిరసన తెలుపుతున్నామని చెప్పారు.

ఈ సందర్భంగా సిపిఐ కార్యకర్తలు గో బ్యాక్ నరేంద్ర మోడీ అంటూ, విభజన హామీలు నెరవేర్చాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పోలీసులు ధర్నా చేస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు సహా సిపిఐ నాయకులను అరెస్టు చేసి సుబేదారి పోలీస్‌స్టేషనుకు తరలించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ, వరంగల్ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి,మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు మారుపాక అనిల్ కుమార్, మండ సదాలక్ష్మి, ఆదరి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, గన్నారపు రమేష్, గుండె బద్రి, మునగాల బిక్షపతి,కొట్టెపాక రవి, బాషబోయిన సంతోష్, ల్యాదెళ్ల శరత్, మాలోతు శంకర్, మంచాల రమాదేవి, కండె నర్సయ్య, దేవా, దస్రూ తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించేలా మోదీ బహిరంగ సభను సక్సెస్ చేద్దాం

హన్మకొండ జిల్లా నేతల సమావేశంలో బండి సంజయ్



నవతెలంగాణ-హన్మకొండ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చాలా గొప్ప మనిషి. నిరంతరం ప్రజల కోసం పరితపించే వ్యక్తి రాత్రింబవళ్లు కష్టపడే నాయకుడు. రేపు ఓకేరోజు మూడు రాష్ట్రాల్లో పర్యటించి బహిరంగ సభలు నిర్వహించబోతున్నారు. అందులో భాగంగా తెలంగాణలోని హన్మకొండలో జరగబోయే బహిరంగ సభను కనీవినీ ఎరగని రీతిలో సక్సెస్ చేసి చరిత్ర సృష్టించాలి"అని బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బహిరంగ సభల్లో కొందరు టీఆర్ఎస్ నేతలు పెయిడ్ ఆర్టిస్టులను ప్రత్యేకంగా పట్టి జై జై అంటూ నినాదాలు చేయించుకుంటూ ప్రచారం చేసుకుంటున్నారని... అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం హన్మకొండ జిల్లా ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ సమావేశమయ్యారు. జిల్లా అధ్యక్షులు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, జిల్లా ఇంఛార్జ్ మురళీధర్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్నీ సుభాష్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి విస్తరణ పనుల కోసం రూ.2146 కోట్లు కేటాయించారు. నాదే పెద్ద బడ్జెట్. నేను కరీంనగర్‌లోనే బహిరంగ సభ పెట్టొచ్చు కానీ గుజరాత్ లో పవర్ ఇంజిన్ తయారు చేసేలోకో యూనిట్ ఉంది. ఇక్కడ వస్తువులు తీసుకుపోయే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయబోతున్నాం. దీనివల్ల వేలాది ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వస్తాయని తెలిపారు. అయినప్పటికీ దీనిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయి. గతంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం వరంగల్ జిల్లాకు చేసిందేమీ లేదు. బీఆర్ఎస్ ఈ జిల్లాలో పెద్ద పరిశ్రమలు తెచ్చిందేమీ లేదు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. అందుకు వేదికగా జరగబోయే ప్రధాని మోదీ బహిరంగ సభకు కనివినీ ఎరగని రీతిలో ప్రజలను సమీకరించాలి. నిర్ణీత సమయానికంటే ముందే వచ్చి సక్సెస్ చేయాలని కోరారు.

జీపీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ, కేవీపీఎస్ సంఘీభావం



నవతెలంగాణ-పలిమెల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక మండల అధ్యక్షులు కలుగూరి నాగయ్య ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ కార్మిక, ఉద్యోగ సమ్మెకు సిఐటియు రాష్ట్ర నాయకులు బందు సాయిలు, కెవిపిఎస్ జిల్లా నాయకులు శ్రీధర్ హాజరై కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బందు సాయిలు గారు మాటాడుతూ గత రెండురోజులుగా గ్రామపంచాయతీ ఉద్యోగ,కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె జరుగుతుందని ఈ సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం అనేక రకాల కుటిలమైన ప్రయత్నాలు చేస్తున్నదని,ఆ ప్రయత్నాలు మానుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిఐటియూ పక్షాన డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను విచ్ఛిన్నం చేయడం కోసం పోటీ కార్మికులను పెడతామనే ప్రయత్నాలు చేస్తున్నారని ఒకవేళ పోటీ కార్మికులను పెట్టినట్లయితే గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద మొత్తంలో అడ్డుకుంటారని, ఆందోళనలు చేస్తారని, ఎమ్మెల్యే, ఎంపీ కలెక్టర్, ఆఫీసులను దిగ్బంధం కార్యక్రమం చేస్తామని అలాంటి చర్యలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని, వారి కోరికలు న్యాయమైన డిమాండ్లని, కనీస వేతనం పిఎఫ్,ఈఎస్ఐ, గ్రాట్యూటి,ఇన్సూరెన్స్ మొదలైన సౌకర్యాలు కల్పించాలని, జీవో 60 ప్రకారం తగిన వేతనం, అమలు చేయాలని, డిమాండ్స్ నెరవేర్చకపోతే సమ్మెను మరింత ఉధతం చేయాలని, దీనికి మా కేవీపీఎస్ మద్దతుగా ఉంటుందని కేవీపీఎస్ జిల్లా నాయకులు శ్రీధర్ అన్నారు.ఈ సమ్మెకు మండలంలోని అన్నీ గ్రామ పంచాయతీల ఉద్యోగ, కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-సంగెం

మండలంలోని మొండ్రాయిలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు పరికి యాకయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎ స్ 29వ ఆవిర్భావ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడు మందకష్ణ మాదిగ 59వ జన్మదిన వేడుకలు కూడా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ యువసేన వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మాదిగ జాతి కులం పేరు చెప్పుకోవడానికే బాధపడుతూ, భయపడుతూ సిగ్గుపడుతూ మేం దళితులమని, హరిజనులమని, క్రైస్తవులమని చెప్పుకునే రోజుల నుండి నేను మాదిగను అని తలెత్తుకొని గర్వంగా చెప్పుకునే స్థితికి దండోర ఉద్యమ నాయకుడు మందకష్ణమాదిగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడ కుమారస్వామి, ఎంపీటీసీ కొనకటి రాణిమొగిలి, గొల్లపల్లి సర్పంచ్ మెరుగు మల్లేష్, వడ్లకొండ వాసు, అనుముల ప్రతాప్, వేల్పుల సూరయ్య, వార్డ్ మెంబర్ పరికిఎలిషబలయ్య,మాజీ ఎంపిటిసి కర్దూరి సంపత్, భద్రయ్య, కేశవులు, శీను, చిరంజీవి,యుగంధర్, దామోదర్, కుమారస్వామి, చంద్రమౌళి ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి, బీఆర్ఎస్ రెండు ఒక్కటే : కాంగ్రెస్



నవతెలంగాణ-ఐనవోలు

కాంగ్రెస్ పార్టీ వర్దన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి నమిండ్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు నరసింహులగూడెం, ములకల గూడెం, ఒంటిమా మిడిపల్లి గ్రామాల బూత్ ఇంచార్జ్ కొత్తూరు సునీల్ ఆధ్వర్యంలో జరిగిన నరసింహులగూడెం గ్రామ బూత్ ఇన్చార్జిలు ముఖ్య కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మెట మహేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ నాయకులు కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని పిలుపు నిచ్చారు. బిజెపి, బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలించి దోచుకొని లోపాయికారి ఒప్పందాలతో ప్రజలను మభ్య పెట్టే విధంగా మాట్లాడుతున్నారు. కార్పొరేట్ సంస్థలతో నరేంద్ర మోడీ, కాంట్రాక్టర్లతో కెసిఆర్, దేశాన్ని, రాష్ట్రాన్ని దోచుకోవడంలో బిజెపి, బీఆర్ఎస్ దొందు దొందే అన్నారు. రాబోయే ఐదు నెలలలో కాంగ్రెస్ పార్టీ కొరకు అహర్నిశలు కషిచేసి దేశ రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకువచ్చే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహుల గూడెం గ్రామ పార్టీఅధ్యక్షులు గడ్డం సాయిబాబా, మండల పార్టీ ఉప అధ్యక్షులు కట్కూరి బాబు, కొత్తూరి ప్రతాప్, కిషన్ రావు, యాకుబ్ రెడ్డి, మల్లయ్య, చిన్న, శ్రవణ్ కుమార్, శ్రీధర్, శంకర్, శేఖర్, ఐశ్వర్, వెంకటయ్య, సందీప్, స్వామిలు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్ట్ లు చేయడం దారుణం : వెంకట్రాములు



హనుమకొండ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 8న హనుమకొండ పర్యటనకు వస్తున్న సందర్భంగా 7వ తేదీ నుండే ప్రతిపక్ష పార్టీల ప్రజా సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం, గృహ నిర్బంధాలకు పాల్పడడం అత్యంత దుర్మార్గమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర విభజన హామీలను అమలు పరచడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ హన్మకొండలో ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావుతో పాటునాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని మంటగలపడమేనన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించరని పాలకులు నిర్బంధ విధానాలతో ప్రజా ఉద్యమాలను అణచాలనుకోవడం సిగ్గుచేటన్నారు .ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విభజన హామీల అమలుకు, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం పై స్పష్టమైన ప్రకటన చేయాలని, అరెస్ట్ చేసినవారినందరిని తక్షణమే విడుదల చేయాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

నల్లబెల్లి : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలలో పర్యటన పేరుతో ముందస్తుగా కాంగ్రెస్ పార్టీ నేతలను స్థానిక పోలీసులు అక్రమ అరెస్టు చెయ్యడాన్ని ఖండిస్తున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, ఎంసిపిఐ (యు) మండల కార్యదర్శి దామ సాంబయ్య అన్నారు. ప్రతిరోజు బిజెపి పార్టీ అంటే మాకు పడదు అంటూ జబ్బలు చరుచుకుంటూ తిరిగే బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయకపోగా ప్రతిపక్ష పార్టీ నాయకులను అరెస్టు చేస్తూ మరోసారి బిజెపి- బీఆర్ఎస్ పార్టీల స్నేహం రుజువైందని పేర్కొన్నారు. ఇలాంటి నిరంకుశ పాలన అదిస్తున్న పార్టీలను బొంద పెట్టాలంటే రాబోయే రోజుల్లో ప్రజలు చైతన్యవంతులై ఈ ప్రభుత్వాలను పడగొట్టాలని తెలిపారు.

పంటలు పరిశీలించిన ఏవో




నవతెలంగాణ-నడికూడ

మండలంలోని పలు గ్రామాలలో వ్యవసాయాధికారి శ్రీనివాస్ పంటలను పరిశీలించి రైతులకు పంటల పై అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో వరిలో దీర్ఘకాలిక రకాలైన బిపిటి,5204, ఎంటియు, 1262, మొదలైనవి 10-14 రోజుల వయసు గల నారు మడిదశలో ఉన్నవి. ఈ సమయంలో నారుమడులలో తీసుకోవలసిన జాగ్రత్తలు రెండవ దఫా నత్రజని ఒక కేజీ నారు మడిలో చల్లాలి. అలాగే నారుమడులలో 2-3 సెం.మీ మందంతో నీరు ఉంచాలి. జింకు లోపం గమనించినప్పుడు జింకు లోపల నివారణకు రెండు గ్రాముల జింకు సల్ఫేట్ కల్పిన ద్రావణాన్ని పిచికారి చేయాలి. నారు మడిలో ఇనుప దాతులోపాన్ని గమనించినట్లయితే మొక్కల ఎదుగుదలను బట్టి 2.5 గ్రాముల అన్నేది అలాగే 0.5-1గ్రా నిమ్మ ఉప్పును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. బిస్ ఫైర్ బ్యాక్ సోడియం (నామిని గోల్డ్) అనే కలుపు మందును 0.5లీ1 లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. నారుమడిలో ఊద, ఒడిపిరి, వంటి గడ్డి జాతి కలుపు ఉన్నట్లయితే విత్తిన 15- 20 రోజులకు సైహాలోఫాప్, పి-బ్లూ బైల్ అనే కలుపు మందును 1.5లీ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

నార్లు ఆలస్యమయ్యే పరిస్థితిలో రెండవ దఫా నత్రజని ఆలస్యంగా చల్లి నారు ముదరకుండా చూడాలి. అలాగే ఈ పరిస్థితుల్లో తామర పురుగుల ఉధతిని నివారించుకోవాలి. నారు పీకడానికి 7 రోజుల ముందు గుంట నారుమడికి 400 గ్రాముల కార్బో వ్యూరాన్ మూడు గ్రాముల గుళికలను ఇసుకలో కలిపి చల్లి పలుచగా నీరును అందించాలి. అవసరాన్ని బట్టి మడిలో ఇతర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు.

అగ్రకులాల్లో పేదలు ఉన్నారని గుర్తించింది మోడీనే



నవతెలంగాణ-మట్టెవాడ

స్వతంత్ర భారత దేశంలో పేద ఆర్యవైశ్యులను ఈ డబ్ల్యూ సి కింద గుర్తించిన మొట్టమొదటి ప్రధాని నరేంద్ర మోడీ అని కతజ్ఞతగా ఆర్యవైశ్యులం అందరం కలిసి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేద్దామని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుండా ప్రభాకర్ గుప్తా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఎవరు ఆర్యవైశ్యులను వెనుకబడిన వారిగా గుర్తించలేదని ఆర్యవైశ్యులలో ఉన్న పేదల కోసం ఎకనామికల్లి వీకర్ క్యాస్ట్ కింద గుర్తించిన ఒకే ఒక్క ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లాలో ప్రముఖులు ఆర్యవైశ్యులకు ఎన్నో హామీలు ఇచ్చారని వాటిని అమలు చేయలేదని అన్నారు.

పేద ఆర్యవైశ్యులను గుర్తించిన పార్టీ బిజెపి ప్రభుత్వం మాత్రమే అని తెలంగాణలో అధికారంలోకి వస్తే ఆర్యవైశ్య కార్పొరేషన్ కూడా బిజెపి ప్రకటిస్తుందని ఆశాభావం వ్యక్త చేశారు. హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం ఉదయం 10 గంటలకు జరిగే విజయ సంకల్ప సభను విజయవంతం చేయడానికి నగరంలోని ఆర్యవైశ్యులు తమ వంతు గా కదిలి రావాలని ప్రకటన ద్వారా కోరారు.